22-05Pg1exHMNWJQEBPR:Layout 1 5/22/23 12:54 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 111, పేజీలు : 10+6 వెల : 6.50

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కేవలం 6 పోర్టులు కడితే, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ అధికారంలోకి వచ్చిన కేవలం 4 ఏళ్లలోపే 4 క్రొత్త పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..

ఇప్పటికే రామాయపట్నంలో శరవేగంగా జరుగుతున్న పనులు..

మూలపేట పోర్టు పనులు కూడా ఇప్పటికే ప్రారంభం.. చురుగ్గా సాగుతున్న కాకినాడ గేట్‌వే పోర్టు పనులు..

మరి **నేడు** బందరు ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ..

# మచిలీపట్నం పోర్టు

## నిర్మాణ పనుల ప్రారంభోత్సవం..

## .. ఇక మారనున్న కృష్ణా జిల్లా ముఖచిత్రం

పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ. 5,156 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మంగినపూడిలో **నేడు** ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..



భూ సేకరణ చేసి,
అన్ని అనుమతులు సాధించి,
న్యాయ వివాదాలు పరిష్కరించి,
టెండర్లు ఫైనలైజ్ చేసి,
ఫైనాన్షియల్ క్లోజర్ పూర్తి చేసి,
ఈరోజు పోర్టు నిర్మాణ
పనులకు శ్రీకారం..

**1**

35.12 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో 2 జనరల్ కార్గోకు, ఒకటి బొగ్గుకు, మరొకటి మల్టీపర్పస్ / కంటైనర్‌తో ఎగుమతి, దిగుమతులకు వినియోగపడేలా మొత్తం 4 బెర్తులతో మచిలీపట్నం పోర్టు నిర్మాణం.. 24-30 నెలల్లో పోర్టు పనులు పూర్తి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి.. పెరగనున్న వాణిజ్య కార్యకలాపాలు, ట్రాఫిక్ కు అనుగుణంగా 16 బెర్తులతో 116 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యం వరకు పోర్టు విస్తరణ..

**2**

రాష్ట్రంలోని గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణలోని ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, వరంగల్ జిల్లాలకు ఎరువులు, బొగ్గు, వంట నూనె, కంటైనర్ల దిగుమతులు, వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, సిమెంట్ క్లింకర్, గ్రానైట్, ముడి ఇనుము ఎగుమతులకు వేదికగా మారనున్న మచిలీపట్నం పోర్టు..

**3**

సుమారు రూ.16,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టుల నిర్మాణం.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 75 వేల మందికి ఉపాధి..

## మచిలీపట్నం పోర్టు నేపథ్యం..

- తూర్పుతీరంలో ఆంగ్లేయులతో పాటు డచ్, పోర్చుగీస్ వారికి సైతం వ్యాపార కేంద్రంగా విలసిల్లిన మచిలీపట్నం..
- జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే పోర్టు నిర్మాణానికి 4 ఫిబ్రవరి, 2020న మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక సంస్థ ఏర్పాటు.. రూ. 5,156 కోట్లతో పోర్టు నిర్మాణానికి పరిపాలన అనుమతుల మంజూరు..
- 28 ఫిబ్రవరి, 2023 న పోర్టు నిర్మాణానికి కీలకమైన పర్యావరణ అనుమతులు, 13 ఏప్రిల్, 2023న కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు మంజూరు.. 2023 మార్చి నెలలో భూసేకరణ పూర్తి.. 22 మే, 2023న పోర్టు నిర్మాణ పనుల ప్రారంభం..

## మచిలీపట్నం పోర్టు విశేషాలు..

- భూ సేకరణ, ఇతర పోర్టు అనుబంధ పనులతో కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 5,155.73 కోట్లు..
- వార్షిక సామర్థ్యం - 35.12 మిలియన్ టన్నులు..
- బెర్తుల సంఖ్య - 4
- భూ సేకరణ - 1,923 ఎకరాలు..
- ఎన్‌హెచ్ -216 ను అనుసంధానం చేస్తూ 6.5 కి.మీ నాలుగు లేన్ల రహదారి..
- పెడన రైల్వే స్టేషన్ నుండి పోర్టు వరకు 7.5 కి.మీ రైల్వే లైన్ నిర్మాణం..
- బందరు కెనాల్ నుండి 11 కి.మీ పైపు లైన్ ద్వారా 0.5 MLD (మిలియన్ లీటర్స్ పర్ డే) నీటి సరఫరా..
- పెడన 220 KV సబ్ స్టేషన్ నుండి 15 MVA (మెగా వోల్ట్ యాంప్) విద్యుత్ సరఫరా..

## మారనున్న సముద్ర తీర ప్రాంత ముఖచిత్రం..

- పటిష్టమైన మారిటైమ్ మౌలిక సదుపాయాలు.. 974 కి.మీల తీరంతో దేశంలోనే 2వ అతిపెద్ద సముద్ర తీరం గల రాష్ట్రం.. ఇప్పటికే ఉన్న 6 పోర్టులు, కొత్తగా నిర్మిస్తున్న 4 పోర్టులతో ఆగ్నేయాసియాకు ముఖ ద్వారంగా ఆంధ్రప్రదేశ్..
- ఇప్పటికే ఉన్న విశాఖపట్నం మేజర్ పోర్టు, 5 నాన్ మేజర్ పోర్టుల ద్వారా ఏటా 320 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో కార్గో రవాణా సదుపాయాలు.. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా 2025-26 నాటికి అదనంగా మరో 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి..
- పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిచ్చేలా కొత్తగా నిర్మిస్తున్న మచిలీపట్నం పోర్టు సమీపంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు 4,000 ఎకరాల సాల్ట్ భూముల గుర్తింపు..
- తీర ప్రాంతం మరియు పోర్టు పరిసర ప్రాంతాల పారిశ్రామికీకరణ దిశగా అడుగులు.. పోర్టు అనుసంధానిత లాజిస్టిక్స్ ఏర్పాటు ద్వారా రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే సౌలభ్యం..
- మత్స్యకారులకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణం.. ప్రతి 50 కి.మీ.ల పొడవునా ఒక పోర్టు లేక ఒక ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు దిశగా అడుగులు..
- 2035 నాటికి రాష్ట్రంలో 20 బిలియన్ డాలర్లకు చేరనున్న **"బ్లూ ఎకానమీ"..**
- దేశంలోని అతి పెద్ద పోర్టుల్లో ఒకటిగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలకంగా మారనున్న మచిలీపట్నం పోర్టు..

**సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం, పోర్టు ఆధారిత అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ఇప్పటికే ఉన్న 6 పోర్టులతో పాటు కేవలం 4 ఏళ్లలోనే మరో 4 పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..**

రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అతి పెద్ద సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్న జగనన్న ప్రభుత్వం...

శ్రీ. గుడివాడ అమర్ నాథ్,
పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

Note: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 22 మే, 2023 నాడు ఉదయం 9 గం.లకు కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మంగినపూడిలో "మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను" ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



హిరోషిమా జి-7 సదస్సులో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ప్రధాని మోడీ భేటీ దృశ్యం

# చిక్కులే తెస్తోంది!

ఎన్నడూ చూడని విధంగా టికెట్లకోసం ఇంత డిమాండ్ ఏర్పడిందని, ప్రధాని మోడీకి ఉన్న ప్రతిష్టను ఈ సంఘటన స్పష్టంచేసిందన్నారు. వీరందరికీ టికెట్లు తాము సమకూర్చలేమని, మోడీ పాల్గొనే కార్యక్రమం ఆస్ట్రేలియా సిఇఒలు, బిజినెస్ లీడర్లతో ముఖాముఖి ఉంటుందని, భారతీయ సంతతికి చెందినప్రముఖులు పౌరులతో సిడ్నీలో మంగళవారం పాల్గొంటారు. ఈవేదిక సామర్థ్యం మొత్తం 20 వేలు మాత్రమే అయితే తమకు 90వేలకుపైగా టికెట్లు కావాలని రిక్వెస్టులు వచ్చాయని స్పష్టంచేసారు. ఇప్పటికే టికెట్లు కావాలన్న విజ్ఞప్తులు అందుతూనే ఉన్నాయన్నారు. తన భారతపర్యటనలో గుజరాత్‌లోని నరేంద్రమోడీ ఈస్టేడియంకు తనుపాల్గొన్న కార్యక్రమానికి 90వేలమందికిపైగా హాజరు అయ్యారని భారతీయుల అభిమానానికి ఇదొక నిదర్శనం అన్నారు. ఆలాగే అక్కడే ఉన్న జోబైడెన్ మాట్లాడుతూ మీతో నాకు పెద్ద సమస్య వచ్చిపడిందని ఛలోక్తి విసురుతూ మీ ఆటోగ్రాఫ్ నేనుకూడా తీసుకోవాల్సిందే అంటూ చమత్కరించారు. వచ్చేనెలలో జోబైడెన్, జిల్‌బైడెన్ దంపతులు ఆధ్వర్యంలో అమెరికా శ్వేతసౌధంలో ప్రధానిమోడీకి అధికారిక విందును ఏర్పాటుచేసారు. దేశంలోప్రతి ఒక్కరు హాజరుకావాలని మిమ్మల్ని చూడాలని తపిస్తున్నారు. అంతమందికి తాను టికెట్లు ఏర్పాటు చేయలేను. సినిమా స్టార్లనుంచి బంధువుల వరకూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉవ్విళ్లూరుతున్నారు. మీరు బాగా పాపులర్‌నేత అయిపోయారు అంటూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ మోడీని ప్రశంసించారు. ప్రధానిగారు మీరు ప్రతి అంశంపైనా మీ ప్రభావంచూపించారు. క్వాడ్‌లో మనం చేస్తున్న కృషితోపాటు వాతావరణ మార్పులపైనా మార్పులుతెచ్చారు. ఇండోపసిఫిక్‌లో మీప్రభావం కనిపించింది. మీధోరణి, మీ విధానంలో ఒక విభిన్నశైలి ఉంది అని బైడెన్ మోడీని ప్రశంసించారు. జపాన్ పర్యటనను ముగించుకున్న ప్రధానిమోడీ పపువ న్యూగినియా చేరుకున్నారు. అక్కడ ప్రధాని జేమ్స్ మరాపే ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. సాధారణంగా సూర్యాస్తమయం తర్వాత ఏ విదేశీ నేతకు అధికారిక స్వాగతం చెప్పరు. కానీ మోడీకి వాటన్నిటినీ పక్కనపెట్టి దేశప్రధాని వస్తున్నారు. పపువా న్యూగినియాలోనే ప్రధాని 14 దేశాల ప్రతినిధులతో జరిగే సదస్సులో పాల్గొంటారు. ఫోరమ్‌ఫర్ ఇండియా అసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్(ఫిపిక్) సదస్సులో ప్రధాని కీలక ప్రసంగంచేస్తారు. పోర్ట్ మోర్స్‌బీలో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సు సందర్భంగానే 14 దేశాధినేతలు ఒకేసారి కలుసుకునే అవకాశం ఏర్పడుతోంది. ప్రధానిమోడీచేసే ప్రతి విదేశీ పర్యటనలోనూ భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా చూసుకుంటారు. జపాన్‌పర్యటన సందర్భంగా హిరోషిమాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మోడీ పపువన్యూగునియాలో తిరుక్కురల్ అనే తమిళభాషను అక్కడి స్థానిక భాష టాక్‌పిసిన్‌లో తర్జుమాచేసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఇక మోడీ మంగళవారం పాల్గొనే సిడ్నీలోని పార్రామాట్టా సబర్బ్‌ను అధికారికంగానే ఆస్ట్రేలియ ప్రభుత్వం లిటిల్ ఇండియాగా నామకరణంచేసింది.

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు

క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సివుండగా 2013 తరువాత కాలంలో రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతి,వారి హక్కులకు సంబంధించి ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగని విషయాన్ని ప్రస్తావిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. గత ప్రభుత్వం చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదని,అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.మన ప్రభుత్వం ఆ శోచనీయ పరిస్థితులు లేకుండా తీసుకుంటున్న చర్యలు మంచిఫలితాలను ఇచ్చిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మనం ప్రతి ఏటా తప్పని సరిగా హైపవర్, విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు.ఆ విధంగా మనం ప్రతి ఏటా పరిస్థితులను సమీక్షించుకుందామన్నారు,ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సిఎస్‌లోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వెంట స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.దర్యాప్తునకు సంబంధించి ఎసిఐపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సివుందన్నారు.లోటు పాట్లును ముందు నెల్లలో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేశామన్నారు.ఇక్కడ వారానికి ఒక సారి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్సీ,ఎస్టీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను ఆరా చేసుకో వడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు.జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మేథోమథనం చేయాలన్నారు.తదుపరి దీనిపై సాధ్యాసాధ్యాలను చర్చించాలని, దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.36,605 కోట్లు వ్యయం చేసినట్లు సిఎం తెలిపారు.ప్రకాశం,కృష్ణాజిల్లాల్లో లిడ్క్యాప్, పాదరక్షల తయారీ యూనిట్లులో ఆసక్తి కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించనున్నట్లు సిఎం స్పష్టం చేసారు.ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం తిరుపతి, సివిల్ సర్వీసెస్ వెళ్ళే వారి కోసం విశాఖలో, గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాల కోసం విజయవాడలోను శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అందిస్తున్న సహకారానికి సంబంధించిన ప్రతి దళిత,ఆదివాసీ లబ్ధిదారునికి తెలియచేయాలన్న సిఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికీ ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.ఫిర్యాదుచేసిన వారు తమ వాదైనా సరే,సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాల పోలీసుల దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై,వీటిపై మరోసారివర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులున్నా,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకం పైనా, బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు.అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యాశాఖాల్లో కీలక ప్రాధాన్యతను ఇస్తున్నారు.

# పడకేసిన పారిశుధ్యం!

వేతనాలు చెల్లిస్తున్నారు. మిగిలిన వారిని ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్స్పెక్టర్లు, పార్కుల్లో కాపలా దారులుగా, పాఠశాలల్లో అటెండర్లుగా నియమించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లలో పనులకు కొందరు కార్యాలయంలో రెవెన్యూ, శానిటరీ, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో సహాయకులుగా, అధికారులు ఏర్పాటు చేసుకున్న అద్దె వాహనాలకు డ్రైవర్లుగా మరికొందరు ఉన్నా అసలు పనుల జోలికే వెళ్లడం లేదు. విధులకు హాజరయ్యే కార్మికుల మస్టర్‌లో కూడా మతలబుచేసి రానివారికి హాజరు వేసి ఆ డబ్బులను పర్యవేక్షకులు జేబుల్లో వేసుకుంటున్నా రనే ప్రచారం జరుగుతుంది. ఇటీవల రిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు, పారిశుధ్య పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు సమావేశంలో ఏ కార్మికుడు ఎక్కడ పనిచేస్తున్నాడో వివరాలు చెప్పాలని కోరినా అధికారులు సమాచారం బహిరంగ పరచడంలేదు. ఉన్నవారి చేత సక్రమంగా పనులు చేయించకుండా ప్రతిపాదించడం విశేషం. పోస్టుల నియామకంలో డబ్బులు చేతులు మారుతున్నాయనే విమర్శలున్నాయి.



రాజీవ్‌గాంధీ 32వ వర్థంతి సందర్భంగా ఢిల్లీలోని వీర్‌భూమి వద్ద నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# హెచ్‌యుటి భారీ కుట్ర!

మారణహోమానికి పాల్పడిన ఐసిస్ తరహాలో దేశంలోని అనేకచోట్ల ముఖ్యంగా హైదరాబాద్‌లో వరుస పేలుళ్లకు పాల్పడేందుకు కుట్ర పన్నిన విషయాన్ని వెలుగులోకి తెచ్చారు. కాగా హెచ్‌యుటి ఉగ్రవాద కుట్రలో మరోవ్యక్తి పాత్ర బహిర్గతమైంది. మరోవైపు మతమార్పిడుల విషయంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ముంబాయికి చెందిన కరుడుగట్టిన ఛాందసవాదుడు, పలు ఉగ్ర కేసుల్లో నిందితుడుగా ఉండగా రాష్ట్రపూర్వం వ్యవహారం హైదరాబాద్ సెల్ విభాగం బయటపెట్టింది. హిందు మతం నుంచి ముస్లిం లోకి మారి తన పేరును సలీంగా మార్చుకున్న తన కుమారుడు వైద్య అలియాస్ సలీం, కొడుకు గురించి అతని తండ్రి ముంబాయిలో మీడియాకు వెల్లడించిన విషయాన్ని ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల పోలీసులు పరిశీలిస్తున్నారు. తన కుమారుడు, కోడలు జన్మతః హిందువులు అయినా 2013లోనే మత మార్పిడి ద్వారా ముస్లింలుగా మారారని, తాను ఎంత చెప్పినా వినకపోవడంతో ఇద్దరిని ఇంటి నుంచి గెంటి వేశానని సలీం తండ్రి చెప్పడం సంచలనం రేపింది.

# రాజధానిపేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

## అమరావతిలో వేలకోట్లు వెనకేసుకున్న ఘనత టిడిపిదే : మంత్రి ఆదిమూలపు

ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు: రాష్ట్రాన్ని కబళించ టానికి వచ్చారబందులు వస్తున్నాయని, వాటి వలన ప్రజలకు నష్టం వాటిల్లుతుందని ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల పంచాయతీ గంగపల్లి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ఆయనపాల్గొని ప్రతిగడపకు వెళ్లి వైఎ స్సార్సీపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్ధిగురించి ఆయన వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండంతో టిడిపి అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్, బాబు దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ రాష్ట్రంపై పద్దారని జగనన్నపై అనవసరపు ఆరోపణలు చేసుకుంటూ తిరుగుతున్నారని, వీరికి తోడుగా కొన్ని పత్రికలు, మీడియా ప్రభుత్వంపై అబద్ధపు రాతలు వ్రాసు కుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరుణంలో 2014లో వచ్చిన ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశంపార్టీ నాయకులు తాము చేసిన వాగ్దానాలను విస్మరించి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. అమరావతిని బూచిగా చూపించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి వేలకోట్లు వెనకేసుకున్నారన్నారు. ఆ తరువాత మరోసారి గద్దె ఎక్కేందుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్కా,చెల్లెమ్మలకు పసుపు కుంకుమ పథకం ప్రవేశపెట్టి మొండిచేయి చూపారని, టీడీపీ గుప నించి రాష్ట్ర ప్రజలు 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీని ఇంటి దారి పట్టించారన్నారు. అందుకే వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుపరి పాలనను చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన వాగ్దానాలను ఆయన అధికారంలోకి వచ్చిన 6నెలల్లోనే 90శాతం అమలు చేశారని ఆయన అన్నారు. అనంతరం విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుర్రపుశాల పంచాయతీ కార్యదర్శి ఎలక శ్రీనును సస్పెండ్ చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సేథు మాదవన్‌ను ఆదేశించారు. అంతే కాకుండా 14మంది వాలంటీర్లు ఉండగా కేవలం 7మంది మాత్రమే కార్యక్రమానికి హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు.

| | | |
|---|---|---|
| SINGAM KUIL BLUE SUNDAY<br>DrawDate on:21/05/23 | DAY - SINGAM SERIES Dr No:187<br>1st Prize Rs.100000/- 972381<br>2nd Prize Rs.7000/- 32896<br>3rd Prize Rs.3500/-<br>09867 37444 57731 62837 78688<br>83896 86525 89952 95894 98576<br>4th Prize Rs.200/-<br>1551 2137 2745 5257 7671 8007 8185<br>9394 9671 9850<br>5th Prize Rs.100/-<br>0657 2223 2545 3625 4040 5145 5391<br>6094 6743 7306<br>6th Prize Rs.50/-<br>0181 1603 3303 5022 5972 7387 8951<br>0211 1724 3442 5113 6108 7433 9129<br>0383 1758 3463 5247 6155 7458 9188<br>0426 1936 3725 5316 6156 7463 9235<br>0726 1947 3740 5331 6387 7470 9247<br>0744 2047 3802 5343 6473 7545 9531<br>0782 2090 3925 5384 6517 7996 9602<br>0803 2155 4004 5421 6526 8064 9638<br>0852 2163 4304 5486 6748 8085 9708<br>0909 2495 4486 5525 6842 8141 9936<br>0927 2556 4618 5643 6857 8365<br>1035 2796 4709 5698 6973 8562<br>1332 2858 4844 5783 7001 8596<br>1379 3052 4946 5931 7196 8899<br>1446 3060 4987 5948 7206 8913 | DAY - KUIL SERIES Dr No:187<br>1st Prize Rs.100000/- 897573<br>2nd Prize Rs.7000/- 35293<br>3rd Prize Rs.3500/-<br>16616 36204 45222 62359 62518<br>73477 74037 86040 95072 95662<br>4th Prize Rs.200/-<br>3163 4174 4322 5171 6726 7079 7485<br>8150 9218 9250<br>5th Prize Rs.100/-<br>2059 2442 3256 6383 6781 6836 7036<br>7481 9287 9301<br>6th Prize Rs.50/-<br>0267 1663 3192 4251 6226 7585 9008<br>0270 2014 3243 4349 6312 7661 9139<br>0535 2025 3315 4351 6542 7669 9256<br>0669 2182 3375 4433 6741 7710 9283<br>0793 2187 3386 4481 6742 7934 9557<br>0973 2279 3438 4740 6752 7991 9576<br>1111 2446 3471 4768 6978 8242 9628<br>1184 2465 3609 5011 7001 8287 9766<br>1230 2534 3635 5105 7074 8647 9859<br>1240 2736 3665 5285 7304 8699 9880<br>1292 2829 3673 5346 7333 8763<br>1428 2851 3839 5431 7338 8863<br>1438 3017 3968 5844 7401 8891<br>1624 3026 3971 6091 7432 8944<br>1628 3049 3983 6176 7448 8969 |
| ROSA DEAR SILVER SUNDAY<br>DrawDate on:21/05/23 | DAY - ROSA SERIES Dr No:187<br>1st Prize Rs.100000/- 528685<br>2nd Prize Rs.7000/- 28866<br>3rd Prize Rs.3500/-<br>09300 09892 35939 37871 76470<br>82906 86699 87254 90537 98222<br>4th Prize Rs.200/-<br>1387 4961 5340 5552 6127 7548 7694<br>8024 9802 9829<br>5th Prize Rs.100/-<br>0455 2642 3571 3619 3789 3856 4824<br>4830 4928 7771<br>6th Prize Rs.50/-<br>0230 0992 2854 4510 5911 7362 9402<br>0250 1175 2877 4529 6360 7414 9430<br>0287 1227 3178 4538 6473 7425 9449<br>0290 1239 3195 4656 6527 7948 9616<br>0301 1373 3226 4787 6537 8076 9625<br>0405 1461 3474 5037 6649 8235 9691<br>0431 1471 3511 5098 6661 8313 9767<br>0506 1480 3645 5188 6901 8398 9855<br>0605 1711 3706 5290 7000 8605 9947<br>0650 1776 3743 5311 7001 8632 9965<br>0662 1797 3837 5323 7104 8639<br>0794 1833 3912 5505 7126 8983<br>0809 2123 4164 5627 7140 8993<br>0931 2460 4396 5645 7158 9102<br>0953 2501 4401 5687 7246 9199 | DAY - DEAR SERIES Dr No:187<br>1st Prize Rs.100000/- 177926<br>2nd Prize Rs.7000/- 66117<br>3rd Prize Rs.3500/-<br>05157 19064 35290 59066 59068<br>59623 87598 93689 95196 99557<br>4th Prize Rs.200/-<br>0126 2214 4698 5740 5860 7388 7923<br>8766 9278 9819<br>5th Prize Rs.100/-<br>0228 0375 2912 2983 3670 7538 7558<br>7804 9188 9203<br>6th Prize Rs.50/-<br>0131 1459 2645 3972 5020 6862 8498<br>0186 1553 2693 4109 5254 7055 8572<br>0330 1745 2975 4277 5303 7237 8751<br>0414 1775 3162 4324 5324 7261 8945<br>0499 1929 3206 4329 5377 7380 9156<br>0658 2032 3308 4379 5415 7420 9368<br>0710 2062 3365 4487 5632 7470 9408<br>0738 2121 3468 4560 5686 7542 9737<br>0780 2338 3583 4568 5855 7607 9788<br>0860 2395 3609 4588 5892 7623 9893<br>0898 2415 3652 4643 5962 7653<br>1154 2435 3764 4746 5968 7702<br>1286 2439 3890 4782 6119 8001<br>1308 2512 3940 4854 6363 8236<br>1345 2640 3961 4913 6584 8319 |
| THANGAM VAIRAM EFFORT SUNDAY<br>DrawDate on:21/05/23 | DAY - THANGAM SERIES Dr No:187<br>1st Prize Rs.100000/- 313797<br>2nd Prize Rs.7000/- 11231<br>3rd Prize Rs.3500/-<br>12856 26849 37106 41350 61619<br>64845 74264 75336 84694 92302<br>4th Prize Rs.200/-<br>1225 2321 4063 4168 5057 5514 5652<br>9329 9332 9749<br>5th Prize Rs.100/-<br>1341 3038 4169 4408 4652 5351 6407<br>6654 6751 7428<br>6th Prize Rs.50/-<br>0114 1458 2563 3927 6135 8114 9351<br>0156 1630 2573 4260 6236 8139 9368<br>0259 1712 2678 4355 6544 8203 9432<br>0630 1854 2797 4453 6812 8343 9456<br>0677 1865 2892 4476 6966 8356 9526<br>0739 1951 3026 4630 6971 8388 9683<br>0790 1996 3210 4826 6982 8459 9748<br>0866 2044 3235 4943 7492 8521 9950<br>0928 2088 3267 5083 7539 8580 9957<br>0973 2314 3446 5208 7652 8609 9992<br>0986 2330 3547 5292 7702 8646<br>0988 2414 3639 5451 7788 8791<br>1075 2501 3667 5557 7880 9177<br>1216 2507 3879 5585 7900 9180<br>1242 2544 3881 5759 7933 9267 | DAY - VAIRAM SERIES Dr No:46<br>1st Prize Rs.50000/- 827364<br>2nd Prize Rs.7000/- 71857<br>3rd Prize Rs.3500/-<br>20460 24022 41690 43089 44794<br>45968 71667 87253 87418 93596<br>4th Prize Rs.200/-<br>1270 1613 2105 3513 3901 4255 4893<br>5212 5272 7657<br>5th Prize Rs.100/-<br>0736 2052 4477 5551 5701 7539 8199<br>8636 8732 8924<br>6th Prize Rs.50/-<br>0032 1427 2933 5127 6118 7618 9011<br>0221 1453 2942 5151 6152 7673 9063<br>0467 1472 3429 5170 6323 7699 9120<br>0473 1819 3463 5201 6503 7717 9130<br>0544 1889 3643 5230 6615 7838 9171<br>0583 1939 3786 5249 6661 7896 9279<br>0851 1976 3876 5454 6724 8004 9443<br>0871 2065 3972 5486 6743 8078 9617<br>0883 2114 4013 5669 6903 8205 9751<br>0915 2211 4118 5765 6916 8536 9997<br>0990 2246 4356 5800 7015 8771<br>1135 2380 4387 5819 7362 8835<br>1142 2404 4714 5936 7433 8886<br>1358 2791 4961 6004 7496 8901<br>1423 2813 5007 6023 7570 8925 |
| NALLANERAM MANI EFFORT SUNDAY<br>DrawDate on:21/05/23 | DAY - NALLANERAM SERIES Dr No:187<br>1st Prize Rs.50000/- 689285<br>2nd Prize Rs.7000/- 58207<br>3rd Prize Rs.3500/-<br>03990 04090 11224 14148 22242<br>22691 23614 70118 93676 94309<br>4th Prize Rs.200/-<br>0107 0563 1059 1452 4870 5968 7375<br>8727 8833 9112<br>5th Prize Rs.100/-<br>0088 2473 2923 3994 4132 5830 5883<br>7535 8343 9494<br>6th Prize Rs.50/-<br>0082 1316 2948 4502 6094 7300 8779<br>0104 1384 2993 4843 6154 7320 8831<br>0204 1445 3117 4903 6237 7322 8949<br>0301 1472 3182 4924 6279 7355 9020<br>0338 1814 3428 5055 6415 7625 9035<br>0373 1887 3443 5344 6500 7693 9417<br>0483 1979 3641 5366 6627 7964 9444<br>0486 2114 3646 5497 6712 8057 9866<br>0534 2123 3718 5523 6810 8133 9890<br>0592 2340 3739 5602 6961 8215 9892<br>0702 2523 3755 5664 7065 8401<br>0788 2575 3916 5695 7082 8415<br>0880 2748 4011 5861 7225 8427<br>1104 2788 4089 5870 7234 8614<br>1278 2935 4348 5981 7261 8656 | DAY - MANI SERIES Dr No:46<br>1st Prize Rs.50000/- 439309<br>2nd Prize Rs.7000/- 75668<br>3rd Prize Rs.3500/-<br>35654 35949 38343 43321 44324<br>50268 65110 70649 93338 94024<br>4th Prize Rs.200/-<br>0218 1401 4534 4711 5646 6240 6319<br>7289 8638 9688<br>5th Prize Rs.100/-<br>1555 2175 3310 4403 5725 6668 8490<br>9575 9679 9712<br>6th Prize Rs.50/-<br>0022 2239 3370 4320 5799 7320 8636<br>0042 2313 3437 4450 5847 7448 8807<br>0150 2372 3579 4588 5945 7650 9025<br>0226 2410 3607 4604 6001 7763 9029<br>0436 2431 3663 4813 6104 7851 9322<br>0740 2474 3806 5009 6114 7976 9346<br>0805 2508 3885 5171 6182 7977 9626<br>0850 2559 3930 5179 6220 8112 9668<br>1440 2611 3951 5205 6258 8204 9941<br>1577 2715 3960 5320 6359 8232 9974<br>1694 2942 4010 5384 6427 8319<br>1710 2991 4056 5443 6496 8396<br>1861 3048 4141 5533 6828 8480<br>2087 3143 4145 5705 6984 8494<br>2139 3189 4249 5772 7091 8575 |
| KUMARAN VISHNU THUNDER SUNDAY<br>DrawDate on:21/05/23 | DAY - KUMARAN SERIES Dr No:187<br>1st Prize Rs.50000/- 245744<br>2nd Prize Rs.7000/- 28903<br>3rd Prize Rs.3500/-<br>09862 30860 30898 33897 38660<br>44691 48028 52047 53257 58223<br>4th Prize Rs.200/-<br>1142 2388 3246 4607 4638 4817 4992<br>5286 7031 9083<br>5th Prize Rs.100/-<br>0377 0658 0964 2282 3418 3498 4116<br>4485 6475 7952<br>6th Prize Rs.50/-<br>0191 1556 3103 4743 6085 7061 8818<br>0199 1621 3108 5349 6164 7077 8884<br>0339 1656 3143 5395 6215 7170 9017<br>0356 1997 3191 5464 6220 7258 9073<br>0584 2070 3548 5474 6271 7335 9299<br>0794 2091 3647 5494 6486 7410 9368<br>1001 2239 3676 5549 6487 7650 9575<br>1016 2311 3922 5567 6520 7756 9690<br>1068 2506 3941 5603 6528 8158 9824<br>1084 2546 3995 5678 6608 8336 9948<br>1196 2553 4036 5681 6662 8460<br>1229 2922 4383 5743 6727 8463<br>1342 2937 4573 5794 6752 8515<br>1347 3052 4622 5987 6795 8564<br>1406 3092 4681 6038 6896 8578 | DAY - VISHNU SERIES Dr No:187<br>1st Prize Rs.50000/- 147120<br>2nd Prize Rs.7000/- 64435<br>3rd Prize Rs.3500/-<br>07595 08379 16868 28610 34946<br>50907 54876 72505 95987 97585<br>4th Prize Rs.200/-<br>0170 0375 0775 1249 1505 3535 4951<br>7265 8867 9474<br>5th Prize Rs.100/-<br>0673 1908 1987 5117 5424 7292 8508<br>8530 9046 9262<br>6th Prize Rs.50/-<br>0022 1366 3152 4506 5902 7325 8702<br>0041 1411 3188 4585 5913 7460 8799<br>0254 1431 3209 4841 6033 7483 8805<br>0295 1602 3253 5047 6189 7628 8969<br>0318 1832 3339 5171 6384 7757 9003<br>0418 1919 3425 5217 6392 7904 9084<br>0475 2149 3517 5236 6429 7969 9108<br>0513 2534 3588 5318 6596 7977 9375<br>0550 2596 3593 5482 6760 7985 9685<br>0734 2597 3688 5588 6787 8179 9761<br>0773 2604 3708 5669 6800 8186<br>0849 2671 3887 5747 6827 8272<br>0874 2711 4181 5817 7097 8466<br>1034 2863 4285 5861 7171 8540<br>1126 3090 4295 5871 7244 8637 |
| SWARNALAXMI LION RUBY SUNDAY<br>DrawDate on:21/05/23 | SWARNALAXMI SERIES Dr No:187<br>1st Prize Rs.50000/- 281321<br>2nd Prize Rs.7000/- 79678<br>3rd Prize Rs.3500/-<br>13600 24725 35605 46412 57342<br>57510 68321 79207 81534 92420<br>4th Prize Rs.200/-<br>0324 1074 1491 1945 2015 3064 5478<br>5971 6092 6316<br>5th Prize Rs.100/-<br>0447 0795 1820 2631 3503 5770 6043<br>6840 7610 8589<br>6th Prize Rs.50/-<br>0032 1302 3020 4297 5623 7512 8902<br>0179 1319 3058 4588 5656 7644 8909<br>0271 1326 3130 4614 5688 7957 9124<br>0281 1351 3229 4674 5842 7983 9138<br>0510 1446 3526 4780 5942 8116 9162<br>0535 1561 3712 4909 6033 8127 9213<br>0729 1683 3757 4935 6144 8166 9508<br>0909 1869 3777 5022 6554 8326 9590<br>0932 2097 3784 5100 6790 8356 9634<br>0972 2174 3808 5340 6830 8484 9868<br>0974 2371 3917 5361 6913 8561<br>1006 2384 4060 5398 7106 8620<br>1085 2419 4063 5553 7124 8711<br>1107 2778 4116 5584 7444 8719<br>1208 2811 4237 5619 7498 8747 | DAY - LION SERIES Dr No:46<br>1st Prize Rs.50000/- 523547<br>2nd Prize Rs.7000/- 67635<br>3rd Prize Rs.3500/-<br>12562 23136 23837 34617 45727<br>56763 67844 78634 89500 91266<br>4th Prize Rs.200/-<br>0516 0897 1120 2830 3814 5149 5659<br>6652 7524 9068<br>5th Prize Rs.100/-<br>0054 0577 0686 2081 2283 3628 4377<br>5086 6069 6766<br>6th Prize Rs.50/-<br>0080 1662 2925 4446 5744 7240 9329<br>0251 1747 2928 4522 5941 7282 9391<br>0275 1833 3092 4606 5995 7375 9511<br>0337 2114 3367 4630 6241 7624 9562<br>0367 2186 3454 4761 6503 7695 9629<br>0444 2252 3614 4782 6532 8012 9655<br>0454 2354 3750 4841 6649 8159 9720<br>0802 2538 3918 4887 6660 8180 9823<br>1176 2555 3943 4980 6702 8309 9882<br>1286 2578 3946 4997 6719 8348 9963<br>1321 2660 4031 5375 6780 8609<br>1511 2690 4046 5539 6884 8697<br>1514 2701 4118 5563 6897 8782<br>1561 2796 4126 5663 7040 8855<br>1609 2896 4365 5693 7215 8876 |

# హైదరాబాద్‌లో ఆదిమానవుని ఆనవాళ్లు

## తాబేలుగుండు కింద కనిపించిన ఆధారాలు

**హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త:** సహజసిద్ధంగా ఏర్పడిన అలనాటి అద్భుత శిలాసౌందర్యానికి హైదరాబాద్ పెట్టింది పేరు. నగరంలోని చారిత్రక శిలలకు ఒక్కోదానికి ఒక్కో పేరుటుంది. వాటిని కాపాడుకునేందుకు గత దశాబ్దాలుగా కొందరు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే చరిత్రకారులు శివనాగిరెడ్డి, హరగోపాల్ ఆదివారం జూబ్లీహిల్స్‌ప్రాంతంలోని తాబేలుగుండు ప్రాంతంలో పరిశీలిస్తుండగా రాతియుగపునాటి ఆనవాళ్లు బయటపడ్డాయి. సంపన్నుల ఆవాసాలకు నెలవైన హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలోని బిఎన్‌ఆర్ హిల్స్‌లో గల తాబేలుగుండు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పురావస్తు శాఖాధికారులకు అక్కడ అనుకోకుండా ఆదిమానవుల కాలంనాటి పనిముట్లు దొరికాయి. ఈతాబేలు గుండు అనేది దాదాపు 20మంది ఆదిమానవులకు తాత్కాలిక ఆవాసంగా ఉపయోగపడి ఉండవచ్చునని చరిత్రకారులు భావిస్తున్నారు. తాబేలు గుండు కింద దొరికిన రాతి గొడ్డళ్లు పాతరాతియుగపు గొడ్డళ్లకంటే ఆధునికంగా ఉన్నాయన్నారు. వీటిలో పెద్దది 12 సెంటీమీటర్ల పొడవు, 7.2 సెంటీమీటర్ల వెడల్పు ఉందని పేర్కొన్నారు. చూడటానికి సాధారణ రాళ్లలాగే కనిపిస్తున్న ఈశిలాయుధాలు కొత్తరాతి యుగాల నాటివని కొత్తరాతియుగపు మానవుల సాంకేతిక నైపుణ్యానికి ఇవి అద్దం పడుతున్నాయన్నారు. ఆదిమానవులు ఆహార సేకరణలో భాగంగా వీటిని గొడ్డళ్లుగా ఉపయోగించి ఉంటారని భావిస్తున్నారు. తాజాగా బయటపడ్డ రాతి ఆయుధాల ఆధారంగా హైదరాబాద్ మహానగరంలో మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంటుందని పురావస్తుశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# సిఎం జగన్ శంకుస్థాపన

యితే 80వేల టన్నుల బరువుతో వచ్చే భారీ ఓడలు సైతం సురక్షితంగా మచిలీపట్టణం పోర్టుకు రాగలుగుతాయి. బందరు పోర్టుకు ఈనెల22న తపసిగూడెంలో సిఎం జగన్ శంకుస్థాపన చేయనుండటంతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకుంది. బందరు పోర్టు మచిలీపట్టణం ప్రజల సుదీర్ఘకాల స్వప్నం. గతంలో ఈ పోర్టు నిర్మాణానికి ఆయా ప్రభుత్వాల పరంగా ప్రయత్నాలు జరిగాయి. ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డికి అప్పటి శాసనసభ్యుడు పేర్నినాని పలు పర్యాయాలు చేసిన విజ్ఞప్తి, పోర్టు నిర్మాణానికి ఆ నాటికి వరకు చోటు చేసుకున్న పరిస్థితులను వివరించారు. పోర్టు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని దివంగత రాజశేఖరరెడ్డి భారీగా నిధులు కేటాయించారు. అంతేకాకుండా 2008 ఏప్రిల్ 23వ తేదిన వైఎస్ శంకుస్థాపన చేసారు. 2009 సెప్టెంబరులో ఆయన ఆకాల మృత్యువాత పడటంతో పోర్టు పనులు ముందుకు సాగలేదు. దివంగత కొణిజేటి రోశయ్య హయాంలో నిర్మాణానికి టెండరు ఖారారు చేసినా అనివార్యకారణాల వలన ఆ పనులు ముందుకు సాగలేదు. ఈ దశలో సిఎం జగన్ పోర్టు నిర్మాణానికి కీలకహామీనిచ్చి సోమవారం శంకుస్థాపన చేస్తున్నారు. 30నెలల్లో నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం పోర్టు శంకుస్థాపన పనులకు పూర్వరంగ చర్యలను మాజీ మంత్రులు పేర్నినాని, కొడాలి నాని, ముఖ్యమంత్రి కార్యనిర్వాహక వ్యవహారాల ఇన్‌చార్జి,ఎంఎల్‌సీ తలశిల రఘురామ్, జిల్లా కలెక్టరు పి.రాజాబాబుతో కలిసి పర్యవేక్షించారు.

# 10 గ్రాములు 70 వేలా!

ఎక్కువగా అత్యధిక విలువలున్న కరెన్సీ నోట్లతోనే భద్రపరుచుకుంటారన్నది జగమెరిగిన సత్యం. ఈకోణంనుంచి ఆలోచించే ఆర్థికశాఖ చేపట్టిన బహుళ కసరత్తుల్లోభాగంగా నగదు చెలామణిలో కొరతలు లేకుండా ఆర్బీబీ ఈ చర్యలుచేపడుతోంది. దీనివల్ల లక్షలకోట్లవరకూ మూలుగుతున్న నల్లధనం ఒక్కసారిగా వ్యవస్థలోకి అందుబాటులోకి వస్తుంది. బ్యాంకుల్లో డిపాజిట్లు కూడా పెరిగే ఛాన్స్ ఉంటుంది. వ్యవస్థలో నగదు చెలామణి కొరతలేకుండా ఉండేందుకు ఇదొక మంచి కార్యాచరణగానే ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. అయితే సోషల్‌మీడియాలో ఈ మార్పిడిపై పలు రకాలుగా రావడంతో ఎస్‌బిఐ స్పందించింది. రెండువేల నోట్లను ఒకరోజు 20వేలకు మించకుండా డిపాజిట్‌చేసుకోవచ్చు. ఎలాంటి రిక్విజిషన్ ఫారాలు, ఆధార్ వంటి గుర్తింపుకార్డులు కూడా అవసరం లేదు. బ్యాంకర్లు కూడా వీటిపై విస్తృత ప్రచారంచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఎస్‌బిఐ ఈదిశగా ముందు అవగాహన పెంచే కార్యక్రమం చేపట్టడంవల్ల కస్టమర్లలో కొంతమేర ఆందోళన తగ్గింది. నోట్ల చెలామణి కూడా చేసుకోవచ్చు. అయితే అది సెప్టెంబరు 30వరకే అమలులో ఉంటుంది. ఆ తర్వాత ఇక 2000 నోట్లు మార్కెట్‌లో ఎక్కడా కనిపించవు. ఇపుడు కరెన్సీ నోట్ల ఉపసంహరణ వల్ల చెలామణి ఉన్న నోట్లలో 89శాతం కరెన్సీ చివరిదశకు వస్తోంది. 2016 నుంచి ఇప్పటివరకూ నాలుగైదేళ్లపాటు మాత్రమే ఈనోట్లు చెలామణి అయ్యాయి. కరెన్సీ నోట్ల చెలామణి 2018 మార్చి 31 నాటికి 6.73 లక్షలుంటే 2023 మార్చి 31 నాటికి 3.62 లక్షలకు తగ్గిపోయింది. అంటే ఈ అత్యధిక విలువలున్న నోట్లను రోజువారి కార్యకలాపాల్లో అత్యంత తక్కువగా మాత్రమే వినియోగిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఏది ఏమైనా రెండువేల నోట్ల రూపంలో భద్రపరుచుకున్న మొత్తాలన్నీ ఇపుడు ఆర్‌బీఐ పుణ్యమా అని బ్యాంకర్లకు డిపాజిట్ల రూపంలో కూడా పెరుగుతాయి. అంతేకాకుండా చిన్న విలువలున్న నోట్లకు ఇపుడు భారీ డిమాండ్ ఏర్పడింది. రెండువేల నోట్లస్థానంలో అంతేమొత్తం విలువలున్న చిన్న విలువలనోట్లు ఇపుడు బ్యాంకులు సిద్ధంచేసుకోవాలి. వాటిపై ఆంక్షలు విధిస్తూ బ్యాంకులు తమ డిపాజిట్లు పెంచుకునేందుకు ఈ చిన్నవిలువల నోట్లకు కృత్రిమ కొరతను సృష్టించినా ఆశ్చర్యపోనవసరం లేదని కరెన్సీ మార్కెట్‌నిపుణులు అంచనావేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**22-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
తదియ రా.09-50; మృగశిర ఉ.09-42
వర్జ్యం 06-44 ల 08-27
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలత లుంటాయి. ఆర్థిక ఇబ్బందులు.

**మిథునం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కర్కాటకం:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**కన్య:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృశ్చికం:** శారీరక శ్రమ చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఉద్యోగులకు పనివత్తిడి.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మీనం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
22-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 111, పేజీలు : 10+6 వెల : 6.50

స్టేడియంలో తొక్కిసలాట 12 మంది మృతి 12లో

కార్ రేసింగ్‌లో కాల్పులు: మెక్సికోలో 10 మంది మృతి

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు

## గ్రూప్ 1, 2 ఉద్యోగాలకోసం విజయవాడ, తిరుపతి, విశాఖలో శిక్షణ సంస్థలు

## ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక: సిఎం జగన్



**విజయవాడ.మే21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ.ఎస్టీల సంక్షేమంతో పాటుగా వారికి వర్తించే అన్నిహక్కులకు అనుగుణంగా అమలు చేయాలని సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అధికార యంత్రాంగానికి ఇచ్చారు.ఈ అంశానికి సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల పలు మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటుగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు నిర్దేశించారు. వారి హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామని స్పష్టం చేసారు.ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పూర్తి స్థాయి జీవన భద్రత కోసం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుంది. వారికి సామాజిక భద్రత, విద్యా, ఉపాధుల కల్పనలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది.

ఇదే సందర్భంలో దళితుల సంక్షేమానికి రూ.40 వేలను ప్రభుత్వం కేటాయించింది. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.గడిచిన ఆరేళ్లతో పోలిస్తే రాష్ట్రంలో గత మూడేళ్లలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 22శాతం వరకుకేసులు తగ్గాయన్నారు.గడిచిన ఆరేళ్లలో పోలిస్తే ఇవి చాలా తక్కువనన్నారు. ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి (స్టేట్‌లెవల్) హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్దేశిత వ్యవధిని పెట్టుకుని నిర్వహించాల్సివుందన్నారు. ఈ సమావేశాల నిర్ణయాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహారించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహారించిన సహించమన్నారు. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ,నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించిన ఎస్పై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహారించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహారించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుపై ≫2



పపువాన్యూగునియా ఎయిర్‌పోర్ట్‌లో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతూ పాదాభివందనం చేస్తున్న ఆదేశ ప్రధాని జేమ్స్ మరాపే

# మీరాక మాకు పెద్ద చిక్కులే తెస్తోంది!

## ప్రధాని మోడీతో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఛలోక్తులు

**న్యూఢిల్లీ, మే 21:** జి7 దేశాల సదస్సులో పాల్గొన్న మోడీ అక్కడే ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని అల్బనీస్ ఆధ్వర్యంలో క్వాడ్‌నేతల సమావేశం జరిగింది. ప్రధానితోపాటు జపాన్‌ప్రధాని పుకుషిమా, ఆస్ట్రేలియానుంచి ఆల్బనీస్, అమెరికానుంచి జోబైడెన్‌లు ఈసదస్సులో పాల్గొన్నారు ఈసందర్భంగానే ఆస్ట్రేలియా ప్రధానిచేసిన వ్యాఖ్యలు ఇతర దేశాల నేతలను విస్తుపోయేలాచేసాయి. ప్రధాని మోడీ సదస్సులో పాల్గొనేందుకు వస్తున్నారని తెలిసి దేశంలోని అనేకమంది ప్రముఖులు, విభిన్న రంగాల నిపుణులు మొత్తం హాజరయ్యేందుకు టికెట్లకోసం తహతహలాడుతున్నారని, గతంలో ≫2

# 10 గ్రాములు 70 వేలా!



## 2వేల నోట్ల ఉపసంహారణతో పసిడికి పెరుగుతున్న డిమాండ్

### రియల్ ఎస్టేట్, ఈక్విటీ మార్కెట్లవైపు కూడా దృష్టి

### నల్లధనం వెలికితీతకే నోట్ల రద్దు అంటున్న సంపన్నులు

**న్యూఢిల్లీ, మే 21:** భారత రిజర్వుబ్యాంకు 2000 కరెన్సీనోట్లను చెలామణి నుంచి ఉపసంహారించుకుంటున్నట్లు ప్రకటించిన వెంటనే బ్యాంకులకు డిపాజిట్ల తాకిడి పెరిగింది. ఆర్థికవ్యవస్థలోకి నగదు చెలామణిని పెంచేందుకు చేపట్టిన చర్యగానే ఈ నోట్లరద్దును భావించే అవకాశం ఏర్పడుతోంది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థల్లోకి నగదు ప్రవేశం పెరిగి లావాదేవీలకు మరింత ఎక్కువ ఆస్కారం కలుగుతుంది.



అంతేకాకుండా ధనవంతులు తమ వద్దభద్రంగా దాచుకున్న కోట్లకొద్దీ సొమ్ములు ఎక్కువగా అత్యధిక విలువలున్న కరెన్సీ నోట్లరూపంలోనే భద్రపరుచుకుంటుంటారు. ఇపుడు సెప్టెంబరు 30వ తేదీకి మాత్రమే గడువు విధించడంతో వాటన్నింటినీ ముందు మార్పిడి చేసుకోవడం లేదా ఉన్న నోట్లతో విలువైన ఆస్తులు కొనుగోలుచేయడం ముమ్మరంచేసారు. అత్యధికంగా బంగారం కొనుగోలుకు మొగ్గుచూపిస్తున్నారు.

దేశవ్యాప్తంగా హైదరాబాద్‌లో బంగారం ధరలు సుమారు 59 వేలకు దరిదాపుల్లో ఉన్నాయి. ఈ నోట్లమార్పిడి విధానం అటు బ్యాంకులకు కొంత వెళు తుంటే మరికొంత బంగారం మార్కెట్‌వైపు మళ్లుతోంది. ఆపై వ్యాపారులు కూడా తాము దిగుమతిచేసుకునే బంగారానికి, ఆభరణాల తయారీ మార్కెట్‌లో వీటిని మార్పిడిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. 2016లో ప్రవేశపెట్టిన ఈ రెండువేల నోట్లు ఆనాటి 500 కరెన్సీ, వెయ్యి రూపాయల నోట్లరద్దుకు ప్రత్యామ్నాయంగా వచ్చాయి. అయితే లావాదేవీల పరంగా రెండు వేల కరెన్సీనోట్లు వినియోగం తక్కువగానే ఉన్నట్లుగా ఆర్బీఐ గుర్తించింది. ఈ క్రమంలోనే ఈనోట్లను రద్దుచేసి ప్రత్యామ్నాయ చిన్న విలువలున్న కరెన్సీలు ప్రస్తుతం అమలులో ఉన్నందున వాటినే కొనసాగించేందుకు నిర్ణయించింది. పైకి క్లీన్ కరెన్సీ వ్యవస్థ అన్నట్లు చెపుతున్నా వాస్తవానికి నల్లధనం వెలికి తీతకే ఈ చర్యలుచేపట్టిందని నిష్కర్షగా చెప్పవచ్చని ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు.

ఈ నోట్లమార్పిడి, డిపాజిట్లవ్యవహారం తెరపైకి రావడంతో ఎక్కువగా ఇపుడు బంగారం కొనుగోలుకు ఆసక్తిచూపిస్తున్నారు. రానురాను తులం బంగారం 70వేలకు వెళ్లినా ఆశ్చర్యం లేదన్నట్లుగా ఈ కొనుగోళ్లు ఉన్నాయి. మరికొందరు అయితే రియల్ ఎస్టేట్, ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఉపక్రమిస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు మోడీ ప్రభుత్వం ఆదాయపు పన్ను చెల్లింపులకోసం ప్రకటించిన హెచ్చరికలు, బినామీ చట్టానికి తెచ్చిన సవరణలు వంటి వాటితోపాటు ఇపుడు కొత్తగా ఆర్బీఐ పరంగా తీసుకువస్తున్న నోట్ల చెలామణి ఉపసంహారణలు కూడా ప్రత్యేకించి నల్లధనం వెలికితీతకేనని చెప్పనవసరంలేదు. సంపన్నుల ఇళ్లల్లో ≫2

# నేటి విచారణకు రాలేనన్న అవినాష్

## వివేకా హత్య కేసు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి సోమవారం నాటి సిబిఐ విచారణకు రావడం లేదు. ఈ మేరకు అవినాష్ రెడ్డి ఆదివారం నాడు సిబిఐకి లేఖ రాశారు. కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో తన తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో వున్నందున, ఆమెతో పాటు తాను ఆసుపత్రిలోనే వుండాల్సి వుందని, ఈ క్రమంలో సోమవారం నాటి విచారణకు రావడం లేదని ఆ యన సిబిఐకి లేఖ రాశారు.

తన తల్లి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాక విచారణకు వస్తానని ఆయన తెలిపారు. కాగా అవినాష్ రెడ్డిని ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని సిబిఐ కోరగా స్వల్ప వ్యవధిలో పిలిస్తే ఎలా అని గైర్హాజర్ అవడం తెలిసిందే. దీని తరువాత 19వ తేదీన మరోసారి రావాలని సిబిఐ కోరగా తన తల్లి అనారోగ్యం పాలవడంతో గైర్హాజర్ అయ్యారు. దీంతో ఈ నెల 22వ తేదీన విచారణకు రావాలని మరోసారి సిబిఐ కోరగా తన తల్లి ఇంకా ఆసుపత్రిలోనే వున్నందున రాలేక పోతున్నానని తెలి పారు. కాగా అవినాష్ రెడ్డి లేఖపై సిబిఐ ఎలా స్పందిస్తుందనేది చూడాల్సి వుంది.

# నేడు బందరు పోర్టుకు సిఎం జగన్ శంకుస్థాపన

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్టణంలో సిఎం జగన్ నేడు పర్యటిస్తున్నారు.ఆయన జిల్లా కేంద్రం మచిలీపట్టణం (బందరులో) పోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.ఉదయం 8.30గంటల ప్రాంతంలో తాడేపల్లిలోని తన నివాసగృహం నుంచి బయలుదేరి బందరు మండలంలోని తపసిపూడి గ్రామం చేరుకుంటారు. అక్కడ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. తరువాత ఆయన జెడ్పీ సెంటర్‌లోని భారత్ స్కౌట్స్‌అండ్ గైడ్స్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభాప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. మచిలీపట్టణం పోర్టు నిర్మాణానికి భూమి పూజ మొదలైన నాటి నుంచి 30 నెలల్లో ఓడరేవు నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం పోర్టు నిర్మాణ బాధ్యతలను చేపట్టిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఆదేశించిందని మచిలీపట్టణం శాసనసభ్యుడు, మాజీ ఎంఎల్‌ఏ పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆదివారం మీడియాతో తెలిపారు. మచిలీపట్టణం పోర్టు నిర్మాణ మొదటి దశలో వివిధ పనులకు రూ.5,155,73 కోట్లు పెట్టుబడి అవసరమని అంచనా వేసారు.

పోర్టు నిర్మాణాన్ని విడుతల వారిగా చేయాలని ప్రభుత్వం బావిస్తోందని వివరించారు.మొదటి విడుతగా 4 బెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ఒకటి మల్టీ పర్పస్ బెర్తుగా రెండు జనరల్ కార్గోబెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ఒకటి మల్టీ పర్పస్‌బెర్త్‌గా రెండు జనరల్ కార్గో బెర్తులు,ఒక బెర్తు బొగ్గు ఎగుమతి కోసం కేటాయిస్తారు. ఈ పోర్టు నిర్మాణం పూర్త ≫2



# ఒంగోలులో పడకేసిన పారిశుధ్యం!

### ప్రతి నెల రెండు కోట్ల రూపాయల ప్రజాధనం ఆవిరి

### అధికారులు, నేతల ఇళ్లల్లో సేవలు చేస్తూ తరిస్తున్న కార్మికులు

### రికార్డుల్లో సేవలు పదిలం.. కార్యాచరణ శూన్యం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఒంగోలు నగరంలోని పారిశుధ్య సమస్యలు తీరడం లేదు. పారిశుధ్యం, పార్కుల నిర్వహణ లాంటి సేవా పనుల కోసం నగర పాలక సంస్థ నెలకు రూ.2కోట్లు ఖర్చు పెడుతుంది. దీని కోసం నయమించిన 910 మంది కార్మికుల్లో ఎవరు ఏ పని చేస్తున్నారో ఎవరికి అంతుబట్టదు. ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల సిఫార్సుల మేరకు ఒప్పంద ఉద్యోగాల్లో చురిన వారిలో కొంతమంది పలుగు, పార పట్టుకొని పారిశుధ్య పనులు చేయడానికి ఇష్టపడటం లేదు. వారంతా పనిచేసే కార్మికులపై పర్యవేక్షకులుగా కాలం వెళ్లబుచ్చుతున్నారు. దాదాపు 80 మంది కార్మికులు అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనులు చేస్తూ నెలవారీ ప్రభుత్వ వేతనాలు పొందుతున్నారు. మరికొందరు అధికారులు మెహర్బాని పొంది కార్యాలయాల్లో సహాయకులు, డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. ఇలా ప్రజాధనం హారతి కర్పూరంగా కరిగిపోతున్నాయి. ప్రజలకు సరైన సేవలు అదటం లేదు. ఒక రోజు మురుగుకాలువ శుభ్రం చేస్తేమళ్లీ దాని ముఖం చూసేది దాదాపు పది రోజుల తరువాతే. వీధులు, రోడ్లు చిమ్మడానికి ఓ సమయమంటూ లేదు. ఏదైనా సభలు, సమావేశాలు, వీవీఐపీల పర్యటన ఉంటే షెడ్యూల్ ప్రకారం చేయాల్సిన పని ఆ వారంలో జరగదు. శివారు కాలనీలు, సందు గొందుల్లో పారిశుధ్య పనులకు అంత ప్రాధాన్యం ఇవ్వడం లేదు.

ఫాగింగ్ మలాథియాన్ ఆయిల్ స్ప్రేయింగ్ పనులు ఆయా ప్రాంతాల కార్పొరేటర్లు వెంటపడి అడిగినప్పుడే జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి 500 జనాభాకు ఓ పారిశుధ్య కార్మికుడు అవసరం, అదే విధంగా కాలువలు, రోడ్లు పొడవు వెడల్పులు కూడా పరిగణలోకి తీసుకొని నియమిస్తారు. 2011 లెక్కల ప్రకారం నగర జనాభా 2.51 లక్షలు, ఇప్పుడు మూడు లక్షలు ఉంటారని అంచనా, ఆ విధంగా 600 మంది కార్మికులు అవసరం. ఇతరత్రా పనులకు అవసరం కనుక మరో 310 మందిని వీధుల్లోకి తీసుకున్నారు. ఆప్కాస్ ద్వారానెలకు రూ.2 కోట్లు వేతనాలు రూపంలో చెల్లిస్తున్నారు. ఒక్కో ఉద్యోగికి వేతనంగా రూ.18వేల నుంచి రూ.25వేల వరకు లభిస్తోంది. ఇవి కాక కోవిడ్ సమయంలో 75 మందిని విధుల్లోకి తీసుకొని వారికి మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి ≫2

మహిళా మంత్రుల్లేని సిద్దరామయ్య కేబినెట్ 12లో

అసోంలో ఇక టీచర్లకు డ్రెస్ కోడ్

జీన్స్, లెగ్గింగ్స్, టీషర్టులపై నిషేధం 12లో



ప్రముఖ సంగీత దర్శకుడు 'రాజ్' కన్నుమూత

- 'తెర'లో

# హైదరాబాద్‌లో పేలుళ్లకు హెచ్‌యుటి భారీ కుట్ర!

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదుల కార్యకలాపాలలో కొత్త కోణం వెలుగు చూసింది. ఈ నెల తొమ్మిదవ తేదీన ఈ సంస్థ ఉగ్ర కుట్రను మధ్యప్రదేశ్ పోలీసులతో పాటు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా మొదట ఐదుగురిని ఆ తరువాత మరొకడిని, అనంతరం మరో ఇద్దరిని, ఆ తరువాత మరో ముగ్గురిని అరెస్టు చేయడం తెలిసిందే. ఈ సంస్థకు సంబంధించి తాజాగా మరిన్ని కుట్రలు వెలుగు చూశాయి. మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు వీటిని తాజాగా చేధించారు. హైదరాబా ద్‌లో ఈ సంస్థ పేలుళ్లకు కుట్ర పన్నిందని తాజాగా తేలింది.

ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన యువకులను మొదట భారీగా భర్తీ చేసుకుని, వారికి ఛాందసవాదం నూరిపోయడం, ఆతరువాత వారికి సాంకేతిక అం శాలలో శిక్షణ ఇవ్వడం, చివరగా పేలుళ్లకు ఎలా పాల్పడాలి...? అనే విషయమై తర్ఫీదును ఇవ్వడం చేసినట్లు తేలింది. ఈ సంస్థకు చెందిన 22 మంది ఇప్పటి వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో హైదరాబాద్‌లోపట్టుబడ్డ వారు 11 మంది వున్నారు. ఇదే సమయంలో సలీం, సల్మాన్ అనే ఇద్దరు కీలక ఉగ్రవాదుల ఆచూకీ ఇంకా పట్టుబడలేదు. హైదరాబాద్‌లో హెచ్‌యుటి తరపున కొత్తగా యువకులను చేర్పించడంలో వీరిద్దరి పాత్ర కీలకంగా వుందని పోలీసులు తేల్చారు. వీరిద్దరు మొహదీపట్నం లో ఓచోట రివాల్వర్ వినియోగంలో శిక్షణ పొందినట్లు తేలింది. ఓ ప్రైవేటు సంస్థలో వీరిద్దరు శిక్షణ పొందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆ సంస్థ వీరిద్దరి వివరాలు కావాలని, ఆధార్ కార్డులు ఇవ్వాలని కోరడంతో శిక్షణ మానేసినట్లు తేలింది. దీని తరువాత సలీం, సల్మాన్‌లు మరికొందరు యువకులతో కలిసి వికారాబాద్ అడవులు, సిద్దిపేట్ అడవుల్లో ఆయుధాల వినియోగంపై శిక్షణ పొందినట్లు తేలింది. వీరిద్దరి సె ల్‌ఫోన్లు స్విచాఫ్ చేయడంతో వీరి కోసం గాలింపు ముమ్మరం చేశారు. హైదరాబాద్‌లో కొత్తవారి చేత పేలుళ్లకు పాల్పడేందుకు వీరిద్దరు పథకం పన్నినట్లు తేలింది. ఈ క్రమంలోనే యువతను ఆకర్షించేందుకు యూట్యూబ్‌ను కూడా ప్రారంభించినట్లు పోలీసుల విచారణలో తేలిం ది. వీరిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలో దించారు. వీరిద్దరు పట్టుబడితే మరిన్ని విషయాలు వెలుగుచూసే వీలుంది.

ఇదిలావుండగా హెచ్‌యుటి కుట్రలకు సంబంధించినకేసులో హైదరాబాద్‌లోని ఓ మెడికల్ కాలేజిలో హెచ్‌ఓడిగావున్న సలీం కీలకంగా వున్నట్లు తేలింది. ఇతను జన్మతా హిందువు అయినప్పటికీ మత మార్పిడి ద్వారా ముస్లింలోకి మారి ఆనక ఉగ్రవాదిగా మారిపోవడంపై పోలీసులు షాక్‌కు గురయ్యారు. ఇతను అనేక మంది యు వకులను మతమార్పిడి ద్వారా ముస్లిం మతంలోకి మార్చడంతో పాటు వీరిని ఉగ్రవాదులుగా తీర్చిదిద్దినట్లు తేలింది. యూరప్ దేశాల్లో ≫2


వార్త

జరిగిన దానికై వెనక్కి చూడక,
జరుగబోయే దానికై ముందుకు నడువు.

-మాస్కినా


# 'అణు' ముప్పులేని ప్రపంచానికి జి7 పిలుపు

అణుబాంబులతో దద్దరిల్లి సుమారు 2.10 లక్షలమంది ప్రాణాలను హరించిన నగరంలో ఇపుడు అగ్రరాజ్యాల కూటమి భేటీ అవుతోంది. జపాన్‌లోని హీరోషిమా నగరంలో ఏర్పడిన ఈ కూటమి సదస్సుకు అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్‌దేశాలు హాజరవుతుంటే ప్రత్యేక అతిథిగా భారత్‌హాజరవుతోంది. గడచిన ఏడాదికాలంగా దేశంపై దండయాత్రసాగిస్తూ అతలాకుతలం అవుతున్నా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొంటున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీసైతం ఈ సదస్సులో అగ్రనేతలను కలుసుకుంటారు. వారి మద్దతు ఇప్పటికే కూడగట్టినా మరింతగా ఆయుధ సహకారం కోరేందుకు రష్యాను మరింతగా ఏకాకి చేయాలన్న లక్ష్యంతోను ఈ దేశాల అగ్రనేతలందరినీ కలుసుకుని మద్దతును కూడగట్టేప్రయత్నం చేస్తున్నారు. హీరోషిమా నగరంలో ఈ సదస్సు నిర్వహణకు సైతం ప్రత్యేకకారణాలు లేకపోలేదు. ఒకప్పుడు అమెరికా ప్రయోగించిన లిటిల్‌బాయ్, ఫ్యాట్‌మాన్ అణుబాంబులు సృష్టించిన విధ్వంసంనుంచి కోలుకుని ఇపుడు అత్యంత ఆధునికనగరంగా భాసిల్లుతున్న నగరంలో సదస్సుకు అతిథ్యం ఇచ్చేందుకు జపాన్ ముందుకు వచ్చింది. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే అణుయుద్ధంలేని ప్రపంచాన్ని సృష్టించాలన్న ప్రత్యేక సందేశం ఇచ్చేందుకుగాను ఈ సదస్సును ఇక్కడే నిర్వహించాలని నిర్ణయించారు. అణుక్షిపణుల పరీక్షలు, అణ్వాయుధ సంపత్తినిపోగుచేసుకుంటున్న చైనా, ఉత్తర కొరియా దేశాలకు ఈ వేదికగా హెచ్చరికలుసైతం చేయాలని జి7 కూటమి నిర్ణయించింది. ఇప్పటికే ఉత్తరకొరియా పలుపర్యాయాలు అణుక్షిపణుల పరీక్షలు నిర్వహించడంతోపాటు పలు క్షిపణుల తయారీని కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. అలాగే తైవాన్‌పై సైనికచర్యను వెంటనే ఉపసంహరించుకుని ఆదేశ హోదాను, స్వేచ్ఛావాణిజ్యాన్ని గౌరవించాలనికూడా చైనాకు అల్టిమేటమ్ ఇచ్చాయి. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఇప్పటికైనా విరమించుకోవాలని హిరోషిమా సదస్సుద్వారానే ప్రపంచం అణుయుద్ధం ముప్పులేని ప్రపంచంగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలన్న పిలుపును ఇవ్వాలన్న అజెండాతో ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. డిజిటలైజేషన్, కరెన్సీ మార్పిడి వ్యవహారాలతోపాటు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు, ద్వైపాక్షిక భేటీలు కూడా కొనసాగనున్న జి7 దేశాల కూటమి సదస్సు ఇపుడు హీరోషిమా వేదికపై అత్యంతప్రత్యేకతను సంతరించుకుంది. రష్యాపై అమెరికా, ఇతర దేశాలు విధించిన ఆంక్షలు, యుద్ధం కారణంగా యూరోపియన్ యూనియన్ విధించిన ఆంక్షలు, పరిమి తులపైన కూడా ఈసదస్సులో నేతలు సమీక్షించారు. సమీక్షించనున్నారు. విదేశీ పెట్టుబడులు, వాణిజ్యంతో పాటు ఆధునిక టెక్నాలజీ, డిజిటైజేషన్ వంటివాటి వినియోగం మరింతపెంచేందుకు ఇపుడిపుడే సంపన్నదేశాలు కృషిచేస్తున్నాయి. వాటిని మరింతగా బలోపేతం చేసుకుని కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థలతో అమలుకు భారత్ స్ఫూర్తిదాయకం కానున్నది. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా విరివిగా వినియోగంలోనికి వచ్చిన కృత్రిమమేథను బాధ్యతాయుత వినియోగంపైనా ఈ సదస్సులో తీర్మానం చేయనున్నట్లు తెలుస్తోంది. యూరోపియన్ యూనియన్ దేశాలు ఇప్పటికే ఈ కృత్రిమమేథ వ్యవస్థలు, చాట్‌జిపిటి వంటి సందేశాత్మక సంస్థలు యాప్‌ల వినియోగంపై పరిమితులు విధించిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికపరిజ్ఞానం ఆధునిక పుంతలు తొక్కుతున్న తరుణంలో చాట్‌జిపిటి, కృత్రిమమేథ ఇపుడు ప్రధాన వనరులుగా మారిపోయాయి. ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థల్లోని విధివిధానాలకు అనుగుణంగా డిజిటల్ ఆర్థికవ్యవస్థలను కూడా సృష్టించుకునే దిశగా ఈ జి7 సంపన్న దేశాలు హిరోషిమా వేదికగా చర్చిస్తున్నాయి. వీటన్నింటితోపాటుగానే ఇపుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాదంపైనా సమైక్య కృషి అవసరమన్న భారత్ వాదనను మరోసారి ఇదేవేదికపై ప్రస్తావించనున్నది. చైనా చొరబాట్లు, ఇతర చిన్నదేశాలపై ఆధిపత్యం, పెత్తనం వంటి వాటిని విమర్శించడంతోపాటు చైనా, రష్యాలకు ఈ వేదికపైనుంచి హెచ్చరికలు జారీచేయాలన్నదే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. విద్వేషదూషణలు, ఆన్‌లైన్ వేధింపులు వంటి వాటిని కూడా నిర్మూలించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరస్పర సహకారం కూడా తీసుకునే దిశగా ఈ జి7 దేశాల సదస్సులో ప్రధాన అజెండాఅంశాలుగా నిలుస్తున్నాయి. గడచిన రెండుదశాబ్దాలుగా భారత్ ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా హాజరవుతోంది. ఈ ఏడాదే జి20 దేశాల సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న భారత్‌కు ఈ జి7 దేశాధినేతలు కూడా వస్తున్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు, అంతర్జాతీయ జలరవాణా పరంగా అగ్రరాజ్యాలకు ఎదురవుతున్న సమస్యలు వంటి వాటివి చర్చించే ఈ వేదికపై ప్రపంచ దేశాలకు అవసరం అయ్యే పలుకీలక అంశాలను కూడా ప్రస్తావించే అవకాశం ఉంది. అలాగే కీలక సరఫరాల పరంగా రష్యాపై ఈయూ దేశాలు విపరీతంగా ఆధారపడకూడదని కూడా నిర్ణయించాయి. దక్షిణచైనా సముద్రంలో చైనా చేపట్టిన మిలిటరీ విన్యాసాలను కూడా ఈ సంపన్నదేశాల కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. తైవాన్ జలసంధిమార్గంలో శాంతి సామరస్య వాతావరణం కొనసాగితేనే ప్రపంచభద్రతకు ఎలాంటి ముప్పు ఉండదని ఈ వేదికపై నుంచి చైనాకు అగ్రదేశాలు పిలుపునిచ్చాయి. మొత్తంగా చూస్తే ఆనాటి విధ్వంసానికి గురయి లక్షలమంది ప్రాణాలను బలిగొన్న హీరోషిమా నగరంలో జి7 సదస్సు నిర్వహించడం ఇపుడు చారిత్రక సదస్సుగా పరిగణించవచ్చనడంలో ఎలాంటి సందేహంలేదు.



ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే దానిని సగం అధిగమించినట్లే.


థామస్ ఫుల్లర్



బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి.

జాన్ ఎఫ్. కెనడీ

# ప్రజావాక్కు



## రైతులను తక్షణమే ఆదుకోవాలి!

గత ఏప్రిల్ మాసంలో కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులుతీవ్రంగా నష్టపోయారు. పంటల బీమా విషయంలో అనేక లోపాలు ఉన్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి గారు పంట నష్టం వివరాలు తీసుకుని ఈ నెలాఖరులోపు రైతులకు పరిహారం అందిస్తామని చెబుతున్నారు. అయితే గత మార్చినెలలో కురిసిన అకాల వర్షాలకు జరిగిన పంటనష్టం అంచనాలే ఇంతవరకు పూర్తికాలేదు. మంత్రిగారుఆ విషయం మరిచినట్లున్నారు. రైతులను ఆదుకోవడం లో ప్రభుత్వంలో చిత్తశుద్ధి లోపించింది. ప్రతి సమస్యకు కోర్టు వాయిదాల్లో ఏదో ఒక తేదీ చెప్పడం, ఆ తర్వాత ఆ వూసే మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. రైతు భరోసా కేంద్రాలు అమూల్ పాల సేకరణ కార్యక్రమానికి పరిమితమయ్యాయి. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది?.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

## జిఓ 111 ఎత్తివేత దురదృష్టకరం

జిఓ111ను ఎత్తివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడందురదృష్టకరం. హైదరాబాద్ మహానగర ప్రజలకు మంచి నీరుఅందించే ఉద్దేశ్యంతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్‌లు కలుషితం కాకుండా పర్యావరణాన్ని దృష్టిలోఉంచుకొని గతంలో కొన్నిషరతులతో అప్పటి సర్కారు 111 జిఓను అమల్లోకి తెచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతోజలాశయాలు పర్యావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉంటుంది. వ్యవసాయ భూములు, నివాస భూములుగా మారుతాయి. ఆ పరిధిలో ఉన్న 84 గ్రామాల రైతులు పంట సాగుకుదూరమయ్యే అవకాశంఉంటుంది. ఈఅంశంపై న్యాయస్థానాల్లో ఎన్నోకేసులున్నప్పటికీ సర్కారునిర్ణయం గమనార్హం.

-తలారిగణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## అర్హులైన వలంటీర్లకు అవార్డులేవి?

రాష్ట్రప్రభుత్వంగత మూడుసంవత్సరాలనుండి ఉత్తమ గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవా ప్రజ అవార్డులను ప్రదానం చేస్తోంది. ఈ యేడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం2,33,719 మంది గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్లను నగదు పురస్కారాలతో సత్కరించే వలంటీర్లకువందనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. అయితే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 10 రోజులపాటు పండుగ వాతావరణంలో అందిస్తోన్న ఈ అవార్డులు చాలా మంది అర్హులైన వలంటీర్లకు అందలేదు.

-బట్టా రామకృష్ణ, నెల్లూరుజిల్లా

## మంచినీళ్ల వ్యాపారం

రాష్ట్రంలోమినరల్‌వాటర్ పేరిటకోట్లరూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడం లేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి రూ.30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్ల తాగడం వల్ల కీళ్ల నొప్పులు, అనారోగ్యం బారిన పడుతున్నారు. వాటర్ క్యాన్‌లనుశుభ్రం చేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్ల ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. అనుమతి లేని వాటర్ ప్లాంట్‌లను అధికారులు తక్షణమే సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సిబిఐ దర్యాప్తు ఎందుకు?

వివేకానంద రెడ్డి హత్య తర్వాత రక్తపుమరకలు ఎవరు తుడిచారోఅందరికీతెలుసు అనిరాష్ట్రప్రభుత్వ సలహాదారు మీడియా ముందుకు వచ్చారు. నిజమే హత్యను గుండెపోటుగా చెప్పడం నారాసుర రక్తచరిత్రకథనాలు రాయించడం, కేంద్రహోంమంత్రికి తప్పుడు ఫిర్యాదు ఇవ్వడం ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా పులివెందుల ప్రజలకు తెలుసు. పాలకులకు పూర్తి వివరాలు తెలుసు. అయినా కేసు దర్యాప్తు సిబిఐకి ఎందుకు వెళ్లింది. మరలఆదర్యాప్తు పక్కరాష్ట్రంనుంచి ఎందుకు చేయాల్సి వచ్చిందో మాత్రం ప్రజలకు తెలియదు. సిబిఐ వారు దర్యాప్తు చేపట్టిన నాడే పత్రికల్లో హత్యకు సంబంధించిన సమాచారం తెలిసినవారు ఇవ్వవలసిందిగా పత్రికల్లో ప్రకటన ద్వారా కోరారు. మరి ఆనాడు సజ్జల రక్తపు మరకలతో సహా ఆయనకు తెలిసిన సమాచారం సిబిఐకి ఎందుకు ఇవ్వలేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## బోగీల సంఖ్య పెంచాలి

ఉన్నత తరగతి ప్రజలు ప్రయాణించే రైళ్లు ఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు. ప్యాసింజర్ రైళ్లను రద్దుచేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగామార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేద ప్రజలు రైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగాఉంది. సామాన్య ప్రజలుప్రయాణం చేసే ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెంపుతోపాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో సాధారణ బోగీలు, పరిశుభ్రంగా ఉండే మూత్రశాలలు ఏర్పాటు చేయాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమ్మె రాజ్యాంగబద్ధమైన హక్కేనా?

**అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లతో బ్రిటిష్ ఇండియాలో ఆనాటి పాలకులు సైతం ఆదరించినఉద్యోగుల సమ్మె హక్కుపట్ల ప్రభుత్వ వైఖరి రోజురోజూ అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తోందని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. నిజానికి రాజరికం, ప్రజాస్వామ్య వ్యవస్థల మిశ్రమంగా నేటికీ కొనసాగుతున్న బ్రిటన్ కూడా కార్మికుల, ఉద్యోగుల సమ్మె హక్కుని ఆదరిస్తూనే ఉంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం విభిన్నవ్యూహాలూ, ఎత్తులూ, ఎత్తుగడలతో సమ్మె ఏదైనా, ఎవరు చేసినా అంతిమంగా దానిపై ప్రతిపక్ష ప్రేరేపిత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధక, ప్రభుత్వ వ్యతిరేక సమ్మెగా ముద్రవేస్తూ దానిని అణచివేసే ప్రయత్నం చేస్తున్నదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలెలా ఉన్నా ఉద్యోగులు సమస్యల విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడినప్పుడే అనివార్యంగా సమ్మెలవైపు వెళ్తారనేది మాత్రం పచ్చినిజం.**



నీలం సంపత్

సమ్మె హక్కు రాజ్యాంగ బద్ధమైన హక్కేనా అనే ప్రశ్నకు అనేక సందర్భాల్లో న్యాయస్థానాలు ఖరాఖండిగా ఔననేసమాధానంతో అనేక తీర్పులు ఇచ్చిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో ప్రశ్నించే హక్కుతోనే ఈ దేశానికి స్వాతంత్ర్యమిచ్చిన వైనాన్ని, అదే హక్కుతో ఎనిమిదేళ్ల క్రితం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సత్యాన్ని ఎలా విస్మరించగలం? కాని దీనికి భిన్నంగా ఉద్యమ పార్టీ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన అనేక పోరాటాలకు వేదికగా కొనసాగించిన ధర్నాచౌక్‌ని ఎత్తేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం పట్ల ఉద్యమకారులు, ప్రజాస్వామికవాదులు ఒకింత విస్మయానికి గురైన మాట వాస్తవమే. అయితే తదనంతర పరిణామాల నేపథ్యంలో న్యాయస్థానాల జోక్యంతో సదరు పోరాటాల వేదిక ఉద్యమకారులకు అందుబాటులోకి రావడం గమనార్హం. దానికి కారణంగా ప్రభుత్వం చెప్పిందేమిటంటే స్వరాష్ట్రంలో అడగకుండానే అందురు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యతను మేమే తీసుకుంటాం. కాబట్టి ధర్నాచౌక్‌లూ, కార్మిక సంఘాలెందుకని ఎదురు ప్రశ్నించినవైనాన్ని తెలంగాణ సమాజం మరిచిపోలేదు. అయితే ఒకప్పుడు పరాయి పాలకుల పాలనలో తాము ఎదుర్కొన్న సమస్యలను స్వరాష్ట్రంలో పరిష్కరించుకోవాలనే సంకల్పంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పూనుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమ విజయం కోసం ఆర్టీసీ కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఆ ప్రజారవాణాసంస్థ అస్తిత్వంకోసం, మనుగడకోసం దాని కార్మికులు చేసిన సమ్మెను కూడా ప్రభుత్వమే బలవంతంగా నీరుగార్చిందని ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా పనిచేసిన ఏడువేలపై చిలుకు ఉద్యోగులు సైతం రెండేళ్లపాటు ఉద్యోగాలు కోల్పోక తప్పలేదు. వీఆర్‌ఏల సమ్మె కూడా అర్థాంతరంగానే కొండెక్కింది. ఆ తర్వాత విద్యుత్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమ్మెలు సైతం ప్రభుత్వ ఒత్తిళ్లతోనే అటకెక్కిన వైనం బహిరంగ రహస్యమే. అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లతో బ్రిటిష్ ఇండియాలో ఆనాటి పాలకులు సైతం ఆదరించినఉద్యోగుల సమ్మె హక్కుపట్ల ప్రభుత్వ వైఖరి రోజురోజూ అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తోందని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. నిజానికి రాజరికం, ప్రజాస్వామ్య వ్యవస్థల మిశ్రమంగా నేటికీ కొనసాగుతున్న బ్రిటన్ కూడా కార్మికుల, ఉద్యోగుల సమ్మె హక్కుని ఆదరిస్తూనే ఉంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం విభిన్నవ్యూహాలూ, ఎత్తులూ, ఎత్తుగడలతో సమ్మె ఏదైనా, ఎవరు చేసినా అంతిమంగా దానిపై ప్రతిపక్ష ప్రేరేపిత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధక, ప్రభుత్వ వ్యతిరేక సమ్మెగా ముద్రవేస్తూ దానిని అణచివేసే ప్రయత్నం చేస్తున్నదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలెలా ఉన్నా ఉద్యోగులు సమస్యల విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడినప్పుడే అనివార్యంగా సమ్మెలవైపు వెళ్తారనేది మాత్రం పచ్చినిజం. దానికి కొనసాగింపుగా రాష్ట్రంలో ఉద్యోగులు చేసే ప్రతి సమ్మె ప్రభుత్వ ఒత్తిళ్లతో అర్థాంతర ముగింపునకు గురవుతున్నదనే వార్తలు నిజమైతే అవి ఉద్యోగుల సంక్షేమానికి హాని కలిగించేవేనని చెప్పక తప్పదు. రాజకీయ పరిశీలకులు ఊహించినట్టుగానే నిన్నటికి నిన్న



9300పై చిలుకు తెలంగాణ రాష్ట్ర జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె విషయంలోనూ అదే జరిగింది. ఎంతో శాంతియుతంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కొనసాగిన సకల జనుల సమ్మెను గుర్తుచేస్తూ ప్రారంభమైన సమ్మె రెండు వారాలు పూర్తికాకముందే ప్రభుత్వంతో ఏచర్చలూ జరపకుండానే, కాగితాలపై నిర్దిష్ట హామీ ఏదీ రాకుండానే బలవంతపు విరమణకు బలైంది. నిజానికి ఉద్యోగాల్లో చేరినప్పటి నుండి నేటివరకూ వారి ఉద్యోగ జీవనయానం నిప్పుల కొలిమిపై నడకలాగానే కొనసాగిన వైనం గమనార్హం. పంచాయతీ రాజ్ శాఖ నేతృత్వంలో నియామకం చేయబడిన చట్టబద్ధమైన ఎంపిక కమిటీద్వారా నిర్వహించిన రాత పరీక్ష ద్వారా నియామక పత్రాలు పొంది ఉద్యోగంలో చేరిన జె.పి.యస్‌లు స్థానిక సంస్థల్లో జీవిస్తున్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నిప్రజాసంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ఎంతో అంకితభావంతో అమలుపరిచిన ఫలితమే ఈ రోజు స్వచ్ఛసర్వేక్షణ్, గ్రామాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పన, లాంటి అంశాలలో 79 అవార్డులు ఈ రాష్ట్రం గెలుపొందడానికి కారణంగా గుర్తించక తప్పదు. సదరు విజయాల వేడుకల్లో ప్రజాప్రతినిధులు, మంత్రులు సంబంధిత అధికారులు ప్రదర్శించిన డాబు, దర్పం కేంద్ర ప్రభుత్వంపై ఎదురుదాడి చేసే ప్రతి సందర్భంలో తమ గ్రామాల్లో పరుగుపెడుతున్న ప్రగతి గురించి మాట్లాడే క్రమంలో ఆప్రగతి రథచక్రలుగా వ్యవహరిస్తున్నజెపియస్‌ల, ఓపియస్‌ల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రాజ్యాంగబద్ధమైన హోదాలో మంత్రిగా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధి జెపియస్‌లకు సమ్మె చేసే హక్కే లేదని ఆహక్కుని ఒదులుకుంటూ బాండ్ పేపర్‌పై అంగీకార పత్రాన్ని ఇచ్చిన తర్వాతనే వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదమే కాదు చట్టవిరుద్ధం కూడానని న్యాయనిపుణుల నిశ్చితాభిప్రాయం. ఇంతటితో ఆగకుండా సమ్మెను విరమింపచేయడానికి ఉద్యోగుల కుటుంబ సభ్యులను సైతం బెదిరించడానికి ప్రభుత్వం దిగజారడం అత్యంత బాధాకరమని ఇలాంటి సంఘటనలు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదని ఉద్యోగ సంఘాల నాయకులు వాపోవడం గమనార్హం. రాష్ట్రంలో శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులు మూడు సంవత్సరాల సర్వీసుని పూర్తి చేసుకున్న తర్వాత వారి సర్వీసులను రెగ్యులర్ చేయాల్సిందేననే చట్టనిబంధనలు ప్రభుత్వానికి తెలియవా? సర్వీస్ నిబంధనలలో భాగమైన ఈ సాధారణ ప్రక్రియ గొంతెమ్మ కోరికెలా అవుతుంది? వారి సర్వీసులను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలేమిటి? కారణాలేమైనా ప్రభుత్వం సదరు కాలపరిమితిని నాలుగేళ్ల చేసినా ఓపికతో ఎదురుచూసి ఆ తర్వాతనైనా మా సర్వీసులను రెగ్యులర్ చేయమని ప్రాధేయపడడం వారిని ఉద్యోగంలోంచి తొలగించేంత నెరమేలా అవుతుందో బుద్ధిజీవులకు అర్థం కావడం లేదు. నాలుగేళ్ల ఉద్యోగ జీవనంలో వారిపై అజమాయిషీ కోసమే సృష్టించబడిన ప్రత్యేక అడిషనల్ కలెక్టర్ల వ్యవస్థ నేతృత్వంలో దినదిన గండంగా ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, నిధుల కేటాయింపుల పరమైన, వనరుల అందుబాటు, రాజకీయపరమైన ఒత్తిళ్ల నేపథ్యంలో నలభై మంది సహోద్యోగుల బలవంతపు మరణాలను కళ్లారా చూసిన జెపియస్‌లు, ఓపియస్‌లై సదరుమరణాలకు కారణం ఉద్యోగ భద్రత లేకపోవడమేనని గుర్తించి, ఒకవేళ వారి సర్వీసులు రెగ్యులరైజ్ చేసి వుంటే మరణించిన అభాగ్యుల కుటుంబ సభ్యులకు సముచిత నష్టపరిహారంతో పాటు కారుణ్య నియామకాల అవకాశముంటుందని ఆశపడడం తప్పెలాఅవుతుంది. అంతేకాదు తమ దైనందిన ఉద్యోగ జీవనంలో ప్రాణమున్న యంత్రాలుగా పనిచేసిన కార్యదర్శులకు సాధారణ లీవులతోపాటు మెడికల్, మెటర్నిటీ లీవులు అందుబాటులోకి రాకపోవడానికి కారణం వారి సర్వీసులు రెగ్యులరైజ్ కాకపోవడమే. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో భాగంగా ప్రమాదాలలో గాయపడిన లీవ్ సదుపాయం లేక వైద్య లీవ్‌సదుపాయాలు లేక నాలుగేళ్లుగా వారనుభవించిన బాధలు వర్ణనాతీతం. ఇక మెటర్నిటీ సెలవు సదుపాయం లేక మహిళా జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు అనుభవించిన ప్రసవ వేదన హృదయాలను ద్రవింపచేసేదే. ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసుల రెగ్యులరైజేషన్ సమస్యను సానుభూతితో అధ్యయనం చేసి సానుకూలంగా పరిష్కరించేలా చూడాలి. ●

# వైద్యులపై దాడులను అరికట్టే చట్టాలు చేయాలి

డాక్టర్ జి. రవికృష్ణ

భారతీయ వైద్యసంఘం (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ప్రపంచంలోనే అతిపెద్దవృత్తి సంఘం. మన దేశంలో అన్నిరాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో 1750 శాఖలలో నాలుగు లక్షలమంది వైద్యులు సభ్యులుగా ఉన్నారు. మన రాష్ట్రంలో 96శాఖలలో ఇరవైవేలమంది సభ్యులున్నారు. ఐఎమ్ఎ అంటే ప్రైవేట్ వైద్యుల సంఘం అనే అపోహ ఉంది. కానీ ఈ సంఘం సభ్యులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో, వైద్య కళాశాలలలో సేవలు అందిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆస్పత్రులపై, వైద్యులపై భౌతిక దాడులు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయి. గతవారం కేరళలో యువ వైద్యురాలు వందనా దాస్ హత్యకు గురైననేపథ్యంలో వాటిని నివారించి వైద్యులు తమ వైద్యసేవలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తక్షణం తీసుకురావలసిన అవసరం ఉంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో దేశంలోనే మొట్టమొదటిసారిగా వైద్యులపై, ఆస్పత్రులపై దాడుల నిరోధానికి చట్టంతీసుకువచ్చారు. తర్వాత 14 రాష్ట్రాల్లో ఇదే విధమైన చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అయితే అప్పట్లో మన రాష్ట్ర చట్టంలో నేరారోపణ రుజువైన వారికి మూడు సంవత్సరాల కారాగార శిక్ష పొందుపరచడం జరిగింది. ఈ చట్టం ప్రకారం దోషులపై బెయిల్ ఇవ్వడానికి వీలులేని విధంగా అరెస్ట్ చేయడానికి అవకాశం ఉండేది. అయితే పోలీసు మాన్యువల్‌లో ప్రస్తుతం ఏడుసంవత్సరాల కనీస కారాగార శిక్షఉన్న వారిపై మాత్రమే నాన్ బెయిలబుల్ అరెస్టు చేయడానికి అవకాశం ఉండడంతో ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ వైద్య రక్షణ చట్టంలో సవరణలు చేసి కనీస కారాగార శిక్ష ఏడు సంవత్సరాలకు మార్చి కఠిన చర్యలు తీసుకోవడానికి అనుకూలంగా పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎమ్ఏ డిమాండ్ చేస్తున్నది. డాక్టర్ వందనా దాస్ హత్య తదుపరి కేరళలో ప్రస్తుతమున్న రాష్ట్ర వైద్య రక్షణ చట్టాన్ని కఠినతరం చేస్తామని కేరళరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా అమలు చేయడానికి అనుకూలంగా జాతీయస్థాయిలో వైద్యుల, ఆస్పత్రుల రక్షణచట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి ఐఎంఎ జాతీయ సంఘం రాష్ట్రసూచనలు కొన్ని సంవత్సరాలుగా పలుసందర్భాల్లో విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కేంద్రప్రభుత్వం ఏ మాత్రం ఖాతరు చేయకపోవడం శోచనీయం. ఇంకా ఎంతమంది వందన దాస్‌లు ప్రాణాలుకోల్పోతే కేంద్ర ప్రభుత్వానికికనువిప్పు కలుగుతుందో తెలియడం లేదు. ఆస్పత్రుల్లో రోగులు చనిపోయిన సందర్భాలలో చికిత్సలలో లోపాలపై వైద్యులపై వైద్య నిర్లక్ష్యం కేసులు నమోదు చేసే సమయంలో సుప్రీంకోర్టు తీర్పులు పరిగణనలోకి తీసుకోవాలి. ముగ్గురు వైద్య నిపుణుల కమిటీ ప్రాథమిక ఆధారాలున్నాయని నిర్ధారించిన తర్వాత మాత్రమేకేసులు నమోదు చేయాలి. వైద్యులపై నిర్లక్ష్యం ఆరోపణలపై కేసులు నమోదు చేసినప్పటికీ, వైద్యులని అరెస్టు చేయడానికి ఆస్కారం లేదని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. దీనికి సంబంధించి నిర్దిష్టమైన ఒకే విధానం అన్నిచోట్ల అమలు చేసేలా పలు రాష్ట్రాల్లో ఉన్న విధంగా రాష్ట్ర హోంశాఖ అన్ని జిల్లాల పోలీసు అధికారులకు, పోలీసు స్టేషన్లకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఆదేశాలు జారీ చేయాలి. దేశంలో, మనరాష్ట్రంలో అధికశాతం ప్రజలకి వైద్యం ప్రైవేట్ రంగంలోనే అందుతున్నది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రులు ఏర్పాటుచేసే సమయంలో ఉన్నవివిధ అనుమతులు, లైసెన్సులు ఏకగవాక్ష విధానంలో ఇవ్వాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తూ, ఆరోగ్యశ్రీ పరిధిని మరింత విస్తృతంచేసి అన్నిరకాల జబ్బులను ఇందులో చేర్చడం, కోలుకునే సమయంలో ఆర్థికసహాయం ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్యం అందిస్తున్నది. ఈపథకం మరింత ఎక్కువగా చిన్న పట్టణాలలో కూడా అందుబాటులోకి తేవడానికి ప్రస్తుతం ఉన్న కనీస 50 పడకల నియమాన్ని సడలించి 20పడకల వసతికలిగి, ఆరోగ్యశ్రీ నిబంధనలతో ఏర్పాటు చేసిన ఒకటి లేదా రెండు స్పెషాలిటీలు ఉన్నఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ అనుమతులు ఇవ్వాలి. ప్రభుత్వానికి ఈ విషయాన్ని సీరియస్‌గా శీఘ్రంగా పరిశీలించాలి. ఆరోగ్యశ్రీ బకాయిలను పూర్తిస్థాయిలో త్వరితగతిన చెల్లించాలి. అధిక మొత్తంలో పలు ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రాష్ట్రవ్యాప్తంగా బకాయిలు ఉండడంతో ఆయా ఆస్పత్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఆధునిక చికిత్సల కోసం వినియోగించే పరికరాలఖరీదు పెరుగుతూ ఉండడంతో తదనుగుణంగా ప్రభుత్వం చెల్లించే ఆరోగ్యశ్రీ ప్యాకేజీలను పెంచాల్సిన అవసరం ఉంది. ●

# ప్రాంతీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి!

అశోక్ దానవత్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నవేల అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను వారి పార్టీలవైపు ఆకర్షించుకునే విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే దీనికోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు వారి అధికార పార్టీ ప్రారంభించిన, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గొప్పగా చెప్పుకుంటే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులూ వారి పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే కార్యక్రమాల గురించి, బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలు గురించి ప్రజల్లో ఎండగడుతున్నారు. అయితే ఇది సాధారణంగా ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో అయినా ఎన్నికలు జరిగేటప్పుడు జరిగే మామూలు సర్వసాధారణ ప్రక్రియ. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాదు అని తెలిసినా తమ పార్టీ తెలంగాణలో చెప్పుకోదగ్గ సీట్లు తెచ్చుకొని దక్షిణ భారతదేశంలో తమ ఉనికిని చాటుకోవాలని అనేక విధాలుగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తుంది. ఈ ప్రయత్నాలు అందరు చేసేవే అయితే ఈసారి ఎప్పుడు లేని విధంగా కొత్తగా అసలు ఏం జరుగుతుంది? మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు లేని ఈస్థాయి మతవిద్వేశం ఇప్పుడు ఈఎన్నికలకే పునాదులుగా ఎందుకు మారుతుంది? అనే అనేక ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అది ఎలాఉన్నా ఈ మత రాజకీయాలు ఇప్పుడు పుట్టుకొస్తున్నాయా అంటే దాని జవాబుకాదు అనే చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అక్కడక్కడ మతఘర్షణలు మనం చూశాం. అయితే ఈ ప్రస్తుత మత విద్వేష రాజకీయాలు దేశంలో తారాస్థాయిలో ఉన్నాయని మనం రోజూ పేపర్లలో మీడియా ఛానళ్లలో చదువుతూ, వింటూనే ఉన్నాం. అయితే ఇది ప్రత్యేకంగా అధ్వానస్థితి స్థాయిలో ఉత్తరాది రాష్ట్రాలలో ఉన్న విషయం మనం గ్రహిస్తూనే ఉన్నాం. అంతేకాకుండా ఈ మత రాజకీయాలు ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉదాహరణకు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఇంకా ఇతరరాష్ట్రాల్లో ఎక్కువ ఉన్నది అనేది అనేక విశ్వవిద్యాలయాలు, పరిశోధనలు చేసేసంస్థలు అనేక సందర్భాల్లో తెలియచేశాయి. అయితే దీనికి అనేక కారణాలున్నాయి. అది పక్కన పెడితే దక్షిణాది రాష్ట్రాలు నార్త్ ఈస్ట్ రాష్ట్రాలలో హిందుత్వ మత విద్వేష రాజకీయాలు, వాటి ప్రభావం చాలాతక్కువగా ఉంది అనేది చాలా మేరకు మనకు తెలుసు. అందుకే మత విద్వేషాలను సృష్టించే రాజకీయ పార్టీకి ఇక్కడ పలుకుబడి తక్కువ. అంతేకాకుండా ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో సంక్షేమం, ప్రజల్లో తిరుగుబాటుతనం, విద్యావైద్యం, ఇటువంటి అనేక విధానాలలో దక్షిణాది రాష్ట్రాలు సాధారణంగా ముందు వరుసలో నిలుస్తాయి. ఇంకా ఓ కొద్దిశాతం ఓటర్లు అటువంటి పార్టీలను ఆదరించడం అంతంత మాత్రమే. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రత్యేకంగా చూసినప్పుడు ఎన్నికల వరకు బిజెపి పార్టీకి పెద్దస్థాయిలో సీట్లే లేని విషయం మనందరికీ తెలిసిందే. సాధారణంగా ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఎన్నికల్లో పాల్గొని విజయం సాధిస్తే అందులో ఎటువంటి ఇబ్బంది ఎవరికి ఉండదు. అయితే బిజెపి దానికి విరుద్ధంగా మతవిద్వేషాలను రెచ్చగొట్టి హిందూ ఓట్లను ఆకర్షించే విశ్వప్రయత్నాలు చేస్తుంది. ఇందుకు ఉత్తరాది రాష్ట్రాలే నిదర్శనం. మతవిద్వేషాలు రెచ్చగొట్టి అనేకసార్లు బిజెపి రాజకీయ లబ్ధి పొందింది. దీనికి అనేక రుజువులున్నాయి. దీనికి ప్రధాన ఉదాహరణ ఏప్రిల్ చివరివారంలో చేవెళ్ల నియోజకవర్గంలో కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా ఇచ్చిన ఉపన్యాసమే. అయితే ముస్లిం సమాజ రిజర్వేషన్లను తెలంగాణలోని దళిత గిరిజన, బిసి ఇతర కులాలకు కలిపి ఎస్సీ, ఎస్టీ బిసిల రిజర్వేషన్ శాతం పెంచనున్నారు. అయితే నిజానికి మనం ఇక్కడ గ్రహించవలసిన విషయం ఏమిటంటే నిజంగా బిజెపికి అంత ప్రజాసంక్షేమం అణగారిన వర్గాల సంక్షేమం గురించి చిత్తశుద్ధిఉందా? ఈ మాట ఎందుకు అనాల్సివస్తుందంటే దాదాపు తొమ్మిదేళ్ల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కుల జనగణమన చేయాలంటే మాట కూడా మాట్లాడడం లేదు. ముందుకు రావడం లేదు. అటువంటి ఆపార్టీ నిజంగా దళిత, గిరిజన, బిసి ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తుందా? ఇంకా చెప్పుకుంటూపోతే తొమ్మిదేళ్లలో వీళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి గొప్పగా చెప్పుకోదగ్గ సంక్షేమ పథకాలు ఒకటి లేవు. కేవలం అదానీ, అంబానీ, ఇతర కార్పొరేట్ సంస్థలకు దాసీలుగా మారి ఉన్న ప్రజారంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ప్రజాధనాన్ని, ప్రజల కష్టార్జితాన్ని బడా కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారు. ఇంతేకాకుండా దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ నాయకులు ప్రజల్లో ఒక ఆందోళనకలిగించే వాతావరణం సృష్టించారు. ఇందులో అణగారిన కులాలవర్గాల ప్రజలే అధికంగా నష్టపోతున్నారు. ఈ మత విద్వేషాలు కేవలం బిజెపి పార్టీ, వారి నాయకులకు మాత్రమే లబ్ధి చేకూరుస్తుంది. ఇదంతా పక్కనపెడితే నిజానికి బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో చూసుకుంటే సంక్షేమం ఎక్కడ పెద్ద చెప్పుకోదగ్గ స్థాయిలో కనబడదు. సంక్షేమ పథకాలున్నా అవి దయనీయస్థితిలో నత్తనడకన అమల్లో ఉన్నాయి. ఉదాహరణకి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో దివ్యాంగుల, వితంతు మహిళల, సీనియర్ సిటిజన్ల ఆసరా పెన్షన్లు ఇప్పటికీ రూపాయిలు వెయ్యి దాటకుండా ఉన్నాయి. ఇదే కాకుండా ఇంకా అనేక, సంక్షేమ పథక రంగాల్లో బిజెపి పార్టీ దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే వెనుకంచిలోఉంది. అయితే ఇప్పుడున్న పార్టీలు ఏమైనా గొప్పగా చేస్తున్నాయా? అంటే వేరే దేశాలతో పోల్చినప్పుడు గొప్పగా చేయలేకపోయి ఉండొచ్చుకానీ ప్రస్తుత దేశంలో ఉన్నఇతర రాష్ట్రాలదౌర్భాగ్య పరిస్థితి కంటే ఇక్కడున్న ప్రాంతీయ పార్టీ కొద్దోగొప్పో సంక్షేమానికి ప్రధానప్రాధాన్యత ఇస్తుంది. అనేది గ్రహించవలసిన అవసరం కూడా ఉంది. అంతేకాకుండా ఇక్కడ అధికారంలో ఉన్నపార్టీ కూడా తమ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రాష్ట్ర సాధన కోసం అనేక వర్గాల ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తించవలసిన అవసరం ఉంది. ●



## మంత్రి ధర్మాన ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి

జగదాంబ, మే 21, ప్రభాతవార్త

మంత్రి ధర్మాన ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## దేశానికి ఆదర్శంగా వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

### ఎంపి విజయసాయిరెడ్డి

జగదాంబ, మే 21, ప్రభాతవార్త



గడిచిన నాలుగేళ్ళలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలుచేసి గ్రామీణుల ముంగిటకే వైద్య సేవలు అందించారని అన్నారు. ప్రభుత్వం ఆసుపత్రుల్లో నియమించి ప్రజలకు నిరంతరం సేవలదించే విధంగాచేసారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆసుపత్రుల్లో 48 వేలకు పోస్టులు భర్తీచేసారని అన్నారు. 16 వేల కోట్లతో వైద్యసదుపాయాలు కల్పించి, 17 వైద్యకళాశాలలు ఏర్పాటు చేసి జగన్ ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని అన్నారు.

**హజ్ యాత్రికులకు ప్రభుత్వ సహకారం**

హజ్ యాత్రకు వెళ్ళే ముస్లిం సోదరులకు జగన్ ప్రభుత్వం అండగా నిలిచిందని విజయసాయిరెడ్డి అన్నారు. హజ్‌యాత్రికులపై అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తున్నందుకు ముస్లిం నాయకులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారని అన్నారు. హజ్‌యాత్రికులకు రూ.14.51 కోట్లు ఆర్థిక సాయం అందిస్తున్నట్టు తెలిపారు. కర్నూలు ఉర్దూ యూనివర్శిటీలో రూ.51.40 కోట్లతో మౌలిక వసతుల అభవృద్ధి చేయనున్నట్టు తెలిపారు. అలాగే గుంటూరులో ఉర్దూ యూనివర్శిటి శాఖ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే 175 మదర్సాల్లో టీచర్ల నియామకం చేస్తున్నట్టు తెలిపారు.

**లక్ష కోట్లు దాటిన డిఫెన్స్ ఉత్పత్తులు**

ఇండియాలో రక్షణ రంగ సంబంధిత ఉత్పత్తి లక్ష కోట్లు దాటిందని, చరిత్రలో మొదటిసారి ఈ ఘనత సాధించామని విజయసాయిరెడ్డి అన్నారు. 2022-23లో డిఫెన్స్ ఉత్పత్తులు 1.07లక్షల కోట్లకు చేరుకోనుందన్నారు. 2021-22లో 95000 కోట్ల ఉత్పత్తి కంటే ఇది 12 శాతం అదనం అని అన్నారు.

**దేశంలో తగ్గిన టెర్రరిస్టు దాడులు**

మే 22 మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా టెర్రరిసుట వ్యతిరేక దినం పాటిస్తున్న తరుణంలో దేశంలో టెర్రిరిస్టు దాడులు గణనీయంగా తగ్గిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ గొప్పతనం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు దక్కుతుందని ఆయన అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది

### తీరప్రాంత పరిశుభ్రత నిరంతరం కొనసాగాలి - మెగా బీచ్ క్లీన్ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్





విశాఖపట్నం, మే 21 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని, ముఖ్యంగా సముద్ర తీర ప్రాంత పరిశుభ్రత నిరంతరం కొనసాగాలని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. జి 20 కార్యక్రమాలలో భాగంగా దేశవ్యాప్తంగా కాలుష్య నివారణ మండలి నేతృత్వంలో సముద్రతీర ప్రాంత స్వచ్ఛత -మెగా బీచ్ క్లీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక ఆర్కే బీచ్ పరిశుభ్రత కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, కలెక్టర్ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ శ్రీధర్ వివిధ సంస్థల ప్రతినిధులు, పర్యావరణ వేత్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖ సముద్ర తీరంలో నాలుగు పాయింట్లలో సుమారు 2500 మంది పర్యావరణ కార్యకర్తలు, అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొని సముద్ర తీరంలోని వ్యర్థాలను సేకరించారని చెప్పారు. కొద్ది నెలల కిందట విశాఖ సముద్రతీరం నుంచి 75 టన్నుల వ్యర్థాలను సేకరించి పార్లే ఫర్ ద ఓషన్ సంస్థకు అప్పగించగా ఆ వ్యర్థాలను చెప్పుల తయారీకి ఉపయోగించారని ఆయన తెలియజేశారు. భూమి మీద జీవరాశికి కావలసిన ఆక్సిజన్‌లో 70 శాతం ఆక్సిజన్ సముద్రంలోని మొక్కల నుంచి వస్తోంది అంటే సముద్రానికి ఉన్న ప్రాధాన్యత ఏమేరకు ఉందో గమనించాలని మంత్రి అమర్నాథ్ అన్నారు. సముద్ర తీర పరిరక్షణ బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రజలకు కూడా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ తీరాన్ని సుందరీకరిండానికి చర్యలు తీసుకుంటున్నారని. విశాఖలో జరిగిన జి20 సదస్సును పురస్కరించుకుని మూడు, నాలుగు బీచ్‌లను ఆధునీకరించామని ఆయన తెలియజేశారు. అనంతరం అధికారులు సిబ్బందితో కలిసి మంత్రి అమర్నాథ్ తీరంలోని చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఏపీ పొల్యూషన్ బోర్డ్ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీచ్‌లో ఏర్పాటు చేసిన సైకత



శిల్పాలను, స్టాల్స్‌ను మంత్రి అమర్నాథ్, అధికారులు పరిశీలించారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని నిర్వాహకులు కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు.

## డిప్లొమా ఇంజనీరింగ్ కోర్సుల పరీక్షలు విజయవంతం



జగదాంబ, మే 21, ప్రభాతవార్త

ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్ విశాఖపట్నం ఎం/ఒ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2 డిప్లొమా ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా 1.అడ్వాన్స్ డిప్లొమా ఇన్ డై అండ్ మౌల్డ్ మేకింగ్ అండ్ 2.అడ్వాన్స్ డిప్లొమా ఇన్ మెకానిక్ అండ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్ ఫర్ అడ్మిషన్ ఈ కోర్సులను ఆంధ్రా యూనివర్శిటీ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఇ సెట్-23ని ఈనెల 21వ తేదీన నాలుగు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించింది. దీనిలో భాగంగా ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్-125, 2.ఆంధ్రా యూనివర్శిటి- 64, అనకాపల్లి-93, విజయవాడ -13, మొత్తం 328 మంది విద్యార్థులు ఎంఎస్ఎంఇ సెట్‌కి రిజిస్ట్రేషన్ చేసుకోగా, వారిలో 297 మంది అన్ని కేంద్రాల్లో హాజరయ్యారు. ఇవి అత్యంత డిమాండ్ కల్గిన కోర్సులు, వెంటనే ఉద్యోగావకాశం ఉన్న కోర్సులు. ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్ ఒకే ఒక్క సెంటర్ ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. ఇది గవర్నమెంట్‌ఆఫ్ ఇండియా ప్రీమియం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సీగా ఎపిలో స్థాపించబడింది. ఈ పరీక్షలను ఆంధ్రా యూనివర్శిటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.



## అమెరికన్ యూనివర్శిటీలతో కలిసి అంతర్జాతీయ సహకార మాస్టర్స్ ప్రోగ్రామ్‌లు ప్రారంభించిన ఆంధ్రా యూనివర్శిటీ

జగదాంబ, మే 21, ప్రభాతవార్త



ఆంధ్రా యూనివర్శిటి అమెరికన్ యూని వర్శిటీలతో కలిసి రెండు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సహకార మాస్టర్స్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించింది. దీనికి సంబంధించిన వివరాలను వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడిప్రసాదరెడ్డి తెలిపారు. స్రాంటన్ యూనివర్శిటీలో రెండేళ్ళ ఎంఎస్ బిజినెస్ అనలిటిక్స్‌ను ఆంధ్రా యూనివర్శిటీలో ఆన్‌లైన్‌లో ఏడాది, యుఎస్‌ఎలో ద్వితీయ సంవత్సరం చదివే సరికొత్త కార్యక్రమం అన్నారు. ఎంఎస్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌ను మిస్సౌరి స్టేట్ యూనివర్శిటితో సంయుక్తంగా అందిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులు ఆంధ్రా యూనివర్శిటీలో ఆన్‌లైన్‌లో మొదటి సంవత్సరం, యుఎస్‌ఎలో రెండో సంవత్సరం చదువుతారు. రెండు స్టెమ్ కోర్సులు మరిన్ని వివరాలకోసం ప్రొఫెసర్ ఇఎన్ ధనుంజయరావు, డీన్, ఇంటర్నేషనల్ అఫైర్స్ కార్యాలయం వ్యక్తిగతంగా లేదా ఎట్‌దిరేటాఫ్ వాట్సాప్ 9440191968ను సంప్రదించవచ్చని తెలిపారు.

## హెటిరో దత్తతు... కోటి రూపాయలతో అభివృద్ధి

### రూపురేఖలు మారనున్న నక్కపల్లి ప్రభుత్వాసుపత్రి




7లో




## చింతూరు మండలం బొడ్రాయిగూడెంలో ఘోర అగ్నిప్రమాదం

### - రూ. 14 లక్షల నగదుతో సహా 50 లక్షల ఆస్తి నష్టం
### - కాలిబూడిదైన ఏడు గృహాలు

చింతూరు మే 21 ప్రభాతవార్త

చింతూరు మండలం బొడ్రాయిగూడెం అనే గ్రామములో ఆదివారం మధ్యాహ్నాం ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మిడియం భద్రమ్మ, మిడియం సారయ్య, పులి కన్నయ్య,పులి బ్రమ్మయ్యలకు మొత్తం ఏడు గృహాలు అగ్నికి ఆహుతి అవ్వగా భాధిత కుటుంబాలు కట్టుబట్టతో మిగిలారు. బాధితుల కథనం మేరకు కొందరు బందువుల వివాహ కార్యక్రమానికి హాజరవ్వగా మరికొందరు ఎండవేడికి తట్టుకోలేక దూరంగా ఉన్న చెట్ల క్రింద ఉన్నారు. ఈ క్రమంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించి ఉంటాయని అనుమానిస్తున్నారు. మిట్టమిధ్యాహ్నాం ఎండకావటం, ఎవరు అందుబాటులో లేకపోవటంతో గృహాలతో పాటు ట్రాక్టర్ సమాన్లు, ధాన్యం నురిపిడి యంత్రం ఆటో,రూ. 14 లక్షల నగదు, బంగారం, గృహోపకరణాలు, ధాన్యం, మొత్తం కాలిబూడిద అయ్యాయి. దాంతో భాధితులు సర్వం కోల్పోయారు.

**బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన పోలీసులు:**

అగ్ని ప్రమాద వార్త తెలుసుకున్న చింతూరు ఎయస్పీ రాహుల్ మీనా సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును మిగతా 7లో



## అమర్నాథ్ నీది చంద్రబాబునాయుడిని విమర్శించే స్థాయికాదు

### టిడిపి ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్



జగదాంబ, మే 21, ప్రభాతవార్త

అమర్నాథ్ నోరు అదుపులో పెట్టుకో, నీది మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని విమర్శించే స్థాయి కాదని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాసర్లప్రసాద్ మాట్లాడుతూ జిల్లాకు ఇటీవల వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటనపై అవాకులు, చవాకులు పేలిన జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ నోరు అదుపులో పెట్టుకోవాలి అని హెచ్చరించారు. పక్క రా ష్ట్ర ఐటి మంత్రి కేటిఆర్ తాను చేస్తున్న అభివృద్ధిచేస్తే ఈ రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ ఏం చేశాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గుడివాడ కుటుంబాన్ని రోడ్‌మీద వదిలేస్తే చంద్రబాబు ఆదరించి టిక్కెట్ ఇచ్చిన విషయం మర్చిపోయారా అని అన్నారు. చంద్రబాబుకు ఎక్స్ ్పరిడేట్ వచ్చిందని తీవ్ర వ్యాఖ్య చేసిన నీకు నాయకత్వ లక్షణాలు లేవని అన్నారు. టిడ్కో ఇల్లు ఇచ్చింది చంద్రబాబు అని తెల్సుకో అని అన్నారు. 48 గజాల్లో ఇల్లు అవుతుందా అని ప్రశ్నించారు. వాగులు, వంకలు మిగతా 7లో

## పాడేరులో గంట పాటు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

పాడేరు, మే 21,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరులో ఆదివారం మధ్నాహ్నం ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు కురిసన భారీ వర్షంతో పాడేరు పట్టణంఅంతా చల్లబడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ విపరీతంగా వేడి గాలులతో కూడిన ఎండ కాసింది.అయితే ఒక్క సారిగా వాతావరణం మారి ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.వర్షం పడుతున్న సేపు ఈదురుగాలులు వీస్తూ వర్షం కురుస్తూ ఉండటంతో పాటు పలుచోట్ల పిడిగులు పడ్డాయి.భారీ వర్షంతో ప్రజలు వాతావరణం చల్లబడటంతో ఉపసమనం పొందారు.



## గూటూరును పరామర్శించిన చిక్కాల, దగ్గుపల్లి

పాయకరావుపేట, మే 21 ప్రభాతవార్త



విశాఖ అనకాపల్లిజిల్లాల వ్యవసాయసలహామండలి అధ్యక్షులు చిక్కాలరామారావు, అనకాపల్లిజిల్లా పబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబాలు ఆదివారం మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ గూటూరుశ్రీనివాస్‌ను పరామర్శించారు. గూటూరుశ్రీనివాస్ ఇటీవల హార్టు ప్రాబ్లం వచ్చి చికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో శ్రీనివాస్ ఇంటికి వచ్చి చిక్కాలరామారావు, సాయిబాబాలు పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా అనారోగ్యానికిగురైన ఈదటం వైసిపినాయకులు పడాలగోవిందును కూడా వీరు పరామర్శించారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీకి నేతల నివాళులు

పాయకరావుపేట, మే 21 ప్రభాతవార్త



మాజీప్రధాని స్వర్గీయరాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సంధర్భంగా స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్‌పార్టీనాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా రాజీవ్‌గాంధీ దేశప్రజలకోసం ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తుచేయడమే కాకుండా ఆయన బడుగు బలహీనవర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేషన్ కమిటీసభ్యులు మోర్తసింహాచలం, పట్టణకాంగ్రెస్‌పార్టీఅధ్యక్షులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ పుట్టినరోజు పురస్కరించుకుని కేక్‌కటింగ్

పాయకరావుపేట, మే 21 ప్రభాతవార్త



జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు పురస్కరించుకుని స్థానిక లక్ష్మీదియేటర్ ఆవరణలో అభిమానులు జూన్‌యర్ ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్‌కటింగ్ నిర్వహించారు. టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు కేక్‌కట్‌చేసి జూనియర్ ఎన్టీఆర్‌కు జన్మదినశుభాకాంక్షలు తెలియచేసారు. ఈసంధర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి ఫ్యామిలిలో ఒక ప్రత్యేకస్థానం సంపాదించుకున్న వ్యక్తిఅని ఆయన సినిమాలు ఇటీవల కాలంలో సూఫర్‌హిట్ కావడంతో అభిమానుల్లో ఆయనపట్ల అభిమానం పెరిగిందన్నారు. నందమూరి ఫ్యాన్సు గౌరవఅధ్యక్షులు చింతకాయలరాంబాబు, అరట్లకోటశ్రీను మాట్లాడుతూ సినీరంగంలో మంచిస్టార్ ఇమేజ్ సంపాదించుకున్న జూనియర్ ఎన్టీఆర్ అంటే ఆయన అభిమానులకు ఎనలేని ఇష్టమని అన్నారు. భవిష్యత్‌లో కూడా ఆయన ట్రిబుల్ ఆర్ లాంటి మరిన్ని హిట్ చిత్రాలు తీసి ప్రజల మన్ననలను పొందాలని ఆక్షాంక్షించారు.

## నక్కపల్లిలో రాజీవ్‌గాంధీకి వర్ధంతి వేడుకలు

నక్కపల్లి, మే 21 ప్రభాతవార్త



మాజీప్రధానిదివంగత నేత రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని నక్కపల్లిలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ఆదివారం నిర్వహించారు. నక్కపల్లిలో కాంగ్రెస్‌పార్టీ మాజీజిల్లాఅధికారప్రతినిది మేడేటిశంకర్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ మహోన్నతవ్యక్తి ఈదేశానికే ఆదర్శమని ఆయన ఆశయాలను సాధించే విషయంలో ప్రతిఒక్క కార్యకర్త కష్టపడి 2024లో దేశంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగిరేటట్లు కృషిచేయాలని అప్పుడే ఆయన ఆత్మకు శాంతిచేకూరుతుందని ఆశయాలను నెరవేర్చిన వారమవుతామని మేడేటి పిలుపుఇచ్చారు. ఈవర్ధంతి కార్యక్రమంలో బత్తులరఘు, నీలిఆశోక్, గంగిశెట్టిగణేష్, ముద్దానాగేశ్వరరావు, దేశెట్టినాగేశ్వరరావు, దేశెట్టిపాము, బర్రెలంకి సత్తిబాబు, చిన్న దూది నాగేశ్వరరావు రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించి మౌనం పాటించారు.

## పాస్టర్ కిరణ్‌కుమార్ కుటుంబానికి ఆర్ధికసహాయం

నక్కపల్లి, మే 21 ప్రభాతవార్త



మండలపాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నక్కపల్లికి చెందిన పాస్టర్‌కిరణ్‌కుమార్ కుటుంబానికి ఆర్ధికసహాయాన్ని అందచేసారు. ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రగాయాలై విశాఖకెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న పాస్టర్ కిరణ్‌కుమార్ భార్య భారతి కుమార్తెలను ఫాస్టర్‌ఫెలోషిప్ సభ్యులు శనివారం పరామర్శించారు. ఈమేరకు ఫెలోషిప్ గౌరవఅధ్యక్షులు జాన్‌డేవిడ్ అధ్యక్షప్రధానకార్యదర్శులు మాసారాజు, ఆర్‌రాజు, కోశాధికారి ఇస్సాకు, శాంత్‌రాజు, ఐజాక్‌లు కలిసి సంఘంనుంచి 50వేలరుపాయలు నగదును అందచేసారు. ఇదిలా ఉండగా పాయకరావుపేట ఫెలోషిఫ్‌నుంచి 17వేల రుపాయలను కుటుంబానికి అందచేసారు. గాయపడి చికిత్స పొందుతున్న కిరణ్‌కుమార్‌కు మండల ఫెలోషిప్ అండగా ఉంటారని జాన్‌డేవిడ్ ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

## 30 గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం : జెఇ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల గడుఒకుర్తి, మారేడుబాక, చికిలింత, వంచంగి, అమీనాబాద్, వాతంగి పంచాయతీలో గల 30 గిరిజన గ్రామాల్లో 100 విద్యుత్ స్థంబాలను నూతనంగా ఏర్పాటు చేసామని రాజవొమ్మంగి జెఇ సురేష్‌కుమార్ తెలిపారు. 9 విద్యుత్ 16 కె.వి. ట్రాన్స్‌పార్మర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు వట్టిగడ్డ, దూసరపాము, దుర్గానగర్, బలిజిపాడు, చికిలింత గ్రామాల్లో 16 కె.వి. కెపాసిటీ గల ట్రాన్స్‌పార్మర్లు, రాజవొమ్మంగిలో 63 కె.వి.కెపాసిటీ గల ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మండలంలో గల అన్ని గ్రామాలు కలిపి 283 విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు ఉన్నాయన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం తమ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, సచివాలయ లైన్‌మెన్లు కూడా వెంటనే స్పందించి పనిచేస్తున్నట్లు సురేష్‌కుమార్ వివరించారు.

## భారతదేశానికి దిశదశ నిర్దేశించింది అంబేద్కర్

ఎలమంచిలి, మే 21 ప్రభాతవార్త



స్వతంత్రం వచ్చాక భారతదేశానికి నిర్దేశించేందుకు భారతరాజ్యాంగాన్ని రచించి సన్మార్గంలో నడిపించిన మహానీయుడు అంభేద్కర్‌అని ఎంపిపి బోదెపుగోవింద్ అన్నారు. ఆదివారం ఎలమంచిలి మున్సిఫాలిటీ పరధిలోగల కట్టుపాలెం ఎస్సీకోలనీలో అంభేద్కర్‌విగ్రహావిష్కరణ జరిగింది. అనంతరం ఎంపిపిగోవింద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలవారి అభ్యున్నతికి రాజ్యాంగంలో ప్రత్యేకసూత్రాలను పొందుపరచి వారి మనుగడకు త్రోవచూపించిన మహోన్నతవ్యక్తి అంభేద్కర్ అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు బోద్దపు ఎర్రయ్యదొర, ఎలమంచిలిమున్సిఫాలిటీ కన్వీనర్ కర్రిశివ, మండలపార్టీఅధ్యక్షులు కొల్లిత్రినాద్, కౌన్సిలర్ పండూరిహరినాద్, వైసిపినాయకులు పిల్లఅయ్యలనాయుడు, గోవిందు, విగ్రహదాత ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, నాసాడైరెక్టర్ సోనీ, అమ్మాజీ, దళితసంఘంఅద్యక్షులు గొంపనఅప్పారావు, రావాడరాము దళితసంఘం పెద్దలు పాల్గొన్నారు.

## 2023 హాకీ సమ్మర్ క్యాంపు

ఎలమంచిలి, మే 21 ప్రభాతవార్త



ఎలమంచిలి ప్రభుత్వకళాశాల క్రీడామైదానంలో ఎలమంచిలిలో 2023 హాకీసమ్మర్‌కోచింగ్ క్యాంపు ఎలమంచిలి హాకీఆసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వజూనియర్‌కాలేజీక్రీడామైదానంలో ఆదివారం ప్రారంభించారు. ఈసమ్మర్‌క్యాంపుకు ఎలమంచిలి ప్రభుత్వజూనియర్‌కాలేజీలో చదివిన 1980వ సంవత్సరం 10వతరగతి బ్యాచ్ సుమారు 50వేలరుపాయలు విలువచేసే హాకీ మెటీరియల్‌ను వితరణ చేసారని స్థానిక అసోసియేషన్ తెలిపింది. ఈసందర్భంగా స్థానిక డిగ్రీకాలేజీ ప్రిన్సిఫాల్ చంద్రశేఖర్ పిడి పోతురెడ్డి దాతలు సన్యాశిరాజు, ఆలీ, సుంకరకొండ, నూకరాజు, భద్రరావు, ప్రెసిడెంటు జివిరెడ్డి పాల్గొన్నారు. ఎలమంచిలి హాకీకి 120 సంవత్సరాల చరిత్రను నేటితరం నిలిపి మరింత అభివృద్దిని సాధించి ఎలమంచిలి హాకీకి పేరు తేవాలని ఆశీస్సులు అందచేసారు. ఈక్యాంపు వచ్చే జూన్‌నెల పాఠశాల తెరచేవరకూ ఉంటుందని సెక్రటరీ నరేష్ తెలియచేసారు.

## దుబాయ్‌లో జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి

### వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న అనిత

పాయకరావుపేటరూరల్, మే 21 ప్రభాతవార్త



పాయకరావుపేట మాజీఎమ్మెల్యే, టిడివి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకాహ్వానితులుగా దుబాయ్ వెళ్ళిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో అక్కడ జరిగిన ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను కొనియాడారు.



## అవినీతికి చోటులేదు.. అక్రమాలకు తావులేదు..

### మారుమూల గ్రామాలు అభివృద్ధిరుచి చూబాలి-గిరిజన గిరిజన పక్షపాతి సిఎంజగన్

### మారుమూల యు.చీడిపాలెం 'గడపగడప'లో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

కొయ్యూరు, మే 21, ప్రభాతవార్త



అవినీతికి చోటులేకుండా, అక్రమాలకు తావులేకుండా, ఎటువంటి పక్షపాతంలేకుండా పాలనసాగించే వైసిపిప్రభుత్వంతోనే గిరిజన ఆర్ధికస్తితిగతులు మార్పు సాధ్యమని, సిఎంజగన్ గిరిజనపక్షపాతి అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. మండలంలోని మారుమూల యు.చీడిపాలెం సచివాలయం పరిధిలోని సంగంవలస, నక్కలమెట్ట, గంగవరం, యు.చీడిపాలెం గ్రామాల్లో ఈ శనివారం నిర్వహించిన 'గడపగడపకు మనప్రభుత్వం' కార్యక్రమంలో ఆమె స్థానిక సర్పంచ్ దడాలరమేష్, ఎంపిటిసి మాధవరావు, ఎంపిపి బడుగురమేష్‌బాబు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రీమెలగంగాధర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె ఈ గ్రామాల్లోని గడపగడపకూవెళ్లి ప్రభుత్వసంక్షేమపధకాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను అడిగితెలుసుకున్నారు. అర్హత ఉండికూడా ఇంకా ప్రభుత్వపధకాలు అందనివారి వివరాలను సేకరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-ప్రస్తుతం వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపధకాలవల్ల ప్రతికుటుంబం ఆర్ధికాభివృద్ధి సాధిస్తుందని అన్నారు. గతంలో ప్రతీపధకం అమలులో టిడిపినేతలు అవినీతికి పాల్పడేఅవకాశముండేదని, కానినేడు వాలంటీర్ వ్యవస్థవల్ల సంక్షేమపధకాలన్నీ ఎటువంటి కోతలేకుండా నేరుగా లబ్ధిదారుడికి అందుతున్నాయని ఇది జగనన్న విప్లవమని అభివర్ణించారు. విద్యావిధానంలో విప్లవం తీసుకొచ్చి ప్రతిపేదవాడికి కార్పోరేట్‌స్థాయి విద్యను అందిస్తున్న ఘనత సిఎంజగన్‌దేనన్నారు. జగనన్న సంక్షేమ,అభివృద్ధిపాలను చవిచూస్తున్న ప్రజలు మరలా జగన్‌నే ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని ప్రతినబూనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ సంధర్భంగా గ్రామాల్లో ప్రజలు విన్నవించిన సమస్యలను విన్నఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, వాటి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఎంపిటిసి సద్దామల్లేశ్వరి, సీనియర్‌నేత సావిత్రి, గురుమూర్తి, సొన్ను,శేఖర్, అంతిరెడ్డిశ్రీనివాస్, కె.వెంకటరావు, కె.కృష్ణంరాజు, పలువురు మండలస్థాయిఅధికారులు, గ్రామసచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## సోషల్ ఆడిట్‌పై ప్రత్యేక సమీక్ష

నక్కపల్లి, మే 21 ప్రభాతవార్త



మండలంలోని ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఉపాధిహామీ పనులకు సంభందించిన 13, 14 రౌండ్సు సామాజిక తనిఖీల్లో వచ్చిన అభియోగాలపై సామాజిక తనిఖీపరిశీలనాధికారి చిన్నయ్యదొర ప్రత్యేక సమావేశంలో సమీక్ష జరిపారు. ఎండీఓ దెందుకూరి సీతారామరాజు అధ్యక్షతన ఎపివో ఈశ్వరరావు ఇచ్చిన నివేదిక మేరకు ప్రత్యేకమైన రీతిలో వచ్చిన అభియోగాలపై ఆయాగ్రామాలవారీగా విఆర్పీలు ఒక్కొక్కరితో చర్చించారు. ఇసి, కంప్యూటర్ సిబ్బంది ఉన్నారు.

## ప్రత్యేకాధికారి ఆకస్మిక తనిఖీ

నక్కపల్లి, మే 21 ప్రభాతవార్త


Special officer visit at community health centre in nakkapalli

మండలంలోని పలుఅభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై అమలవుతున్న పరిస్థితులు, ప్రభుత్వకార్యాలయం పని విధానాలపై మండలపరిషత్ ప్రత్యేకాధికారి దయామణి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎండీ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో నక్కపల్లి హౌసింగ్ లేఅవుట్లను శెట్టిబలిజపేటలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. జగనన్న లేఅవుట్లు వేగవంతంగా గృహనిర్మాణాలు జరగాలని ఎఇరాజుకు ఆదేశించారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈమేరకు ఇబిసి సెంటర్‌లో జరుగుతున్న నాడునేడు పనులను పరిశీలించారు. ముందుగా నక్కపల్లి 50పడకల ఆసుపత్రిలో తనిఖీచేసి అమలవుతున్న వైద్యసేవలపై ఆరాతీసారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలని మందులకొరత లేకుండా చూడాలని వైద్యాధికారి జనార్ధన్‌కు ఆదేశించారు. ప్రతిరోజూ ఆసుపత్రికి వచ్చే రోగుల పరిస్థితులను తెలియచేసారు. అనంతరం చెత్తనుంచి సంపదతయారుచేసే కేంద్రాన్ని శిక్షణా కేంద్రాన్ని క్షుణ్ణ ంగా పరిశీలించి ఎండీఓ ఇవోఆర్‌డి వెంకటనారాయణ, ఇవో రాజశేఖర్ ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజు, టెక్నికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్‌లను అభినందించారు. వైద్యసిబ్బంది, హెడ్‌నర్సు వరలక్ష్మి ఉన్నారు.

## జగనన్నకు చెపుదాం

నక్కపల్లి, మే 21 ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన ముఖ్యమంత్రి జగనన్నకు చెపుదాం అనేకార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ నీరజ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి దయామణి హాజరయ్యారు. ఆమెతో పాటు ఎండీఓ దెందుకూరిసీతారామరాజు ఇవోపిఆర్‌డి వెంకటనారాయణ, సర్వేయర్ మూర్తి,హెచ్‌సి వెంకట్రావులో పాటు ఆర్‌ఐ శివ అందుబాటులో ఉండి సమీక్ష నిర్వహించారు వచ్చిన పిర్యాదులు ఏసమస్యపైన అనేది ఏప్రాంతాలనుంచి వచ్చాయనేది చర్చించారు. ఏఒక్కసమస్య పెండింగ్‌లో ఉండటానికి వీలులేదని స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్ ప్రత్యేకాధికారి దయామణి ఆదేశించారు.

## ఉత్తమ వాలంటీర్‌లకు సత్కారాలు

నక్కపల్లి, మే 21 ప్రభాతవార్త

ఈనెల 22, 23,24 తేదీలలో నక్కపల్లి, వేంపాడు, గొడ్డిచెర్ల సొసైటీల పరిధిలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు చేతులమీదుగా 392మంది వాలంటీర్లకు సేవామిత్ర, 5గురుకు సేవారత్న, ఒక్కరికి సేవావజ్ర ఇచ్చి సత్కరించనున్నట్లు ఎండీఓ దెందుకూరిసీతారామరాజు తెలిపారు. జిల్లాపరిషత్ హైస్కూల్లో జరిగే ఈకార్యక్రమంలో ఎంపిపి, జెడ్‌పిటిసి ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహసారదులు, సచివాలయకన్వీనర్‌లు మండలపరిషత్ ఉపాధ్యక్షులు పాల్గొనన్నుట్లు తెలిపారు.

## పాడేరు శాఖా గ్రంథాలయంలో పఠనాశక్తి

### పెంపొందించేలా పుస్తక పఠనం, నృత్యప్రదర్శనలు,పాడేరు శాఖా గ్రంధాలయాధికారిణి సత్యవతి

పాడేరు, మే 21,ప్రభాతవార్త



వేసవి సెలవుల్లో విద్యార్థుల సమయం వృధా కాకుండా వారిలో పఠనాశక్తిని పెంపొందించేందుకు గ్రంధాలయాల్లో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు తరగతులను,నృత్య ప్రదర్శనా శిక్షణా తరగతులను ఇస్తున్నట్టు పాడేరు గ్రంధాలయాధికారిణి ఎం.సత్యవతి పేర్కొన్నారు.వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా పుస్తక పఠనంతో పాటు నృత్య ప్రదర్శనలు చేస్తూ వేసవి సెలవులను పాడేరు గ్రంధాలయంలో విద్యార్థులు ఎంతో ఉత్సహంగా గడుపుతున్నారని గ్రంధాయాధికారిణి సత్యవతి తెలిపారు.విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు,సైన్సు ఆకట్టుకునే విధంగా ఈ శిక్షణా సమయంలో నేర్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.వేసవి సెలవల్లో విద్యార్థులు ఉత్సహంగా గ్రంధాలయంలో గడిపేవిధంగా అన్ని ఏర్పాట్లు చేసామని ఈ వేసవి సెలవులను విద్యార్థులు,పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని గ్రాంధాలయాధికారిణి ఎం,సత్యవతి పిలుపు నిచ్చిరు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయం సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు జిల్లా ఆస్పత్రిలో పేరుకుపోయిన చెత్త

### పారిశుద్ధ్యం లోపంతో ఇబ్బందులు పడుతున్న రోగులు, మూడవరోజుకు చేరిన కార్మికుల సమ్మె

### సమ్మె విరమింపచేయడానికి కృషి చేయాలి



పాడేరు,మే 21,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు పెంచాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు విదానం రద్దు చేసి వైద్య విధానపరిషత్ ద్వారా జీతాలు చెల్లించాలని తదితర తొమ్మిది సమస్యలపై గత మూడు రోజులుగా విధులు బహిష్కరించి ఆస్పత్రి పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో ఎక్కడిపడితే అక్కడే చెత్త పేరుకుపోయింది. ఆస్పత్రిలో ఉన్న రోగులకు బందువులు, అలాగే ఆస్పత్రి సిబ్బంది ఇచ్చే వాటర్ బాటిల్స్, పేపర్ ప్లేట్లు,డిస్పోజబుల్ సిరంజలు, ప్లాస్టిక్ సెలైన్ బాటిల్స్ ఆస్పత్రికి చెందిన వ్యర్థాలతో పేరుకుపోయి ఆస్పత్రి లోపట అపారిశుభ్రంగా దర్శినం ఇస్తున్నాయి. అంతేకాకుండా వార్డుల్లోకి దుర్గంధంవెదజల్లుతుంది. దీంతో ఆస్పత్రిలో ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఇంకొన్ని రోజుల పాటు సమ్మెలో పాల్గొంటే జిల్లా ఆస్పత్రి అంతా గుర్గంధం వెదజల్లుతూ రోగులకు ప్రాణసంకటంగా మారనుంది. అలాగే ఆస్పత్రిలో ఉన్న వార్డుల్లో సైతం పారిశుద్ధ్యం లోపించి ఉండటంతో రోగులు ఇబ్బందులు గురౌతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వేతనాలు పెంచుతూ సమ్మెను విరమింపజేయాలని లేదంటే రోగాలను నయం చేసుకోవడానికి వచ్చే రోగులకు మరికొన్ని వ్యాధులకు గురికానున్నారని తక్షణమే అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.సుందరరావు డిమాండ్ చేసారు.



## 28న ఆదివాసీ వికాస్ పరిషత్

### హుకుంపేట మండల నూతన కార్యవర్గం ఎన్నిక

పాడేరు, మే 21,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ అల్లూరి జిల్లా హుకుంపేట మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికలు ఈనెల 28వ తేదీన నిర్వహించనున్నామని నూతన కార్యవర్గం ఎన్నికల బాధ్యలు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుర్ల సావిత్రికి అప్పగిస్తూ తీర్మాణించినట్టు ఆదివాసీ వికాస్ పరిషత్ అల్లూరి జిల్లా అధ్యక్షులు బూడిదె చిట్టిబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు సూచనలు మేరకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు.ఈ ఎన్నికల రోజు హుకుంపేట మండలం పరిధిలో ఉన్న ప్రతీ పంచాయితీ నుండి ఇద్దరు సభ్యులు తక్కువ కాకుండా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు ప్రాతినిధ్యతం కల్పించాలని 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని బూడెది చిట్టిబాబు తెలిపారు.కావునా మండలంలో ఉన్న ఆదివాసీ ప్రజలంతా విధిగా హాజరైనూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో తాత్కాలిక అధ్యక్షుడు కంబిడి రాంబాబు,ప్రధానకార్యదర్శి బొడ్డ నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యంజలి దినం

### కొవ్వొత్తులతో మానవహారం

పాడేరు, మే 21,ప్రభాతవార్త




అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యంజలి దినం పురష్కరించుకుని ప్రతీ సంవత్సరం మేనెల మూడవ ఆదివారం ఈ కార్యక్రమాన్ని 115 దేశాల్లో సుమారు 1200 కమ్యూనిటీ సంస్థల దా ్వరా 1983 సంవత్సరం నుంచి నిర్వహిస్తున్నట్టు అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ భాషా పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యంజలి దినం సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు కేం ద్రంలో ఉన్న అంబేద్కర్ జంక్షన్ వద్ద ఆదివారం సాయంత్రం జిల్లాఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ భాషా,జిల్లా లెప్రసీ ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ తమర్బ విశ్వేశ ్వరనాయుడు, జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు పి.శాంతారావు,జిల్లా గణాంక అధికారి కైలాష్‌రావు,సూపరిండెంటెండెంట్ చంద్రమౌళీ, ఎయిడ్స్ నియం త్రణ ప్రతినిధి రామకృష్ణ,శెట్టి నాగరాజు, ఎలిషారావు, లక్ష్మణ్,పడాల్, ఓంశాంతి ప్రతినిధులు,వైద్యులు,వైద్య ఆరోగ్య వాఖ సిబ్బంది,ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారికి సంఘీబావం తెలుపుతూ అంబేద్కర్ జంక్షన్ వద్ద కొవ్వొత్తులతో మానవహారం నిర్వహించారు.

## అమ్మవారిని దర్శనానికి బారులు తీరిన భక్తులు

### అమ్మవారిని దర్శించుకున్న ఎఆర్ అదనపు ఎస్పీ సత్యరాజు

పాడేరు,మే 21,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచే బారులు తీరారు.అమ్మవారిని భక్తులు దర్శించుకుని మ్రొక్కులను తీర్చుకున్నారు.అమ్మవారి దర్శనానికి వివిద ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో అమ్మవారి ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో కిటికిటలాడింది.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ భక్తులు అమ్మవారి దర్శనానికి రావడంతో భక్తులకు ప్రసాదాని ్న ఆలయ కమిటీ అందజేసింది.ఇదిలా ఉండగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఎఆర్ ఎడిషనల్ ఎస్పీ వి.సత్యరాజు కుటుంబసమేత ంగా రావడంతో ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను ఆలయ కమిటీ అందజేసింది.అలాగే ఆలయ కమిటీ అదనపు ఎస్పీ సత్యరాజు దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



# హెటిరో దత్తతు... కోటి రూపాయలతో అభివృద్ధి

## రూపురేఖలు మారనున్న నక్కపల్లి ప్రభుత్వాసుపత్రి

నక్కపల్లి, మే 21 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రధానమైన నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి రూపురేఖలు మారనుంది. ఒకపక్క రాష్ట్రప్రభుత్వం 30పడకల ఆసుపత్రి స్థాయినుంచి 50 పడకల ఆసుపత్రి స్థాయికి మార్పుచెందడంతో ఇప్పటికే మొత్తం రూపురేఖలు మారిపోయాయి. ఇప్పటికే అదనంగా బెడ్డు ఆపరేషన్ థియేటర్స్ చిన్నపిల్లలకు ప్రత్యేకవసతులతో కూడుకున్న కార్పొరేట్ ఆసుపత్రిలా తయారుచేసారు. ఆసుపత్రిని చూస్తే చూడముచ్చటగా కనిపించే ఈ ఆసుపత్రికి రోగులకు ఉపయోగపడేవిధంగా అవసరమైన వసతులను ఏర్పాటుచేసేందుకు మండలంలోని రాజయ్యపేట, ఎన్‌ఆర్పాపురం మధ్యఉన్న హెటిరోడ్రగ్స్ సంస్థ యాజమాన్యం ముందుకు వచ్చింది. ఈ50పడకల ఆసుపత్రికి అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్, మత్తుడాక్టర్లకు సంభందించిన పరికరాలు ట్రోమాకేర్‌సెంటర్ ఏర్పాటుతో పాటు రోగులకు అవసరమయ్యే స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వోప్లాంటు ఇది బయట రహదారిపై పోయే ప్రయాణికులకు లారీడ్రైవర్లకు ఉపయోగపడేవిధంగా ఆసుపత్రిలో లాంజ్ వసతులు ఏర్పాటుచేస్తున్నారు. కలెక్టర్ రవిపటాన్‌శెట్టి సూచనలమేరకు హెటిరో చైర్మన్ రాజ్యసభ్యులు టిటిడిబోర్డు సభ్యులు డాక్టర్‌బండిపార్థసారధిరెడ్డి ముందుకొచ్చారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు సూచనలమేరకు శవాలను భద్రపరిచేందుకు ఫ్రీజర్ ఏసి బాక్సులను హెటిరో సిద్దంచేసింది. జాతీయ రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరగడం దూర ప్రాంతాలనుంచి వారి కుటుంబసభ్యులువచ్చేసరికి మృతదేహాలు పాడవకుండా ఉండేందుకు ఈఏసి ఫ్రీజర్‌బాక్సు ఉపయోగపడేటట్టు ఏర్పాటుచేస్తున్నారు. ఈ విషయంపై హెటిరో జీఎం సుబ్బారెడ్డి, కుల్లాయిరెడ్డిలను ప్రభాతవార్త అడుగగా జిల్లాకలెక్టర్ స్థానిక శాసనసభ్యుల సూచనలమేరకు 50పడకల ఆసుపత్రిని దత్తత తీసుకునేందుకు చైర్మన్ బండిపార్థసారధిరెడ్డి ముందుకొచ్చారని చెప్పారు. శవాలను భద్రపరచే ఫ్రీజర్‌బాక్సులు పెద్దల సమక్షంలో శనివారం ఆసుపత్రివద్ద ఏర్పాటు, అలాగే మిగతావి క్రమేపి ఆసుపత్రిలో అమర్చడం జరుగుతుందని సుమారుకోటిరూపాయలు ఖర్చుచేయనున్నామని అన్నారు.

# అమ్మవారికి 100 బిందెలు అందజేసిన కార్పొరేటర్ పూర్ణిమ

## బిందెలతో నీళ్ళాభిషేకం చేసిన భక్తులు



జ్ఞానాపురం, మే 21, ప్రభాతవార్త

జ్ఞానాపురం 41వ వార్డు శ్రీ యెర్నిమాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా వార్డు కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్‌లు ఉత్సవ ఊరేగింపులో 100 బిందెలు పంపిణీ చేశారు. మహిళా భక్తులు జ్ఞానాపురం నుంచి అమ్మవారి దేవాలయం వరకు బిందెల నీళ్లతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి నీళ్లతో అభిషేకాలు పూర్తి చేశారు. శనివారం అమ్మవారి ఊరేగింపు పూర్ణామార్కెట్ నుండి జ్ఞానాపురం వరకు సాగిన సేవద్యంలో భక్తులు బిందెలతో ఈ ఊరేగింపులో పాల్గొని అమ్మవారి దర్శనం అనంతరం చిన్న అమ్మవారిని నీళ్లతో అభిషేకాలు నిర్వహించారు. ఈ ఏడాది అమ్మవారి ఉత్సవ ఏర్పాట్లలో కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్ సహకారంతో ఏర్పాట్లు ఎంతో ఘనంగా నిర్వహించడం ద్వారా స్థానికంగా వారిని మెచ్చుకుంటున్నారు. ఎన్నడు లేని విధంగా కార్పొరేటర్ అమ్మవారి ఉత్సవంలో భాగస్వామ్యం కావడంతో ఉత్సవాన్ని రంగరంగ వైభవంగా నిర్వహించడంతో సహాయ, సహకారాలు అందించినందుకు జ్ఞానాపురం ప్రజలు వారిని అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చియ్యమ్మపేట స్థానికులైన మోళి, జెవిఎన్‌ఎయుఆర్‌ఎం కాలనీకి చెందిన శ్యామ్ సుందర్‌లు సారధ్యం వహించారు. వార్డు కార్పొరేటర్ బిందెలు ఇవ్వడం గత 20 ఏళ్లలో తొలిసారి కావడంతో మహిళలు, స్థానికులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# 'పర్యావరణ పరిరక్షణ' వ్యక్తిగత, సామాజిక బాధ్యత

## అటవీ శాఖ కార్యక్రమంలో ఎంపిపి బడుగు రమేష్, రేంజర్ జగదీష్

కొయ్యూరు, మే 21, ప్రభాతవార్త




పర్యావరణ సమతుల్యత, పరిరక్షణను ప్రతీఒక్కరూ తమ వ్యక్తిగత, సామాజికబాధ్యతలుగా పరిగణించాలని, అప్పుడే సమాజంతో పర్యావరణపరిరక్షణ, సమతుల్యత సాధ్యమవుతుందని ఎంపిపి బడుగు రమేష్‌బాబు, పెదవలస అటవీరేంజర్ జగదీష్ అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలకేంద్రంలోని రాజేంద్ర పాలెం వారపుసంతలో అటవీశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం సమతుల్యత, పరిరక్షణపై ర్యాలీనిర్వహించి తద్వారా ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నంచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతీఒక్కరూ విడనాడాలన్నారు. పచ్చదనాన్ని కాపాడేప్రయత్నం చేయాలని సూచించారు. సమాజంలో పచ్చదనం ఉన్నప్పుడే ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుందన్నారు. పర్యావరణ సమతుల్యత కొరవడితే కలిగే అనర్థాలపై కూడా ప్రతీఒక్కరూ కనీసఅవగాహన కలిగియుండాలని కోరారు. ఈ సంధర్భంగా ఫ్లకార్డులు ప్రదర్శించి పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, కొయ్యూరు ఫారెస్టుసెక్షన్ ఆఫీసర్ సింహాద్రి, సిబ్బంది కనిగిరి దుర్గాప్రసాద్, రాజేష్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న విజ్ఞాన శిబిరం

గొలుగొండ మే 21, ప్రభాతవార్త



పిల్లలల్లో విజ్ఞానం వినోదంగా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం విధ్యార్ధుల్లో ఉత్సాహన్ని నింపుతూ కొనసాగుస్తున్నారు. రోజు ఒక కొత్త కార్యక్రమం ద్వారా విధ్యార్థులకు అవగాహన కల్పిస్తూ బుక్ రీడింగ్, వ్యాసరచన చేయిస్తున్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు రీడింగ్‌పై అసక్తి పెంపొందిస్తుదన్నారు. అలాగే పిల్లల్లో పోటీతత్వం పెరిగేలా డ్రాయింగ్ పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. రోజుకో అతిధిని అహ్వానించి వారి ద్వారా పిల్లలకు అవసరమైన విజ్ఞానాన్ని అదిస్తున్నారు. గ్రంథాలయ అధికారి రాజుబాబు ఆధ్వర్యంలో గత నెల 8వ తేది నుంచి విజ్ఞాన శిబిరంలో కొనసాగుతుంది. రోజు రోజుకు పిల్లలు సంఖ్య పెరుగుతూ వస్తుంది. అలాగే రోజుకో ఒక్క కొత్త అధ్యాపకులచే విద్యార్థులకు కొత్త విషయాలు తెలియజేసేలా ఇక్కడ ఆహ్లాదకరమైన విషయాలు తెసుకోనేలా అధికారి రాజుబాబు ఏర్పాటు చేశారు.



# వడదెబ్బతో గిరిజనుడు మృతి

చింతూరు మే 21 ప్రభాతవార్త

చింతూరు మండలం రింగల గ్రామానికి చెందిన మడకం రాజయ్య(64) ఆదివారం సాయంత్రం వడదెబ్బ తగిలి సొమ్మసిల్లి పడిపోయాడు. పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు చింతూరు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. అందరితో కలివిడిగా ఉండే రాజయ్య చాలా చురుకైన వ్యక్తి .తన కున్న భూమిలో వ్యవసాయం చేసుకోని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వడదెబ్బతో కుటుంబ పెద్దను కోల్పోవటంతో ఆ కుటుంబ కన్నీటి రోధన చూపరులను కంట తడిపెట్టిస్తుంది.

# విద్యార్థులకు ప్రోత్సాహం.. ఉత్తమ విద్యాభ్యాసమే లక్ష్యం

## చింతవానిపాలెంలో ఉత్తమ విద్యార్థులను సన్మానించిన దుమంతి సత్యనారాయణ

కొయ్యూరు, మే21, ప్రభాతవార్త



ఎప్పుడూ ఏదోఒక సేవాకార్యక్రమంలో నిమగ్నమైఉండే మండలరెవెన్యూ ఉద్యోగి, కొయ్యూరువాసి దుమంతి సత్యనారాయణ గతకొంతకాలంలో అడవిబిడ్డలకు అన్నదానం, అడవిబిడ్డలకు విద్యాదానం పేరుతో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులోభాగంగా ఆదివారం మండలంలోని కొయ్యూరు పంచాయితీ, చింతవానిపాలెం గ్రామానికిచెందిన పదోతరగతి ఉత్తమవిద్యార్థులు మండిబితేజశ్రీ, జర్తాదుర్గాభవాని, కూనిశెట్టిశాంతిప్రియలను దుశ్శాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు. వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి తగురీతిలో సహకరిస్తానని దుమంతి సత్యనారాయణ హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కూనిశెట్టిమల్లిఖార్జున్, పొగడాలఅరవింద్, మొయిరినరేష్, జర్లాచెల్లయ్య, పొత్తూరుదేముడులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ నీది చంద్రబాబునాయుడిని విమర్శించే స్థాయికాదు

5వ పేజీ తరువాయి

ప్రవహించే చోట జగనన్న ఇల్లు ఇచ్చి నిరుపేదలను ఆక్షేపించడమే అని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క అభివృద్ధి పని అమరావతిలో చేయలేదు అని చెప్పారు. ఎంత సేపు రాజకీయాలు, కక్ష సాధింపులు ఈ వైసిపి లక్ష్యోయం అని అన్నారు. అనకాపల్లిలో ప్రజానీకం చంద్రబాబుకు హారతులు పట్టారు. అనకాపల్లిలో మంత్రి అమర్నాథ్ పోటీచేస్తే ఓడిపోవడం ఖాయం అన్నారు. ఇప్పటికైనా మంత్రి అమర్నాథ్ విమర్శలు మాని తన శాఖలు మీద దృష్టిపెడితే మంచిదని హితవు పలికారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ తెలిసి, తెలియని వాగుడు వాగుతున్నారని, విశాఖ ఇంజనీరింగ్ కాలేజిలో జరిగిన సభలో మహిళలకు లక్షల విలువైన భూమి టిడిపి ఇచ్చిందన్నారు. వైసిపి హయాంలో శ్మశానంలోనే ఇల్లు ఇచ్చారన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ రాజీనామా చేయడానికి సిద్దంగా ఉండాలి అని సవాల్ చేశారు. తనపేరు మీద ఏ ఆస్తులు చూపినా రాజీనామా చేస్తానన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో విసన్నపేటలో 650 ఎకరాల్లో మొదటి కొనుగోలుదారుడు మంత్రి బినామీ బొడ్డేడ ప్రసాద్. కొండ పోరంబోకు ఇనాం డి పట్టాభూములు కబ్జా చేశావు అని అన్నారు. మీడియా ముఖంగా చెప్తున్నా మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధారాలు అన్ని చూపిస్తాం. విసన్నపేట భూములు మీద జ్యుడిషియల్ విచారణ జరగాలి. విసన్నపేట భూములు మీద అన్ని పత్రాలతో స్థలంలో నిరూపిస్తాం అని సవాల్ విసిరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు మండలం బొడ్రాయిగూడెంలో ఘోర అగ్నిప్రమాదం



5వ పేజీ తరువాయి

అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యవసర వస్తువులను అందజేశారు. ఎయస్పీ వెంట చింతూరు సిఐ అప్పలనాయుడు, యస్.ఐ. శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.



# అందరిని అలరించే 'చిత్రం న్యూసెన్స్ సినీ హీరో నవదీప్

జగదాంబ, మే21, ప్రభాతవార్త



న్యూసెన్స్ మీవీ అన్ని వర్గాల వారినివిశేషంగా ఆకట్టుకుందనిచిత్ర హీరో నవదీప్ తెలిపారు. విశఖనగరంలోని గోకుల్ థియేటర్లో పాత్రికేయులకు, మరికొందరు ప్రముఖులకోసం ప్రత్యేకంగా ప్రీమియర్‌షోను ప్రదర్శించారు. ప్రీమియర్‌షో అనంతరం చిత్రహీరో నవదీప్ మీడియాతో మాట్లాడుతూ పీపుల్‌మీడియా ప్యాక్టరీ బ్యానర్‌ప్రవీణ్‌కుమార్ దర్వకత్వంలో రూపొందించిన చిత్రం ఘన విజయం సాధించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు మా చిత్రాన్నివిశేషంగాఆదరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. న్యూసెన్స్ పేఉతో విడుదలైనతమచిత్రానికి ప్రేక్షకుల బ్రహ్మరథం పట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రేక్షకులుతమ చిత్రం కథ ఎంతో బాగుందంటూ సోషల్ మీడియాలోఅనేక వెబ్సైట్ ద్వారా చక్కనిరేటింగ్ ఇవ్వడంపట్ల హర్షం వెలిబుచ్చారు. ఇపుడ్పుడు వరకు థియేటర్ రిలీజ్ అయి విజయం సాదించిన సినిమాలు చాలా ఉన్నాయని, హిట్ టాక్ తెచ్చుకున్న తర్వాత సక్సెస్‌మీట్‌చేసుకోవడమే ఎంతో సంతోషం కలిగించేదికానీ, ఇప్పుడు మొట్టమొదటిసారిగా డిజిటల్ కంటెంట్‌ఓ వెబ్‌సిరీస్‌చేసిప్రేక్షక ఆదరణ లభించిన తర్వాత సక్సెస్ టూర్ ఈ విధంగా ప్రేక్షకుల మధ్య జరుపుకోవడం అది కూడా విశ్వాఖ వచ్చి ప్రేక్షకులతోకలిసి ఈ సినిమా చూడడంఎంతగానో కొత్త అనుభూతినిచ్చిందని నవదీప్ తెలిపారు. త్వరలో లవ్‌మౌలి అని కొత్తప్రేమకథాంశంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకుసిద్ధంగా ఉన్నామని , అధేవిదంగా మాస్‌మహారాజ్ రవితేజతో కూడా ఒక సినిమాలో నటిస్తున్నట్టు తెలిపారు. హీరోయిన్ బిందుమాధవి ఎంతో చక్కగా నటించిందని ఆమె క్యారెక్టర్ కూడా ఒక కొత్త తరహాల్లో ఉందన్నారు. మా చిత్రానికి అన్ని విధాలుగా సహకరించిన ప్రముఖ ఒటిటి సంస్థ 'ఆహా' ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవం

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, మే 21, ప్రభాతవార్త



మండలంలోని వెదుళ్ళపాలెంలో అభయ ఆంజనేస్వామి ఆలయ వార్షికోత్సవం కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కుటుంబసమేతంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా పాయకరావుపేట ఎమ్మెల్యే, ఎసీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటి చైర్మన్ గొల్ల బాబూరావు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర డైరెక్టర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గంపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణలకు ఆలయ కమిటి సభ్యులు సర్పంచి వెదుళ్ళ వరలక్ష్మి, వెంకట రమన, మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావులతో పాటు పెద్దఎత్తున స్వాగతం పలికారు. వారుప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. వారితోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ వైకాపా మండలశాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, వైకాపా నాయకులు సీరంనరసింహామూర్తిలు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# గంజాయి పట్టివేత

## పోలీసుల అదుపులో నిందితులు

నక్కపల్లి, మే 21, ప్రభాతవార్త



గుట్టుచప్పుడు కాకుండా మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తులు తరలిస్తున్న కారులో 50 కేజీల గంజాయిని తరలిస్తుండగా మండలంలోని వేంపాడు-కాగితా టోల్‌ప్లాజా వద్దవాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారు. ఈ మేరకు వారు ప్రయాణిస్తున్న కారు తనిఖీ చేయగా, గంజాయి ఉన్నట్టు గుర్తించారు. ఎస్సై శిరీష తనిఖీల్లో భాగంగా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షారుక్‌ఖాన్, జబీర్‌ఖాన్‌లు కలిసి ఈ గంజాయిని తరలిస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. ఇందులో ఒక నిందితుడు షారుక్‌ఖాన్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో గంజా కేసులో నిందితుడు పట్టుబడిన వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శిరీష తెలిపారు. గంజాయి పట్టుకున్న వారిలో హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రావు, హోంగార్డులు రాజు, లావరాజులు పాల్గొన్నారు.

# జ్ఞానాపురంలో ఘనంగా శ్రీయెర్నిమాంబ ఉత్సవం

## అమ్మవారిని దర్శించుకున్న ఎంఎల్ఏ వాసుపల్లి, కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్‌లు

## భారీగా తరలివచ్చిన భక్తులు ... ఏర్పాట్లు ఘనం ... ఇఒ సురేష్‌బాబా

జ్ఞానాపురం, మే 21, ప్రభాతవార్త



జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ అమ్మవారి ప్రధాన ఉత్సవం రంగరంగ వైభవంగా సాగింది. ఆదివారం ఉదయం దక్షిణ నియోజక వర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, 41వ వార్డు కార్పొరేటర్ పూర్ణిమ, వార్డు వైఎస్సార్‌సిపి సీనియర్ నాయకులు కోడిగుడ్డ శ్రీధర్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దేవాలయ సాంప్రదాయం ప్రకారం కండువతో ఆలయ అదికారి సురేష్‌బాబా, ఆలయ పెద్దలు రాజగోపాల్, ఆదినారాయణ, సూర్యారావు తదితరులు సత్కరించారు. ఈ సంధర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, మత్స్యకారుల దేవతగా జ్ఞానాపురంలో శ్రీ యెర్నిమాంబ కొలువై ఉన్నట్టు పేర్కొన్నారు. జ్ఞానాపురంలో ఎన్నడు లేని విదంగా విద్యుత్ దీపాలంకరణతో నవ్య సుందరంగా తీర్చిదిద్దారు. వార్డు కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్‌ల సారద్యంలో రెండు రోజుల ఉత్సవాలు ఎంతో ఘనంగా ముగిసాయి. అమ్మవారి ఆశీస్సులు పొంది ఆయురారోగ్యాలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని పూర్ణిమ ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు. ఆదివారం సాయంత్రం జ్ఞానాపురంలో బారీ స్థాయిలో ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు. అలాగే రెలారే .రెలారే అనే జానపద నృత్యాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భారీ స్థాయిలో జనాలు దేవాలయానికి వచ్చినప్పటికీ ఎలాంటి అవస్థలు లేకుండా భక్తులకు ఏర్పాట్లు చేయడంతో ఆలయ అదికారి సురేష్ విస్తృత ఏర్పాటు చేశారు. తాగునీరు, మజ్జిగ, పులిహోరా ఇలా అనేక ప్రసాదాలు ఏర్పాటు చేయడంతో భక్తులకు విరివిగా ప్రసాదం కూడా అందింది. ఏటా మే మూడో వారంలో నిర్వహించే ఈ ఉత్సవానికి జిల్లా నలుమూల నుంచి వచ్చే భక్తులు రానేవచ్చారు. అమ్మవారి ఉత్సవం తొలిరోజు శనివారం రాత్రి పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ దేవాలయం నుంచి జ్ఞానాపురం మీదుగా శ్రీ యెర్నిమాంబ ఘటాలు దేవాలయానికి చేరాయి. నూకరాజు భవానీ ఆధ్వర్యంలో శనివారం ఘటాల ఊరేగింపు భారీ స్థాయిలో నిర్వహించారు. ఊరేగింపు సంధర్భంగా జ్ఞానాపురం, అచ్చియ్యమ్మపేటకు చెందిన సంఘాల పెద్దలు, నాయకులు నమ్మి రాజగోపాల్, గవర రమణ, ఆదినారాయణ, సూర్యారావు, ఆనందబాబు, శ్యామ్ కుమార్, బాబ్జీ, తదితరులు పాల్గోని అమ్మవారి ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

# సర్వం కల్తీమయం.. రోగాల బారిన జనం

విశాఖపట్నం, ప్రభాతవార్త

తినడం నుంచి తాగడంవరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఆశతో ప్రజలు అరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు అరోపిస్తున్నారు. ఈరకమైన అక్రమార్కులు పట్ల, వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా అరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఏ అహార పదార్థాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి, వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

### కల్తీవలన జరిగే నష్టం:

కల్తీ అహారపదార్థాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. అధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, అర్థికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం అందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం, పెద్దపేగు, గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే అందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్థాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్థాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

### కొంపముంచుతున్న కల్తీ అహారం:

నాన్‌విజ్ వంటకాలు అకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువగా వాడుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మృతిచెందిన జంతువుల కొవ్వులు నుంచి తయారుచేసిన కల్తీనూనెలను ఎక్కువగా వినియోగించి వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. గతంలో పలునగరాలలో అహారనియంత్రణశాఖ నిర్వహించిన అకస్మికదాడులలో ఇటువంటి అక్రమాలను గుర్తించిన విషయాన్ని వీరు గుర్తుచేస్తున్నారు. అయినా అక్రమకల్తీదారులపై తూతూమంత్రంగానే చర్యలు తీసుకున్నారని, ఫలితంగా ఇంకా చాలాచోట్ల ఇటువంటి అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈనేపథ్యంలో బయట రెస్టారెంట్లలోను, ఫాస్టుఫుడ్ సెంటర్లలోను అహారంతినడం తగ్గించడం ఎంతోఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఇటువంటి కల్తీ అహారపదార్థాలు తినడంవల్ల క్యాన్సరు, ఉదరకోశ వ్యాధులు అధికంగా వచ్చే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లలో ఎదుగుదల లోపించడం, వృద్దులలో నిద్రలేమి, అలసటవంటి అనారోగ్యాలు వస్తాయని, జీవనప్రమాణాలుపైకూడా కల్తీ ప్రభావంపడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీవ్యాపారులు ఉగ్రవాదులుకన్నా ప్రమాదకరమని న్యాయస్థానాలు అగ్రహంవ్యక్తంచేసినా కల్తీనిరోధానికి ప్రభుత్వశాఖలు చిత్తశుద్ధితో కృషిచేస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. కల్తీవ్యాపారుల ధనదాహానికి ప్రజలు బలవుతూ, అనారోగ్యాలను వంటపంటిచ్చుకంటున్నారని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి ప్రజలు కల్తీ అహారపదార్థాలపట్ల అవగాహనతో, అప్రమత్తంగా వ్యవహరిస్తే రోగాలబారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని వినియోగదారుల హక్కుల పరిరక్షణసమితి హెచ్చరిస్తోంది.

### కల్తీ జరిగేది ఇలా:

సాధారణంగా అహారపదార్థాలు కల్తీ ఇలా జరుగుతుందని పలువురు అంచనావేస్తున్నారు. ఈరకమైన కల్తీ అహారపదార్థాలు నిత్యం అమ్మకాలు సాగించే దుఖానుదారులుకన్నా, సంతలలోను, గ్రామాలలో వాహనాలపై తిరుగాడే వ్యాపారులు ఎక్కువగా సాగించే అవకాశముంటుందని వీరు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జనాలతో రద్దీగా ఉండే పండగ సమయాలలో ఎక్కువగా ఉంటుందని వీరు అంచనావేస్తున్నారు. ఒక్కొక్క అహారపదార్థాన్ని పరిశీలిద్దాం.

కారంపొడి: సాధారణంగా మిరపపంట రైతుకు వ్యయప్రయాసలతోకూడిన పంట. గట్టిగా వర్షాలు పడినా, వర్షాలు పడకపోయినా పెట్టుబడి డబ్బులు కూడా రావు. దీనితో ఈపంటసాగు అంతంత మాత్రంగానే లాభసాటిగా ఉందని చాలమంది రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో కారంకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. దీంతో చాలామంది అక్రమదారులు కారంపొడిలో ఎక్కువగా రంపపుపొట్టు, రంగు వచ్చేలా కాంగోరెడ్ అనే కెమికల్‌ను కలుపుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈకెమికల్ పెట్రోలియం బైప్రొడక్టు. ఈ రకంగా కల్తీకి పాల్పడడంవలన వ్యాపారులకు డబ్బులు, కొనుగోలుదారులకు క్యాన్సరు వంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని కల్తీనిరోధకశాఖ, వైద్యశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

### దీనిని ఎలా గుర్తించాలి:

కారంపొడిని టీస్పూన్‌లో కొద్దిగా తీసుకుని, దానిలో బాత్‌రూం క్లీన్‌చేసే యాసిడ్(డైల్యూటెడ్ హెచ్‌సిఎల్) కొద్దిగా పోయాలి. దీనితో కారంపొడి మొత్తం గులాబీరంగులోకి మారిపోతోంది. కాసేపటి తర్వాత దానిలో కొన్ని నీళ్ళుపోస్తే మళ్ళీ ఎరుపురంగులోకి వస్తే అది నిజమైన కారంపొడి. ఒకవేళ రాకుండా రంగులుమారితే కల్తీచేసిన కారంగా అనుమానించవచ్చు.

పసుపు పొడి: పసుపు పంటకూడా అధికశ్రమ, ఖర్చుతో కూడిన వ్యవసాయసాగు. దీనితో దీనిని కూడా కల్తీ అక్రమార్కులు వారికి అనుకూలంగా మార్చుకుని, డబ్బులు సంపాదిస్తున్నారు. ఇతర పొడులకు మెటానిల్ ఎల్లో అనే రంగు కలిపి పసుపురంగులోకి మారుస్తున్నారు. దీన్ని ప్యాకెట్లలో పెట్టి పసుపుగా మార్కెట్లోకి విక్రయిస్తున్నారు. ఇదికూడా పెట్రోలియం బైప్రొడక్టే. ఈరకమైన కల్తీపసుపును వాడడంవలన పక్షవాతంవచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.

ఎలా గుర్తించాలి: ఈరకమైన పసుపు ఎక్కువగా వాడితే సక్షవాతం రావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పసుపుపొడిని కొద్దిగా ఒక టీస్పూన్‌లోకి తీసుకుని, దానికి బాత్‌రూంలు కడిగే యాసిడ్‌ను కలిపితే అదిగులాబి రంగులోకి మారుతుంది. దీనిలో నీళ్ళు పోస్తే గులాబిరంగుపోయి తిరిగి పసుపురంగులోకి వస్తే అదినిజమైన పసుపుపొడి.

కొబ్బరినూనె: కొబ్బరినూనెలో పెట్రోలియం క్రూడాయిల్ నుంచి వచ్చే మినరల్ అయిల్‌ను కలుపుతున్నారు. బేబీ ఆయిల్స్‌లోనూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈరకంగా కొబ్బరినూనెను కల్తీచేసిన అయిల్స్ వాడడంవల్ల చర్మరోగాలు, చిన్నపిల్లల్లో క్యానర్‌లు వస్తున్నాయనే వైద్యుల హెచ్చరికలు ఉన్నాయి. ఈనేపథ్యంలో సాధ్యమైనంతవరకు బేబీ అయిల్స్‌ను వాడకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

దీనిని ఎలాగుర్తించాలి: కొబ్బరినూనె 18డిగ్రీల ఉష్ణోగ్రత నుంచే గడ్డకట్టడం మొదలవుతుంది. కాసేపు ఫ్రిడ్జిలో పెట్టితీయాలి. కొబ్బరినూనె గడ్డకడితే అది నిజమైన కొబ్బరినూనెగా భావించవచ్చు. అయితే ఈపద్ధతిలో మిగిలిన వంటనూనెలను గుర్తించడం కష్టం. వాటిని ల్యాబ్ పరీక్షలద్వారానే గుర్తించగలం.

పాలు: పాలనైతే అనేకరకాలుగా కల్తీచేస్తున్నారు. కొందరు షాంపూను గిన్నెలోపోసి, దానిలో కొంతనూనె వేసి బాగా కలిపితే దానినుంచి తెల్లటి పాలవంటి నురగ వస్తుంది. దానికి పాలప్లేవర్లు కలిపి పాలను తయారుచేస్తున్నారనే విషయం కొన్ని పరిశీలనలలో తేలింది. ఇంకొందరు యూరియాను ఉపయోగించి పాలు తయారుచేస్తున్నారు. ఈరకంగా తయారుచేసిన పాలను ఉపయోగించడంవలన కాలేయం, జీర్ణవ్యవస్థపై తీవ్రప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

దీనిని ఎలా గుర్తించాలి: వేడిపాలను గ్లాస్‌లో తీసుకుని దానిలో నిమ్మరసం పిండితే పాలు విరిగిపోవాలి. లేదంటే అవి కల్తీ పాలేనని నిర్ధారించుకోవచ్చు. లేదా మరోపద్ధతిలో కూడా గుర్తించవచ్చు. చిన్నపాత్రలో కాచి చల్లార్చిన పాలను తీసుకుని 4లేక 5 చుక్కల అయోడిన్ కలపాలి.



## గోవిందరాజ ఆలయంలో శాస్త్రోక్తంగా కళాకర్షణ

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా ఆదివారం కళాకర్షణ యాగాలలో వేడుకగా... రాత్రి 8గంటల నుంచి 10గంటల వరకు కళాకర్షణలో భాగంగా గర్భాలయంలోని దేవతామూర్తుల శక్తిని కుంభం(కలశం)లోకి ఆవాహన చేశారు. ఈ కుంభాలతోపాటు ఉత్సవమూర్తులను యాగశాలలోకి వేంచేపుచేశారు. ఆలయంలో ఏర్పాటుచేసిన యాగాలలో 37మంది ఋత్వికులు 19 హోమగుండాలలో హోమాలు నిర్వహించారు. అంతకుముందు ఆదివారం ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు యాగాలలో హోమగుండాన్ని వెలిగించి పుణ్యాహవచనం, విశ్వక్సేనారాధన, పంచగవ్యారాధన, వాస్తుహోమం, రక్షాబంధనం, కలశస్థాపన వైదికకార్యక్రమాలు నిర్వహించారు. గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఆదివారం ఆగమోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఓశాంతి, ఎఇఓ రవికుమార్, సూపరింటెండెంట్‌లు నారాయణ, మోహన్‌రావు,ఆలయ ఇన్‌స్పెక్టర్లుధనంజయులు,రాధాకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారి ఆధ్యాకుమారి క్షేమం

### రాత్రికిరాత్రే తల్లిదండ్రులకు అప్పగింత



**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్ రాష్ట్రం నుంచి నాలుగు కుటుంబాలు అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు దర్శనార్థమ్ రావడం, శనివారం మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో నాలుగేళ్ల బాలిక తప్పిపోయిన కేసులో పోలీసులు రాత్రికి రాత్రే బాలిక ఆచూకీ కనుగొన్నారు. బాలిక అదే ప్రాంతానికి చెందిన స్నేహితురాలి తల్లిదండ్రులతోకలసి శ్రీవారి దర్శనానికి వైకుంఠమ్-2 లోని కంపార్టుమెంట్‌లో ఉండగా సిసికెమరాల పుటేజీ ఆధారంగా గుర్తించారు. ఫిర్యాదు అందిన వెంటనే తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ బృందం నాలుగుటీమ్‌లుగావిడిపోయి గాలించారు. ఈ గాలింపుల్లో తిరుమలలోనే వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లో ఉండగా గుర్తించి బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసు, విజిలెన్స్‌సిబ్బంది పనితీరును ఆబాలిక తల్లిదండ్రులు అభినందించారు. బాలిక అదృశ్యం కేసును కొన్ని గంటల్లోనే ఛేదించారు.



## లడ్డూలు పక్కదారిపట్టించిందెవరు!?

### కాంట్రాక్టు కార్మికులపై వీడని అనుమానాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలు భక్తులకు విక్రయించేందుకు పోటునుంచి లడ్డూ వితరణశాలకు తరలించే సమయంలో ఏకంగా లడ్డూట్రేలను పక్కదారిపట్టించి లడ్డూలను మాయం చేసిన ఘటన తిరుమలలో సంచలనంగా మారింది. ఈ లడ్డూ ట్రేలను వితరణశాలలోని కౌంటర్లకు చేర్చాల్సిన కాంట్రాక్టుకార్మికులు ఏకంగా వాటిని పక్కకుతీసుకెళ్ళి అందులోని 500పైగా లడ్డూలు మాయం చేయడం వెనుక సూత్రధారులు ఎవరనేది అంతుచిక్కడంలేదు. నాలుగురోజుల క్రిందట ఈ ఘటన జరిగినా ఆదివారంసాయంత్రానికి కూడా కేసు దర్యాప్తు ఓ కొలిక్కిరాలేదనే సమాచారం వినిపిస్తోంది. తిరుమలలోని లడ్డూపోటులో రోజుకు3.50లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ లడ్డూలన్నీ తయారైనవి తయారైనట్లే పక్కనే ఉన్న వితరణశాలకు పంపుతారు. ఇందుకోసం స్టీల్‌ట్రేలు వినియోగిస్తారు. ఒక్కోట్రేలో 50వరకు లడ్డూలు ఉంటాయి. ఒక్కోలడ్డూ ధర50రూపాయలుగా నిర్ణయించారు. ఇప్పుడుఏకంగా 10 వరకు లడ్డూట్రేలు మాయంకావడం వెనుక పోటులో పనిచేస్తున్న కార్మికుడితోబాటు మరో నలుగురు వరకు కాంట్రాక్టుకార్మికుల హస్తం ఉందనే కోణంలో విచారణ సాగుతోంది. లడ్డూపోటులో పనిచేస్తున్న వారే ఈ అక్రమాలకు పాల్పడ్డారనేది సమాచారం. లడ్డూపోటు నుంచి ట్రాలీలలో ట్రేలను తరలించి ఏఏ కౌంటర్‌కు చేర్చాలనేది చెబుతారు. ఈ కౌంటర్లకు తీసుకెళ్లి ట్రేలను అప్పగిం చాలి. అయితేనాలుగురోజుల క్రిందట 10ట్రేలు లడ్డూలు కౌంటర్లకు చేరలేదు. దాదాపు వెయ్యివరకు లడ్డూలు తనిఖీలులేకుండా శ్రీవారిలడ్డూపోటు నుంచి బయటకు చేరి నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. దీనిపై టిటిడి అధికారులు దర్యాప్తును రహస్యంగా సాగిస్తున్నారు.

## నెయ్యి తయారీ దిశగా టిటిడి అడుగులు!

### ఎస్వీగోశాలలో నెయ్యి ప్లాంట్ పనులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యకైంకర్యాలు, నైవేద్యాల తయారీకి వినియోగించే ఆవు నెయ్యిని తిరుమల తిరుపతి దేవస్థానం సొంతంగా తయారీకి అడుగులేస్తోంది. ఇందుకోసం తిరుపతి లోని టిటిడి ఎస్వీ గోశాల ప్రాంగణంలో నెయ్యిప్లాంట్ పనులు మొదలుపెట్టింది. ప్రతిరోజూ ఏడు కొండలస్వామికి రుచిగా,శుచిగా స్వచ్ఛమైన ఆవునెయ్యితో తయారుచేసే రకరకాల పిండివంటలు స్వామివారికి నివేదిస్తారు. పాలు, వెన్న మొదలుకుని నెయ్యిపొం గలి, చక్కెరపొంగలి, పులిహోర,బెల్లపు దోసలు, దోసలు , ఇంకా వారాంతపుసేవల్లో రోజుకో రకం పిండి వంటకాలు తయారీచేసి స్వామివారికి నివేదిస్తారు. ఇలా ఇప్పటివరకు అన్ని రకాల ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఏడాది పాటు ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు. దీంతో తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యాన్ని 82.4 మెట్రిక్ టన్నుల నుంచి 180.4మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి రెండు సంవత్సరాల క్రిందట పెంచారు. దీనివల్ల నెయ్యినిల్వలను ఆరురోజుల నుంచి 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. స్వామివారి కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. ఈ నెయ్యిని ఇప్పుడు టిటిడినే సొంతంగా తయారుచేసుకునే స్థాయికి పనులు వేగవంతం చేసింది. టిటిడి గోశాలలోపూర్తిగా దేశవాళి గోవుల నుంచి రోజువారీగా సేకరించే 3వేల లీటర్లపాలు ద్వారా నెయ్యిని తయారుచేయనున్నారు. ఎక్కడెక్కడ నుంచో ఇతరరాష్ట్రాలపాలడైరీల నుంచి నెయ్యిని కొనుగోలుచేయడం,ట్యాంకర్లద్వారా తిరుమలకు తీసుకురావడానికి అయ్యే ఖర్చునుకూడా టిటిడి తగ్గించుకునేందుకు చూస్తోంది. దేశవాళి గోవుల నుంచి సేకరించిన పాల నుంచి తయారుచేసిన వెన్నను వినియోగిస్తున్న విషయం విదితమే. 2021 మేనెల నుంచి కొండలరాయుడికి పూర్తిగా గో ఆధారిత పంటల నైవేద్యాన్ని నివేదిస్తున్నారు. ఇంకా పూర్తిగా తిరుమల ఆలయంలో నైవేద్యాలను కూడా దేశవాళి గోవుల నుంచి సేకరించిన నెయ్యిని వినియోగించే దిశగా టిటిడి సిద్ధమైంది. దేశవాళి ఆవుపాల ద్వారా సొంతంగా పెరుగు దానినుంచి వెన్నసేకరించి నెయ్యిని తయారుచేస్తారు. 3వేల లీటర్లు పాలు సేకరిస్తే 60కిలోల నెయ్యి తయారు చేయవచ్చని అంచనా.

# సేవా వ్యవస్థకు ప్రతిరూపం వలంటీర్లు: మంత్రి పెద్దిరెడ్డి

## స్వంత ఖర్చుతో వలంటీర్లకు పుట్టింటి సత్కారం

**పుంగనూరు,సదుం,మే 21 ప్రభాతవార్త ప్రతినిధి:** శతాబ్దాల ముందు శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రజా బాగోగులకోసం సేవకుల వ్యవస్థ ఉండేదని, ఇదే క్రమంలో ఇపుడు యావద్భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి మానసపుత్రిక అయిన వాలంటీర్లు అనబడే సేవకుల వ్యవస్థ రాష్ట్రప్రజల కోసం అంకిత సేవాభావానికి ప్రతిరూపంగా నిలుస్తోందని,వారే సమాజానికి,ప్రభుత్వానికి దిశానిర్దేశకులని రాష్ట్ర ఇంధన,అటవీ, గనులశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశంసించారు. చిత్తూరుజిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సదుం మండలకేంద్రంలో ప్రజాసేవకులు వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రాష్ట్రానికి పాలకుడు దొరగా ఉంటే ప్రజలను పరిపాలించడానికి అధికారులతో,అధికార సిబ్బందితో సమావేశమై వారిసూచనలతో పాలనసాగించే వ్యవస్థ మొన్నటి చంద్రబాబు పాలనవరకు ఉండేదన్నారు. చంద్రబాబు పాలనలో ఇండ్లస్థలాలు, ఇండ్లు, పలు పథకాలు అంతా దేశం నాయకుల జేబులలోనికి, వారి కార్యకర్తలకు అందాయన్నారు. మహానేత దివంగత వైఎస్ఆర్ పాలనలో రైతు రుణమాఫీలో రాష్ట్రంలో తెలుగుదేశం నాయకులందరికీ రుణాలు మాఫీ అయ్యాయని, అదేవిధంగా ఇపుడు రాష్ట్రంలో కుల,మత,వర్గ విచక్షణ లేకుండా అమలవుతున్న సంక్షేమపథకాలలో పెద్దఎత్తున తెలుగుదేశం చెందిన వారున్నారని,అవా తాము వారికి కూడా పథకాలు అందిస్తున్నామన్నారు. అయితే, ప్రభుత్వాధి నేతకు,ప్రజలకు మధ్యన ఒక మంచి వారధి ఉండాలనే సంకల్పంతో ప్రజల మధ్యనుంచే ప్రజల ద్వారా ఒకసేవకుడిని ఏర్పాటుచేసుకుని తద్వారా ప్రతి పంచాయతీ ప్రతి గ్రామంనుంచి ఎప్పటికపుడు ప్రజా బాగోగులను తెలుసుకొని పాలన సాగించాలనే ఉద్దేశ్యంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. అటువంటి ప్రజాసేవకులనబడే వాలంటీర్ల వ్యవస్థ ఇపుడు వానొచ్చినా,వరదొచ్చినా,ఎంతటి విపత్తు వచ్చినా ఆగకుండా ప్రజలకు సేవలందించేందుకు ధీరులై ముందుకు నడుస్తున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కడా,ఏదేశంలోనూ లేని విధంగా ఇంతటి మహోన్నత సేవా వ్యవస్థకు రూపకల్పన చేసిన ముఖ్యమంత్రికి తన వ్యక్తిగత ధన్యవాదాలు చెబుతున్నానని ఆయన అన్నారు. తన సుదీర్ఘ నాలుగుపదుల రాజకీయంలో ఎందరో ఘనాపాటిలను చూశానని,ఇలా ప్రజాసేవే పరమార్థంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రులలో దివంగత వైఎస్ఆర్ తరువాత తండ్రిని మించిన పాలకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లావ్యాప్తంగా 8408 మంది ఉత్తమసేవకులకు రూ.8.6కోట్లతో సేవావజ్ర,సేవారత్న పురస్కారాలు అందచేస్తున్నామన్నారు. కాగా పుంగనూరు నియోజకవర్గ పరిధిలో 1444 మందికి రూ.1.98కోట్ల నగదు పురస్కారాలు అందచేస్తున్నామన్నారు. వలంటీర్ల వ్యవస్థలో ఏకాంకిత భావంతో పనిచేసే ప్రజల మన్ననలతో పాటు ప్రభుత్వం గుర్తింపు సాధించిన వలంటీర్లకు సేవావజ్ర, సేవా రత్న పురస్కారాలతో పాటు వారికి ప్రభుత్వ ప్రశంసాపత్రం,ప్రభుత్వ సత్కారం అందచేయడంతో పాటు మంత్రి పెద్దిరెడ్డి తన స్వంత నిధులతో 1444 మంది వాలంటీర్లకు పుట్టింటి బహుమతిగా ఖరీదైన కొత్తదుస్తులను అందచేశారు. నాలుగు లక్షల కుటుంబాల నుంచి వలంటీర్లుగా నిరుద్యోగులకు ఉపాధికల్పించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. పేదరికమే కొలబద్దగా తమ ప్రభుత్వం పేదలకు సాయం చేసో్తందని, పేదలే తమ ప్రభుత్వం పాలిటపెన్నిధులన్నారు. కార్యక్రమంలో తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపి రెడ్డెప్ప,జడ్పీఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు,టిటిడి సభ్యులు పోకల అశోక్,రాష్ట్ర జానపద కళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, పుంగనూరు,కుప్పం ఛైర్మన్‌లు అలీంబాషా, డాక్టర్ సుధీర్,జడ్పీసిఇఓ ప్రభాకర్‌రెడ్డి, పుంగనూరు వైకాపా పరిశీలకుడు జింకాచలపతి,బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి,వైకాపా నాయకులు షరీఫ్,జల్లా వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అమ్ము,అంజుమన్ కమిటీ అధ్యక్ష్యకార్యదర్శులు సలీం,ఇబ్రహీం, రాజేష్,హరి, ఇఫ్తికర్‌అహ్మద్‌లతో పాటూ పలువురు పాల్గొన్నారు.



వలంటీర్లకు పురస్కారాలందచేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసి పనిచేస్తాం

### టిడిపి ఎంపి కేశినేని నాని కీలక ప్రకటన

### వైఎస్సార్సీ ఎంఎల్‌ఏ డాక్టర్ జగన్‌తో కలిసి పాల్గొన్న వైనం

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి కార్యక్రమాల విషయంలో అధికార వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి పని చేస్తామని తెలుగుదేశం పార్టీకి చెందిన విజయవాడ లోక్ సభ నియోజకవర్గ సభ్యుడు(ఎంపీ) కేశినేని శ్రీనివాస (నాని) ప్రకటించారు. ఆయన చేసిన ఈ ప్రకటన తెలుగుదేశం పార్టీ వర్గాల్లో తీవ్ర సంచలనాన్ని సృష్టించాయి. ఆయన వ్యాఖలు పార్టీ కార్యక్రమాల్లో అడుగడుగున తనను అవమానిస్తున్న టీడీపీ నేతలకు,కార్యకర్తలకు చెంపదెబ్బలు కలిగించాయి. అభివృద్ధికి రాజకీయాలతో పనినేమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనుల్లో ఆయన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎంఎల్‌ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు (డాక్టర్ జగన్)తో కలిసి పాల్గొన్నారు. తోటరావులపాడు గ్రామంలో ఎంపీ కేశినేని నాని రూ.47లక్షల ఎంపీ ల్యాడ్స్ వ్యయంతో నూతనంగా నిర్మించిన 60వేల లీటర్ల సామర్ధ్యంగల మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకును స్థానిక ఎంఎల్‌ఏ డాక్టర్ జగన్‌తో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ, వైకాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి విషయంలో కలిసి పనిచేస్తామని ప్రకటించారు. ప్రజా ప్రతినిధులంటే రాజకీయాలకతీతంగా పనిచేయాలన్నారు. రాజకీయాలు వేరు,అభివృద్ధి వేరన్నారు. నాలుగేళ్ళగా తాను గమనిస్తున్నా న్నారు. నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్,ఆయన తమ్ముడు డాక్టర్ అరుణ్ ఏ చిన్న అభివృద్ధి కార్యక్రమైనా కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వైఎస్సా ఆర్సీపీ ప్రజా ప్రతినిధులుగా కాక అందరి క్షేమానికి మొండితోక సోదరులు ఆలోచన చేస్తున్నారన్నారు. అభివృద్ధిపనులకు నిధులు అడుగుతున్నారు. మంచి పనులు చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి టీడీపీ,వైకాంగ్రెస్‌అనే తేడాలు ఉండకూడదన్నారు. ఎంఎల్ఏ డాక్టర్‌జగన్ మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో పుట్టాను,ఇక్కడ చదువుకున్నాను. ఇక్కడ ప్రజలకు సేవ అందించాలని,శ్వాసకోశ వ్యాధి నిపుణునిగా మంచి ప్రాక్టీస్ ఉన్నా,నియోజకవర్గం అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తమ నాయకుడు జగన్ తమకు ఒక్కటే ఎప్పుడు చెబుతారన్నారు. ఎన్నికలకు రాజకీయాలు పరిమితం కావాలని, సంక్షేమ అన్ని వర్గాలకు అందాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎంపీ ల్యాడ్ నిధులకోసం కేశినేనితో తాము మాట్లాడతామన్నారు. ఆయన ఎంతో ప్రేమతో సహకరిస్తున్నారన్నారు. టాటా ట్రస్టు ద్వారా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ,ఎంపీలను గ్రామ సర్పంచి ములకలపల్లి లక్ష్మీకృష్ణమోహన్ సత్కరించారు. ఎఎంసీ ఛైర్మన్ ఎండి మస్తాన్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇక ఆయా అభివృద్ధి కార్యక్రమాల్లో కేశినేని నాని చేసిన కామెంట్స్,స్థానిక పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ నాయకు తీవ్రషాక్ ఇచ్చాయి. నందిగామ నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఏ,టీడీపీ ఇన్‌చార్జి తంగిరాల సౌమ్యగాని పార్టీ కార్యక్రమాలకు నాని ఆహ్వానించడం మానేసారు.

వార్డు స్థాయి కార్యక్రమానికి సైతం నాని సోదరుడు కేశినేని చిన్నిని ఆహ్వానిస్తున్నారు. ఫ్లయర్ ల్లోగాని, ఫ్లెక్సీల్లోగాని కనీసం కేశినేని నాని ఫోటో మాట అటుంచి ఆయనపేరును ప్రస్తావించడంలేదు. చిన్ని ఫోటోనే ప్రదర్శిస్తున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమాను ఈ ఫ్లయర్లు, ఫ్లెక్సీల్లో హైలెట్ చేస్తున్నారు. ఇది విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని దాదాపు ఏడు నియోజకవర్గాలు స్పష్టంగా కన్పిస్తోంది. సీఎం జగన్‌తో పాటు అభివృద్ధి కార్యక్రమాల విషయంలో నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్,ఆయన సోదరుడు ఎంఎల్సీ డాక్టర్ అరుణ్‌కుమార్‌లపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో నియోజకవర్గంలో గతంలో కన్నా వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేస్తుందని వ్యాఖ్యానించడం సౌమ్య వర్గీయులకు తీవ్ర షాక్ లాంటిదే!. నాని నందిగామ చేసిన వ్యాఖ్యలు ఒక రకంగా ఆయనను పార్టీ కార్యక్రమాల చిన్నచూపు చూస్తున్న పార్లమెంటరీ నియోజకవర్గాల టీడీపీ నాయకుల్లో సంచలనం సృష్టించాయి.



తోటరావులపాడులో మంచినీటి పథకం ప్రారంభ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ కేశినేని నాని, వైకాంగ్రెస్‌కు చెందిన నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్

# ఉద్యోగుల పదోన్నతిలో రిజర్వేషన్ కల్పించాలి

### బిసి ఉద్యోగుల ఐక్య పోరాటంతోనే సమస్యల పరిష్కారం

### తిరుపతి సభలో బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య



**తిరుపతి,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు పదోన్నతి కల్పించడంలో రిజర్వేషన్లు పాటించాలని, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఐకమత్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. దేశజనాభాలో 56శాతం జనాభా వున్న బిసిలు కులాల పేరుమీద విడిపోవడంవల్ల న్యాయమైన డిమాండ్లు సాధించలేకపోతున్నారని తెలిపారు, తిరుపతిలోని ఎస్వీవిశ్వవిద్యాలయం సెనేట్‌హాల్‌లో ఆదివారం బిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలు తెగించి పోరాటం చేయకపోతే బానిస బ్రతుకులు, భిక్షపు బ్రతుకులు బ్రతకవలసి వస్తుందని హెచ్చరించారు. 75సంవత్సరాల తరువాత రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించకపోతే ఇదేమి ప్రజాస్వామ్యమమని ప్రశ్నించారు. బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టడానికి చట్టపరమైన,. రాజ్యాంగపరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీ లేవన్నారు. కేంద్రస్థాయి ఉద్యోగాలలో 54లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే బిసి ఉద్యోగులు కేవలం 7.50లక్షలమంది మాత్రమే ఉన్నారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగసంస్థల్లో , ఇతరరంగాల్లో బిసిలకు ప్రాతినిధ్యం లేదన్నారు. మండల్ కమిషన్ సిఫార్సు మేరకు కేంద్రప్రభుత్వ నియామకాల్లో 27శాతం బిసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టి 28సంవత్సరాల తరువాత కూడా బిసి ఉద్యోగుల శాతం పెరగకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీగా వున్న 16లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, గుజ్జకృష్ణ, బేబిరాణివేఉల, భూపేష్‌సాగర్, తనూజ,ఉదయ్,బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి మునిబాలకుమార్ ,ప్రభుత్వశాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డుతో జరిగే మోసాల పట్ల తస్మాత్ జాగ్రత్త: ఎస్పీ మల్లికాగర్గ్



**ఒంగోలు క్రైమ్, మే 21, ప్రభాతవార్త:** ఆధార్ కార్డుతో జరిగే సైబర్ మోసాలు పట్ల తస్మాతన జాగ్రత్త అని ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ హెచ్చరించారు. మీ ఆధార్ వివరాలను తెలియని వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. యుఐడీఏఐ వెబ్‌సైట్‌లో ఆధార్ బయోమెట్రిక్‌లను లాక్ చేసుకుంటే మీ వ్యక్తిగత సమాచారం భద్రంగా ఉంటుందన్నారు. డిజిటల్ యుగంలో ఆధార్ కార్డు మోసాలు జరుగుతున్నాయని, మీ జోక్యం లేకుండానే సైబర్ మోసగాళ్లు బ్యాంకు ఖాతాలకు లింక్ చేయబడిన మీ ఆధార్ వివరాలను వివిధ మార్గాల ద్వారా సేకరించి మీ వేలిముద్రలను క్లోనింగ్ చేసి వాటిని ఉపయోగించి మీ ఖాతాల్లో ఉన్న నగదును కాజేస్తుంటారని, కావున మీ ఆధార్‌బయోమెట్రిక్‌లను లాక్ చేయడం ద్వారా మీరు మీ ఆధార్‌ను సురక్షితం చేసుకోవచ్చుని జిల్లా ఎస్పీ సూచించారు. ఆధార్ కార్డు వివరాలు, బయోమెట్రిక్స్ సైబర్ నేరస్తులకు చేతికి చిక్కకుండా పాటించాల్సిన నియమాలు మొబైల్ నెంబరు, ఈమెయిల్‌లోని ఆదార్ లింక్ చేయడం చాలా ముఖ్యం, అలా చేయడం వలన ఆధార్ వెరిఫికేషన్ కోసం ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నెంబరుకు మాత్రమే ఓటీపీ వస్తుంది. ఓటిపి లేకుండా ఆధార్ వెరిఫై చేయ బడదు. ఈ విధంగా ఆధార్ దుర్వినియోగాన్ని నివారించవచ్చని, ఎవరికైనా ఆధార్ కార్డు ఫోటో కాపీని ఇవ్వాల్సిన అవసరం వస్తే మాస్కు చేసిన ఆధార్ కాపీని ఉపయోగించండి, మాస్కు చేసిన ఆధార్ పూర్తి ఆధార్ నెంబరును కలిగి ఉండదు. చివరి నాలుగు అంకెలు మాత్రమే కనిపిస్తాయి. పూర్తి ఆదార్ నెంబరును చూపనందున ఎవరు దానిని దుర్వినియోగం చేయలేదు. మాస్కు చేసిన ఆధార్ కాఫీని వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. లేదా ఎంఆధార్ యాప్ ద్వారా మీ ఆధార్ బయోమెట్రిక్‌లను లాక్ చేసి మీ వ్యక్తిగత సమాచారంను సురక్షితంగా ఉంచుకోవచ్చున్నారు. అనుమానంగా ఉన్న వెబ్ సైట్‌లలో ఎట్టి పరిస్థితుల్లో మీరు మీ ఆధార్ కార్డులను అప్‌లోడ్ చేయవద్దని, మీ డేటా వినియోగానికి సంబంధించిన సంస్థలపై అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, లేదా హెల్ప్ లైన్ నెంబరు 1930 కు కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సరదాయే..కొంపముంచింది!

## ప్రాణాలు హరించేస్తున్న గోదావరి ఊబి

### జొన్నాడలో స్నానానికి దిగి ఇద్దరు యువకులు మృతి

**రాజమహేంద్రవరం బ్యూరో, మే21, ప్రభాతవార్త:** వరదలు వచ్చి గోదారమ్మ ఉగ్రరూపం దాల్చితే ఇంకేమైనా ఉందా ...ఆ ప్రమాదాలు జరిగే స్థాయి అంతా ఇంతా కాదు.. నష్టం వేరే లెవిల్‌లో ఉంటుంది.. పీక్ స్టేజీకి చేరుతుంది. ఆ ఉగ్రరూపాన్ని ఎవరైనా తట్టుకోగలరా.. అది ఊహించడానికి కష్టసాధ్యం కూడా.. అయితే వరదలు వచ్చినప్పుడు అంతగా ప్రమాదాలు, ప్రాణనష్టం జరగలేదు సరే.. కానీ నీరు లేని సమయంలోనే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం విషాదకరమైన విషయం. వేసవిలో గోదావరి పరివాహక ప్రాంతాలలో ఇటువంటి ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయి. వేసవిలో ఆటవిడుపుగా ఆహ్లాదకరంగా ఉందని భావిస్తూ గోదావరి ఒడికి వెళ్లడం సహజమే. అయితే అక్కడితే ఆగితే పర్వాలేదు. కాని నీరు లేదు కదా .. ఎంతో లోతు ఉండదని భావిస్తే మాత్రం పప్పులో కాలేసినట్లే. సరదాకని దిగితే దొంగ ఊబుల్లో చిక్కుకుని ప్రాణాలను పోగొట్టుకోవాల్సిందే. చూడటానికి అడుగు లోతులో ప్రవహించే నీరు మాత్రమే అక్కడ కనిపిస్తుంది. కాని అందులో దిగితే మాత్రం దొంగ ఊబులు మట్టు పెట్టడానికి మాటు వేసుకుని మరీ ఎదురు చూస్తాయి. అయితే ఈ ప్రమాదకరమైన ఊబుల గురించి ఆ ప్రాంతంలో ఉండే స్థానికులు తప్ప ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి తెలియదు. అందుకనే ఎక్కువ ప్రమాదాలకు ఇతర ప్రాంతాలకు చెందిన వారే గురవుతున్నారు. అందుకనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని ముందుగానే సంబంధిత పోలీసులు, స్థానికులు గుర్తించి ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేస్తుంటారు. అయినా వాటిని సైతం లెక్కచేయకుండా గోదావరిలో దిగి ప్రాణాలు కొల్పోతున్నారు. తాజాగా ఆదివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడలో ఇద్దరు యువకులు ఆ విధంగానే ఈ గోదావరిలో దిగి ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ మండలంలో అత్యధికంగా బడుగువాని లంక వద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ గ్రామానికి ఆనుకుని ఉండే సుమారు ఆరు కిలోమీటర్ల పరిధిలో అనేక పాయలు ఉన్నాయి. ఆలమూరు మండలంతో పాటు కడియం, మండపేట ప్రాంతాల నుంచి వేసవి కాలంలో ఈ గోదావరి సరదాలకు వస్తూ ఉంటారు. అనుకోకుండా ఈ దొంగ ఊబిలలో చిక్కుకుని ప్రాణాలు కొల్పోతున్నారు. అందుకనే ముందు జాగ్రత్తగా రెండు రోజుల క్రితం పలు రేవుల వద్ద పోలీసులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి అప్రమత్తం చేశారు. అయితే ఈసారి జొన్నాడలో ప్రమాదం జరగడంబాధాకరం. కొత్తపేటకు చెందిన గెద్దాడ కరణ్‌కుమార్ (22), అయినవిల్లి మండలం పెద్దపాలెంకు చెందిన మోటూరి త్రిలోక్ (18)లను గోదావరి ఊబులు ప్రాణాలుతీశాయి. ఆరుగురు యువకులు పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడానికి ఇక్కడకు వచ్చారు. అనంతరం ఆరుగురు స్నానానికి దిగారు. అందులో ఇద్దరు మృతి చెందారు. మిగిలిన నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. కేవలం ఈ గోదావరి ప్రవాహంపై వారికి ఎలాంటి అవగాహన లేకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పైగా ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఇటీవలే ఇసుక తవ్వకాలు జరిగాయి. ఆ విషయం తెలియక వారు ప్రమాదానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.



## ఎపి దళితులపై దాడులు తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి:మంద కృష్ణ మాదిగ

**విజయవాడ,మే21, ప్రభాతవార్తప్రతినిధ:** ఏపీలో దళితులపై జరుగుతున్న దారుణాలు తీవ్ర కలవరం పెడుతున్నాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ వ్యాఖ్యానించారు. విజయివాడలో జగన్ పాలనలో దళితులపై దాడులు, ప్రభుత్వ వైఫల్యాలు అనే అంశంపై రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఆ కృష్ణ మాదిగ మాట్లాడుతూ దళితులు కేసులు పెట్టినా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. దళితులు హత్యకు గురవుతున్నప్పటికి కేసులు నమోదు కావడం లేదన్నారు. దళితుల రక్షణ కోసమైనా జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. వైకాంగ్రెస్ పార్టీ పాలనలో ఎస్సీ,ఎస్టీలకు గతంలో ఎన్నడు లేనంతంగా అన్యాయం జరుగుతుం దన్నారు. రాజ్యాంగ పరంగా లభించిన హక్కులకు పొందలేని పరిస్థితి ఉందంటూ ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగ పరంగా లభించిన హక్కులను పొందలేని పరిస్థితి ఉందన్నారు. సీఎం జగన్ యుందుగా ఎస్సీలనే వంచిరాంటూ మండి పడ్డారు. జగన్ ప్రభుత్వంలో మాలలు,మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుం దన్నారు. నాలుగేళ్ల జగన్ పాలనలో 8వేల మంది ఎస్సీలపై దాడులు జరిగాయన్నారు .వైకాంగ్రెస్ పాలనలో ఎస్సీలు, 25 ఏళ్ళు వెనక్కు వెళ్ళారని వాపోయారు. ఎస్సీలంతా ఏకం కానంత వరకు సమస్యలు పరిష్కారం కావని చెప్పారు. ఈ రాష్ట్రాన్ని జగన్ పాలన నుంచి విముక్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ నేతలు వర్లరామయ్య ,నక్కా ఆనంద బాబు, కొలికపూడి శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో సీఎం జగన్‌పై విరుచుకుని పడ్డారు.



పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 22 మే 2023

# గోతులు రహదారితో ఇబ్బందులు



**దత్తిరాజేరు, మే 21 ప్రభాతవార్త :**
మండల పరిధిలో గల గర్భాం కి వెళ్లే రోడ్డు నుండి దత్తి వరకు రహదారి గోతులు పడటంతో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు తారు రోడ్డు ఉన్నప్పటికీ అడుగడుగున.పెద్ద గోతులు ఉండడం వాహనదారులు ఎప్పుడు.ఏ ప్రమాద సంభవిస్తాదని భయంతో వాహనాలు నడుపుతున్నారు రహదారి మరమ్మతులకు గురై ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తారు రోడ్డు బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# వాలంటీర్ వందన కార్యక్రమం

**రామభద్రపురం, మే 21 ప్రభాతవార్త :**
రామభద్రపురం 1,2,3 సచివాలయంలకు సంబందించిన వాలంటీర్‌లకు వందన కార్యక్రమం సోమవారం ఉదయం 9 గంటలకు రామభద్రపురం-2 సచివాలయాలవద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శంబంగి హాజరవుతున్నారు.

# పెద్ద దిక్కున కోల్పోయిన అభాగ్యుల్ని ఆదుకోండి



**పాచిపెంట, మే 21 ప్రభాతవార్త :**
శుక్రవారం మండలంలో గల పెద్దగెడ్డ రిజర్వాయర్ చేపలవేట కెళ్ళి ప్రమాదవశాత్తు పి సీతారాం మృతి చెందడంతో పిల్లలు, భార్య బిక్కుబిక్కుమంటూ ఏమితోచక తల్లడిల్లి పోతున్నారు. మృతుడు సీతారాంనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక అబ్బాయి సంతానమని గ్రామస్తులు తెలిపారు. చిన్నతనంలోనే తండ్రి పోవడంతో పిల్లల్ని ఏ విధంగా పోషించాలని తల్లి ఆవేదన చెందుతోంది. దృక్పథంతో మానవతా దృక్పథంతో ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎర్రడ్లవలస గ్రామస్తులు కోరుతున్నారు. సీతారము రిజర్వాయర్లో చేపల వేట చేసి చేపల ద్వారా వచ్చిన డబ్బులతో తమ కుటుంబ, పోషణ చేసేవాడని గ్రామస్తు తెలిపారు. ఆ ఇంటి పెద్ద దిక్కు చనిపోవడంతో భార్యా పిల్లలు అనాధలుగా మిగిలారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు. పెద్దగేడ్డ రిజర్వాయర్ నిర్మాణము వలన మడవలస ఎర్రడ్లవలస గ్రామాలు సర్వం కోల్పోయామని ఏ జీవనోపాధి లేకపోవడంతో రిజర్వాయర్‌లో చేపలు పడుతున్నట్లు తెలిపారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం



**విజయనగరం టౌన్, మే 21 ప్రభాతవార్త :**
బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బిజెపి జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్ హాజరయ్యారు. అలానే ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాల ప్రచార కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కాశిరాజు, బూత్ స్వశక్తి కరణ అమలు కమిటీ సభ్యులు ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల 19న జరిగిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే విధంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి జిల్లాలో ఆరుగురు సభ్యులతో ఒక కమిటీ వేయడం జరిగింది. అలానే ప్రతి మండలం నుండి నలుగురు సభ్యులను ఈ ప్రచార కమిటీలో నియమించాలని చెప్పడం జరిగింది. ఇప్పటికే జిల్లాలో ఉన్న ఆరు అసెంబ్లీలలో అధికారంలో ఉన్న పార్టీ, ప్రజా ప్రతినిధులు ప్రజలను నమ్మించి మోసం చేశారనే వివరాలను పొందుపరిచి అన్ని పోలీస్ స్టేషన్‌లలో ప్రజా చార్జ్‌షీట్ కార్యక్రమం నిర్వహించామన్నారు. రానున్న నెల రోజుల కార్యక్రమం వివరాలను కార్యకర్తలకు వివరింపజేసి ముందుకు తీసుకెళ్లే విధంగా యోజన చేయడం జరిగింది. అలానే ఈ సమావేశంలో రాష్ట్రం వైపు నుండి నూతన జిల్లా ఇన్‌ఛార్జి రామరాజు మొదటిసారిగా ఆదివారం ఈ సమావేశానికి విచ్చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్యులు తీగలహరనాథ్,విజయనగరం పార్లమెంట్ సంయోజక్ శ్రీ గద్దె బాబురావు, బిజెపి ప్రధాన కార్యదర్శులు దంతినాడ అప్పలచారి, ఉత్తరావల్లి మోహనరావు, పతివాడ రాజేష్, కుసుమంచి సుబ్బారావు, జిల్లా అధికారులు కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారా.. కాపు సామాజిక వర్గ ద్వేషా?

**- ఎస్సై తీరుపై భగ్గుమన్న తూర్పుకాపులు - రాజకీయాలకతీతంగా ఏకమై ఆందోళన**



**విజయనగరం టౌన్, మే 21 ప్రభాతవార్త :**
ఒక బాధ్యత గల పోలీస్ అధికారి అయి ఉండి, సామాజిక వర్గాలను కించపరిచేలా మాట్లాడటం ఎంతవరకూ సబబు కాదని.. అటువంటి వ్యక్తులు సమాజానికి ఏం న్యాయం చేస్తారని తూర్పు కాపు సామాజిక వర్గ నాయకులు ప్రశ్నించారు. తక్షణమే అతనిని విధుల నుంచి తొలగించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదించారు. తూర్పు కాపులను కించపరిచే విధంగా వ్యవహరించిన డిటిసి ఎస్ఐను విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ... ఆ సామాజిక వర్గ నాయకులు రాజకీయాలకు అతీతంగా తరలివచ్చి ఆదివారం విజయనగరంలో నిరసన చేపట్టారు. ముందుగా కలెక్టరేట్ సమీపంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు సంగంరెడ్డి బంగారు నాయుడు, నడిపేన శ్రీనివాసరావు, పాలవలస యశస్వి, రొంగలి రామారావు తదితరులు మాట్లాడుతూ... ఒక కేసు విషయంలో సంబంధం లేకపోయినా డిటిసి ఎస్ఐ ప్రకాష్ కాపు వర్గీయులపై దుర్భాషలు ఆడడమే కాక, తీవ్ర పదజాలంతో దూషించడాన్ని గర్హిస్తున్నామని అన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన ఒక ఎస్సై ఇలా నానా దుర్భాషలు మాట్లాడడం సమాజానికి తలవంపులన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తక్షణమే అతనిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఎస్పీ దీపికా పాటిల్ డీఎస్పీ స్థాయి అధికారితో విచారణకు ఆదేశించారని, స్పష్టమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో సదరు ఎస్సైపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. బాధ్యతగల ఉద్యోగి అయి ఉండి, బాధ్యతారాహిత్యంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఇదే పునరావృతమైతే తమ సంఘం బలమేమిటో నిరూపిస్తామని హెచ్చరించారు. తమ డిమాండ్ పరిష్కారం కానట్లయితే సంఘం తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో తూర్పు కాపులు అధికంగా ఉన్నారని, అంతా శాంతి కాముఖంగానే వ్యవహరిస్తారన్న విషయం గ్రహించాలన్నారు. ఎక్కడా ఎటువంటి దుర్భాషలు గానీ, దురుసు ప్రవర్తన గానీ కాపు కులస్తులలో ఉండదన్న విషయాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంఘం పెద్దలు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రచారం కోసమే అశోక్ చీప్ ట్రిక్స్

**- మహనీయుల విగ్రహాలతో రాజకీయమా?**

**- ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి**



**విజయనగరం టౌన్, మే 21 ప్రభాతవార్త :**
ప్రచారం కోసమే తెలుగుదేశం పార్టీ నాయకుడు అశోక్ గజపతిరాజు చీప్ ట్రిక్స్ ఉపయోగిస్తున్నారని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి విమర్శించారు. పూలే విగ్రహం వద్ద కావాలని తాము తాళం వేసినట్లు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని రాజీవ్‌నగర్ కాలనీ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆ మహానుభావుడు విగ్రహానికి పూలమాల వేసేందుకు అశోక్‌గజపతి రాజు తదితరులు వెళుతూ మార్గమధ్యంలో కలెక్టరేట్ సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి దండ వేసేందుకు ఆగారని.. అక్కడ ప్రహరీకి తాళం వేసి ఉండటంతో గేటుకు దండ తగిలించి ఆయన వెళ్లిపోయినట్లు తాను పత్రికల్లో చదివానన్నారు. ఈ విషయాన్ని కేవలం రాద్ధాంతం చేయాలన్న ఉద్దేశంతోనే తామేదో కావాలని మహనీయుల విగ్రహాలకు దండ కూడా వేయనీయకుండా అడ్డుకుంటున్నట్లు దుష్ప్రచారానికి తెగబడ్డారని కోలగట్ల అన్నారు. అశోక్ నైజం ఏమిటో అందరికీ తెలుసునని ఎద్దేవా చేశారు. గతంలో అమ్మవారి పండుగ సమయాన దర్శనానికి వారికి అవకాశం కల్పించలేదని ఆరోపిస్తూ పోలీస్ బీట్ వద్ద కూర్చున్న విషయం.. జిల్లా పరిషత్ సమావేశాలు సందర్భంగా ఏసీ గదులన్న కారణంగా తలుపులు మూస్తే, కేవలం ఆయన వస్తున్నారన్న అక్కసుతోనే మూసివేశామని రాద్ధాంతం చేయడం అందరికీ గుర్తుందన్నారు. నిజంగా పూలే విగ్రహానికి దండ వేయాలని అనుకున్నప్పుడు కనీసం ముందు రోజైనా అధికారులకు సమాచారం ఇస్తే వారే తాళం తీయించి ఉంచేవారని చెప్పారు. ఇటీవల ఆ విగ్రహం ఆధునికీకరణ చేపట్టి, వాటర్ ఫౌంటైన్ వంటివి ఏర్పాటు చేసి, స్వీయ చిత్రాలు తీసుకునేందుకు వీలుగా నిర్దిష్ట సమయాల్లో తెరిచి ఉంచుతున్నామని వివరించారు. కేవలం సుందరీకరణ పనులు పాడవ్వకూడదన్న ఉద్దేశంతోనే కొంత సమయం తాళం వేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయంగా వాడుకోవాలని అనుకోవడం సిగ్గుచేటు అన్నారు. మహనీయులు పట్ల తెలుగుదేశం పార్టీ వారి కంటే తమకే గౌరవం ఎక్కువగా ఉందని, అందుకే నగరంలోని పలు కూడళ్ల వద్ద వారి విగ్రహాలు నెలకొల్పుతున్నామని గుర్తు చేశారు.

**మద్యం దుకాణం తొలగించిన విషయం తెలియదా?**

ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద దండి మార్చ్ విగ్రహాలను ప్రారంభించినప్పుడే సమీపంలో ఉన్న మద్యం దుకాణాన్ని వేరే చోటకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించానని కోలగట్ల తెలిపారు. ఇప్పటికే అక్కడ మద్యం దుకాణాన్ని తరలించారని.. ఈ విషయం కూడా అశోక్ వంటి వారికి తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని, ఏం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అశోక్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన ఒక్కరే సమాజానికి మార్గదర్శకులు కాదని, ఆయన ఒక్కరే నిజాయితీపరులు కాదని, తాము నిజాయితీగానే సేవ చేస్తున్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. ఎవరి హయాంలో నియోజకవర్గ అభివృద్ధి జరిగిందో ప్రజలందరికీ తెలుసునని కోలగట్ల స్పష్టం చేశారు.

# చింతపల్లిలో బీచ్ పరిశుభ్రత కార్యక్రమం




**భోగాపురం, మే 21 ప్రభాతవార్త :**
పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల తమ బాధ్యత నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మిషన్ లైఫ్‌లో భాగంగా బీచ్‌ల పరిశుభ్రత కోసం చేపట్టిన స్వచ్ఛతా జన్‌భాగిదారి సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగ మండలం చింతపల్లి సముద్రతీరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదివారం ఉదయం ప్రారంభించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, పలు పరిశ్రమలకు చెందిన ఉద్యోగులతో కలిసి కలెక్టర్ స్వయంగా తాను కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను బీచ్ నుంచి తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిషన్ లైఫ్‌లో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేస్తూ పర్యావరణ సంబంధ అంశాలపై పలు కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. చింతపల్లిలో ఫిషింగ్ జెట్టీ నిర్మిస్తున్నందున ఆ ప్రాంతంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ తీరాన్ని పరిశుభ్రంగా రూపొందించినట్లయితే పర్యాటకంగా కూడా మంచి అవకాశాలుంటాయన్నారు. ఈ సందర్భంగా కాలుష్యం నుంచి, వ్యర్థాల నుంచి సముద్రాలను రక్షించుకుంటామని, సముద్ర జీవులకు ప్లాస్టిక్‌వల్ల కలిగే దుష్ప్రభావం ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తామని, భూమిపై జీవించడానికి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన సముద్రం కూడా ముఖ్యమని గుర్తిస్తామని, స్థిరమైన, పర్యావరణ అనుకూలమైన జీవనశైలిని అవలంబిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రతిజ్ఞ చేయించారు. తీరంలో వాక్‌తాన్ నిర్వహించి కొంత దూరం నడిచారు. పరిరక్షణపై సిగ్నేచర్ క్యాంపెయిన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఐ.బాస్కరరావు, ఎంపిడిఓ జి.రామారావు, జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం అధ్యఓడు బర్రి చిన్నప్పడు, సర్పంచ్ బి.ముసలి, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, ఎంపిటిసి మైలపల్లి తాత, మెరైన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక



**గరివిడి, మే 21 ప్రభాతవార్త :**
శ్రీరాంనగర్ ఎస్.ఆర్.జె.కళాశాల, ఎస్డీఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాలలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక రతన్‌చంద్‌నగర్ కాలనీలో ఆత్మీయ కలయిక జరిగింది. కళాశాలల గత వైభవాన్ని నెమరువేసుకున్నారు. పాత జ్ఞాపకాలను మననం చేసుకున్న పూర్వ విద్యార్థులు కళాశాలల గత వైభవాన్ని సాధనకు తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు సుబోధ్‌కుమార్ ప్రతినిధులు కుప్పిలి చంద్రమౌళి పట్నాయక్, ఉప్పు శ్రీనివాసరావు, రాధాకృష్ణ, మురళి, కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, మజ్జి బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. మౌళి, సుబోధ్‌కుమార్ తదితరులు కళాశాల యాజమాన్యం దుశ్శాలువతో సత్కరించింది.

## సీతారాములను దర్శించుకున్న కేసలి అప్పారావు



**నెల్లిమర్ల, మే 21 ప్రభాతవార్త :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ఆదివారం సందర్శించారు. సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి శ్రీనివాసరావు, అప్పారావు కుమారుడు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**శృంగవరపుకోట, మే21 (ప్రభాత వార్త) :**
విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్, విజయనగరం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఎస్.కోట శ్రీవెంకటటేశ్వర మెడికల్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 145 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి శస్త్ర చికిత్సలకు ఎంపికైన 55 మందికి విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆశుపత్రిలో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఆపరేషన్ అనంతరం రోగులను తిరిగి వారి స్వగ్రామాలకు పంపిస్తామని ఫౌండేషన్ సిబ్బంది తెలిపారు.

# నాడు-నేడు పనులు తనిఖీ చేసిన కలెక్టర్



**పార్వతీపురం/ జియ్యమ్మవలస, మే21 (ప్రభాత వార్త) :**
జియ్యమ్మవలస మండలం పెద బుడ్డిడి పాఠశాలలో జరుగుతున్న రెండో విడత నాడు-నేడు పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. పెడబుడ్డిడి పాఠశాలలో రూ.65.15 లక్షలతో పనులు మంజూరు చేయగా వాటిలో రెండు అదనపు తరగతి గదులకు రూ.23.34 లక్షలు, నాడు-నేడులో పది అంశాలను సమకూర్చుటకు రూ.41.81 లక్షలు ఉన్నాయి. పనుల నాణ్యతలో రాజీపడరాడని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నాడు-నేడులో చేపట్టాల్సిన పది అంశాలను పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదనపు తరగతి గదుల పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అందించాలని ఆయన అన్నారు. పనులు చక్కగా ఉండాలని, పాఠశాల ఆహ్లాదకర వాతావరణంలోకి మారాలని తద్వారా విద్యార్థులు ఆకర్షితులు కావాలని ఆయన పేర్కొన్నారు. పనులు వేగవంతంగా పూర్తి కావడానికి జిల్లా విద్యాశాఖ అధికారి, ఏపిఎం, ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటి సభ్యులు సమన్వయంతో పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి నాడు-నేడు పనులు చేపట్టిందని, వాటిపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.

**సకాలంలో పుస్తకాలు పంపిణీ చేయాలి :**

అన్ని పాఠశాలలకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, జగనన్న కానుక కిట్లు పంపిణి కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జియ్యమ్మవలస పాఠశాలలో ఇప్పటికే చేరిన పుస్తకాలు, జగనన్న కానుక కిట్లు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందస్తు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పాఠశాలలు పునః ప్రారంభం వెంటనే పంపిణి జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు అభినందనీయం

**- డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర**



**మెంటాడ, మే 21 ప్రభాతవార్త :**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ ఊహించిన దానికంటే ఎక్కువ సేవలు అందిస్తుందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తూ ఇంటి ముందుకే సేవలు అందిస్తున్న వాలంటీర్లకు వందనం అభివందనం అని డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర అన్నారు. ఆదివారం మండలంలోని కుంటినవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వాలంటీర్లను అభినందించి ఉత్తమ వాలంటీర్లకు పలు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని తలపించేలా గ్రామసచివాలయ వ్యవస్థతో పాటు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన ఆశయాలు నెరవేర్చే గొప్ప సైనికుల వాలంటీర్లు వారి సేవలను ప్రజలకు అందిస్తున్నారని వాలంటీర్లు కొనియాడారు. అనంతరం ఉత్తమ వాలంటీర్లకు సేవా మిత్రా, సేవ వజ్రా, సేవ రత్న, అవార్డులను ప్రధానం చేసి వారిని సత్కరించారు. ఇలాగునే ప్రతి వాలంటీరు ప్రభుత్వ ఆశయాలను ప్రభుత్వ ఆలోచనలను ప్రజల వద్దకు చేర్చి ఈ ప్రభుత్వాన్ని విషయపదంలో నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ సారిక ఈశ్వరరావు సీనియర్ నాయకులు పోరుపి రెడ్డి అప్పలనాయుడు, బాయి అప్పారావు, బొడ్డు బుచ్చియ్య, మండల సచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాథ్, వైసీపీ సీనియర్ నాయకులు, ఎంపీడీవో త్రివిక్రమ రావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, పలు గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మెంటాడ

**జిల్లా రజక సంఘం అధ్యక్షుడు**

# మరిశర్ల దుర్గారావు మరణం తీరని లోటు



**విజయనగరం, మే 21 ప్రభాతవార్త :**
జిల్లా రజక కుల సంఘం అధ్యక్షుడు మరిశర్ల దుర్గారావు మరణం రజకుల కుటుంబీకులకు, బిసి లకు తీరని లోటు అని రాష్ట్ర రజక కుల సంఘం అధ్యక్షుడు కేతిగుట్ల సుబ్బారాయుడు అన్నారు. దుర్గారావు ఇటీవల మరణించిన నేపథ్యంలో నగరంలోని లేడీస్ రిక్రియేషన్‌క్లబ్‌లో విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లా సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత దుర్గారావు చిత్రపటానికి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, కుటుంబీకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారాయుడు మాట్లాడారు. స్వర్గీయ దుర్గారావు సంఘం జిల్లా అధ్యక్షుడుగా సుమారు 30 సంవత్సరాలు పాటు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన రజకులకు, జిల్లాలోని బిసిలకు ఎన్నో సేవలు అందించారన్నారు. నగరంలో దుర్గారావు జ్ఞాపకార్థం కమ్యూనిటీ హాలునిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు మాట్లాడుతూ స్వర్గీయ దుర్గారావు ఆశయాల సాధనకు తామంతా ముందుకు వెళ్తామని అన్నారు. జిల్లాలో ఏ సమస్య ఉన్నా జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి జంపా చిన్న మాట్లాడుతూ రజకులు సంఘటితంగా ఉండాలని అన్నారు. ఈ సంస్మరణ సభలో వెలిగాపు విజయలక్ష్మి,బిసి సంఘాల నాయకులు చోడి ఆదినారాయణ,రామేశ్వరపు రామారావు,మజ్జి అప్పారావు, కిల్లంపల్లి ఆచారి తదితరులు మాట్లాడారు. దుర్గారావు సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దప్పు శ్రీను గీతాలాపన చేశారు. కార్యక్రమంలో సంఘం సలహాదారులు చెల్లారావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



**పురపరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ**

**నెల్లిమర్ల నగర పంచాయితీ**

| | | |
|---|---|---|
| 1. మొత్తం పనులు : 24 (1st Call - 6 No's, 2nd Call - 6 No's & 4th Call - 12 No's) | | 2. మొత్తం పనుల విలువ : రూ. 73.54 లక్షలు |
| 1. బిడ్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది | : | 20.05.2023 సమయం 10.30 AM |
| 2. బిడ్ డౌన్ లోడింగ్ ముగింపు తేది | : | 05.06.2023 సమయం 03.00 PM |
| 3. చివర తేది & సమయం బిడ్స్ స్వీకరణ కొరకు | : | 05.06.2023 సమయం 04.30 PM |

Note : Any Addendum / Corrigendum / Bid Clarification / Time Extension shall be issued on the website only. Separate press notification shall be issued

తదుపరి వివరముల కొరకు సంప్రదించండి : http://tender.apeprocurement.gov.in
Contact Number : 9177687657

కమీషనరు
నెల్లిమర్ల నగర పంచాయితీ

# 27న మెగా రక్తదాన శిబిరం

## – కోలగట్ల జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు
## – వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు




**విజయనగరం టౌన్, మే 21 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి, విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినం సందర్భంగా ఈ నెల 27న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు ప్రకటించారు. ఆదివారం నగరంలోని ఉప సభాపతి కోలగట్ల నివాసం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి దృష్ట్యా రక్త కొరతను అధిగమించేందుకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏటా మాదిరిగా ఈసారి కూడా వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. 28వ తేదీన దేవాలయాల్లో పూజలు, అన్నదానం, ఆసుపత్రి, ప్రేమ సమాజంల వద్ద రొట్టెల పంపిణీ తదితర వాటితో పాటు.. ప్రజల ఆకలిని తీర్చేందుకు ఆరో ఫుడ్ కోర్టును నగరంలోని కొత్తపేట వద్ద ప్రారంభించనున్నామని చెప్పారు. అదే రోజు ఉదయం అభిమానుల సమక్షంలో ఉప సభాపతి నివాసం వద్ద కేక్ కటింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. స్వామి అన్నయ్య పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు, కార్యకర్తలెవరూ ఫ్లెక్సీలు, హోర్డింగులు కట్టవద్దని విజ్ఞప్తి చేశారు. పూర్తిగా సేవా కార్యక్రమాలే చేపడదామని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జోనల్ ఇన్‌ఛార్జిలు డాక్టర్ వి.ఎస్. ప్రసాద్, ముద్దాడ మధు, కంటుబుక్త తవిటి రాజు, అల్లు చాణక్య, బాల బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

# సమాజానికి దిక్సూచి బ్రాహ్మణులు

## – ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కోలగట్ల



**విజయనగరం టౌన్, మే 21 ప్రభాతవార్త :**

సమాజానికి బ్రాహ్మణులు దిక్సూచి వంటి వారిని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ఆరోగ్య గాయత్రి ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక రాజీవ్ నగర్ కాలనీ వద్దనున్న గాయత్రి భవన్‌లో ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారికి సాయం చేసే మంచి గుణం బ్రాహ్మణులకు ఎప్పుడూ ఉంటుందన్నారు. తన వృత్తి రాజకీయాలు అయినా, సమాజ సేవ అంటేనే ఇష్టమని, అందుకే మొదటి నుంచి ప్రజాసేవకే అంకితమయ్యానని గుర్తు చేశారు. పేదవారిని ఆదుకునేందుకు బ్రాహ్మణ సమాఖ్య సభ్యులంతా వైద్యం, విద్య వంటి వాటికి సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. మీలో ఒకడిగా తానూ ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. కొన్ని రుగ్మతల విషయంలో ఆరోగ్యశ్రీకి అవకాశం ఉండదని, అటువంటి కేసుల విషయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి వచ్చేలా తనవంతుగా తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో అవినీతి, లంచగొండితనం లేని పాలన అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అనంతరం బ్రాహ్మణ సమాఖ్య నిర్వహిస్తున్న ఆరోగ్య గాయత్రి ఉచిత వైద్యశాలకు ఆర్థిక తోడ్పాటు కోసం తన వంతు సహాయంగా రూ.10 వేల విరాళాన్ని ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు బాబూజీ, గౌరవ అధ్యక్షులు డాక్టర్ శ్రీకాంత్, రమణమూర్తి, వెంకటరావు, అచ్యుతరామయ్య, రాంజీ, సూర్యలక్ష్మి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# ఈనెల 23న జాబ్‌మేళా కార్యక్రమం

**విజయనగరం, మే 21 ప్రభాతవార్త :**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా ఇంటర్, డిగ్రీ, ఐటిఐ (ఫిట్టర్), ఎం.ఎస్.సి ఆర్గానిక్స్, ఎనలిటికల్ కెమిస్ట్రీ కోర్సులలో ఉత్తీర్ణత సాధించి వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 23వ తేదీ ఉదయం 9 గంటల నుంచి ప్రభుత్వ సాంస్కృత కళాశాల వద్ద జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులు తమ వివరాలను డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు ఎపిఎస్ఎస్‌డిసి డాట్ ఇన్ వెబ్‌సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకుని, రిఫ్‌రెన్స్ నెంబర్‌తో పాటుగా రెస్యూమ్, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజనల్, జెరాక్ష్ ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

# ఎస్‌డిజి సర్వేను త్వరితగతిన పూర్తి చేయండి

## – ఎంపిడిఓ వెంకటరమణ



**వీరఘట్టం, మే 19 ప్రభాతవార్త :**

మండలంలో ఎస్‌డిజి సర్వేను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని ఎంపిడిఓ వై.వెంకటరమణ ఆదేశిం చారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.మహిళా గర్భిణీలకు సంబంధించి ఇంకనూ 276ను ఎఎన్ఎంలు సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. అలాగే మహిళాపోలీస్, ఎఎన్ఎంలు కలిసి మరో 27 సర్వేలను పూర్తి చేయాలన్నారు. అలాగే 0–5 సంవత్సరాల్లోపు వారికి 1278 మందికి మహిళా పోలీసులు సర్వేను చేయాల్సి ఉందన్నారు. 6–19 సంవత్సరాల వయస్సు వారికి వెల్ఫేర్ అసిస్టెంట్‌లు సర్వేను పూర్తి చేసి జిల్లాలో ముందంజలో నిలవాలన్నారు. వారి వారిఆరోగ్య సమస్యలను పూర్తిగా గుర్తించి ప్రభుత్వ నిబంధనలు మేరకు పూర్తి చేయాలన్నారు. వైద్యులతో సంయుక్తంగా ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ఆదేశాలు ఇచ్చినట్లు ఎంపిడిఓ గుర్తు చేశారు.

# బ్లేడుతో వ్యక్తిపై దాడి



**రేగిడి, మే 21 ప్రభాతవార్త :**

మండలం సంకిలి గ్రామానికి చెందిన కర్రి రమణపై పాలకొండ పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ అనేవ్యక్తి బ్లేడుతో దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే... రమణ లక్ష్మినారాయణ వీరిద్దరి మధ్య ఆర్థిక పరమైన లావాదేవీలు ఉన్నట్లు భోగట్టా. అయితే ఆర్థికపరమైన లావాదేవీల విషయంలో వీరిద్దరికీ ఘర్షణ జరగడంతో పాలకొండకు చెందిన లక్ష్మినారాయణ అనే వ్యక్తి సంకిలి గ్రామానికి చెందిన రమణపై బ్లేడుతో దాడి చేశాడు. రమణకు తీవ్ర గాయాలు కావడంతో రాజాంలో ఓ ప్రైవేటు హాస్పిటల్‌కి మెరుగైన వైద్యం కోసం తరలించారు. రమణ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మన్యంలో భారీ వర్షం

**సీతంపేట, మే 21 ప్రభాతవార్త :**

మండల కేంద్రం సీతంపేటతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. ఒక పక్క ఏజెన్సీలో ఎండ వేడిమి 45 డిగ్రీలు ఉంటుంది. అయితే గడచిన రెండు రోజుల వ్యవధిలో సాయంత్రం సమయంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం కురుస్తోంది. ఆదివారంమన్యం ప్రాంతంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షం కురిసింది. ఈవర్షంతో ఎండ వేడిమితో అల్లాడుతున్న గిరిజన ప్రాంత వాసులకు కొంత ఉపశమనం కలగినట్లయ్యింది.

# గిరిజన కుటుంబానికి రూ.2 లక్షలు ఆర్థిక సహాయం



**వీరఘట్టం, మే 21 ప్రభాతవార్త :**

గిరిజన కుటుంబానికి సిఎం ఆర్థిక సహాయ నిధుల నుంచి విడుదలైన రెండు లక్షల రూపాయల చెక్కును ఆదివారం మండలంలోని వండువ గ్రామంలో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి చేతుల మీదుగా అందజేశారు. సీతంపేట మండలం వజ్జాయిగూడ సచివాలయం పరిధి వజ్జాయిగూడ పంచాయతీలో గతనెల ఏప్రిల్ 18వ తేదీన ఎగువ వజ్జాయిగూడ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నోటి క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న సవర భుగన్న అనేవ్యక్తి శాసనసభ్యులు దృష్టికి తన బాధను తెలియపరిచారు. దీనిపై స్పందించిన స్థానిక శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి సవర భూగన్నకు ముఖ్యమంత్రి వారి సహాయం నిధి నుంచి విడుదలైన చెక్‌ను నేడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# నేడు ఐటిడిఎలో స్పందన

**సీతంపేట, మే 21 ప్రభాతవార్త :**

స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ప్రతివారం మాదిరిగానే నేటి సోమవారం కూడా స్పందన కార్యక్రమం యధావిధిగా నిర్వహించనున్నట్లు ఐటిడిఎ అధికారులు తెలిపారు. స్పందనకు ఐటిడిఎ పిఓ కల్పనకుమారి అందుబాటులో ఉంటారని, పలు సమస్యలు పరిష్కారం కకోసం గిరిజనులు ఐటిడిఎ స్పందనలో వినతులు సమర్పించవచ్చని తెలిపారు.

# స్వర్గీయ రామునాయుడు ట్రస్టు సేవలు ఆదర్శనీయం

## – జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు



**నెల్లిమర్ల, మే 21 ప్రభాతవార్త :**

మరణించిన వ్యక్తుల పేరిట ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి సామాజిక సేవా కారక్రమాలు చేపట్టడం గొప్ప సాంప్రదాయమని జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని చినబూరాడపేటలో మాజీ సర్పంచ్, పిఎసిఎస్ మాజీచైర్మన్ నడిపల్లి రాము నాయుడు స్మారకంగా ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా ట్రస్టు చైర్మన్ పిఎసిఎస్ ప్రస్తుత చైర్మన్ కోట్ల పైడినాయుడు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటయింది. ఈ చలివేంద్రాన్ని జెడ్‌పిటిసి సన్యాసినాయుడు ఆదివారం లాంఛనంగా ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, పాదచారులకు, వాహనచోదకులకు తన చేతితో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి సన్యాసినాయుడు మాట్లాడుతూ వేసవి లో ఎండవేడిమి నుంచి రక్షించుకునేందుకు ఎప్పటికప్పుడు మంచినీరు, మజ్జిగ, నిమ్మకాయ నీరు, కొబ్బరి నీరు తాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. లేదంటే వడదెబ్బకు గురై ప్రాణాపాయ పరిస్థితికి చేరుకునే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా స్వర్గీయ నడిపల్లి రామునాయుడు పేరిట ట్రస్టు చైర్మన్, కొండవెలగాడ పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ తరహా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు కోట్ల పైడినాయుడుతో పాటు ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాధం, బూరాడపేట సర్పంచ్ బెల్లాన రామారావు, చంద్రంపేట సర్పంచ్ కర్రోతు వెంకటరమణ, ఎంపీటీసీ వాల్లె అప్పలనాయుడు, చినబూరాడపేట వైస్ సర్పంచ్ మక్కువ వెంకటరమణ, మక్కువ రమణ, కోట్ల సామాలప్పడు, కోట్ల సత్యారావు, కోట్ల కృష్ణ, సంగంరెడ్డి రామునాయుడు, యువకులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణయే పరమావిధిగా భావించిన తిరుపతిరావు



**పాచిపెంట, మే 21 ప్రభాతవార్త :**

విధి, నిర్వహణలో భాగంగా నిరంతరం అలుపు సొలుపు లేకుండా శాస్త్ర స్థాయిలో రైతులకు సాంకేతికంగా సూచన సలహాలు ఇస్తూ మండలంలో గల వీధి గ్రామాల రైతులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుని రైతులకు మేలు కలిగించ విధంగా వ్యవసాయ సాగు మెలికవ రైతులకు అవగాహన కల్పించిన ఏకైక మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అనీ పలువులూరు పలువురు రైతులు నోటా వినిపిస్తుంది. పాచిపెంట మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అధికారి నిరంతరం ప్రభుత్వ సెలవులు కూడా పరిగణలో తీసుకోకుండా క్షేత్రస్థాయిలో వారి స్థాయిలో రైతులకు సూచన సలహాలు ఇవ్వడంతో పాటు రైతు భరోసా కేంద్రాల వలన రైతులకు వచ్చే లాభాలను ప్రతి రైతుకు అవగాహన కలిగించే విధంగా తమ సిబ్బంది ద్వారా తెలియజేస్తూ ప్రతి రైతు నోట్లో నాలికగా ఉన్నటువంటి అధికారి మండల వ్యవసాయ అధికారిని చెప్పవచ్చు. ఈ అధికారికి తెలియని గ్రామం రైతు తెలియకపోవడం అంటూ ఉండదు. తన విధి నిర్వహణలో క్రమశిక్షణ నిరంతరము క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ అదేవిధంగా రైతు భరోసా కేంద్రంలో పనితీరు పర్యవేక్షణలో ఈయన ముందు ఉంటారని చెప్పవచ్చు. ప్రస్తుత రోజులకు అనుగుణంగా రైతులకు వ్యవసాయ సాగు అనుకూలంగా ఎరువులు పురుగుల మందులు లేకుండా ప్రకృతి సిద్ధంగా వ్యవసాయం సాగు సాగుపై మెలకువలు అవగాహన కల్పించడంలో సిద్ధవస్తుడను చెప్పవచ్చని పలువురు రైతులు తెలిపారు. అదేవిధంగా రైతులకు ప్రబుత్వం నుండి రావలసిన సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అద విధంగా తమ వంతు సహాయం నిర్లక్ష్యం చేయకుండా రైతులకు అందుబాటులో ఉంటారు. మండలంలో వివిధ పంచాయతీల్లో రైతు భరోసా కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ నిరంతరము విధి యే పరమావధిగా భావించి, తన వృత్తి ధర్మన్ని పాటించిన ఏకైక వ్యక్తి ఈయనే అని చెప్పవచ్చు. ఎంతోమంది రైతులు అభిమానాన్ని చూడగొన్న కొల్లి తిరుపతిరావు సేవల అమోఘమని అమోఘమని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తెలిపారు.

# నేటి నుండి శ్రీ పెంట పోలమ్మ పండగ మహోత్సవాలు



**బలిజిపేట, మే 21 (ప్రభాత వార్త) :**

మండలంలోని వెంగాపురం గ్రామంలో నేటి నుండి మూడు రోజుల పాటు శ్రీ పెంట పోలమ్మ గ్రామ దేవత పండుగ మహోత్స వాలు ఘనంగా జరగనున్నాయి. గ్రామ సర్పంచ్ గులిపల్లి అమ్మడమ్మ, ఎంపీటీసీ గులిపల్లి మురళీకృష్ణ, గ్రామ దేవత పండుగ మహోత్సవ పూజారి కిల్లాడ గోపి నాయుడు ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు గత మూడు వారాలుగా జరుగుతున్నాయి. 42 సంవత్సరాల క్రితం జరిగిన గ్రామ దేవత పండుగ నేడు బంధుమిత్రులతో కలిసి మరలా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నదని ప్రజలు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామదేవతకు సంబంధించిన ఘటాలు తిరు వీధి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుని బుధవారం అనుపోత్సవ కార్యక్రమాన్ని జరుపుకుంటామని సర్పంచ్ అమ్మడమ్మ తెలిపారు.

# డాక్టర్ ఎం.సత్యనారాయణమూర్తి విజయాలకు ప్రముఖులు అభినందనలు





**బొబ్బిలి, మే 21 ప్రభాతవార్త :**

ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ ఎం.సత్యనారాయణమూర్తికు ప్రముఖులు అభినందనలు తెలిపారు. సుమారు 25 సంవత్సరాలుగా ఏ సేవా కార్యక్రమానికైన తనదైనశైలిలో స్పందించి సహాయ కార్యక్రమాలు చేస్తూనే ఉంటారు. వారిలో సేవా తత్పరత బాగా ఇమిడి ఉందని పలువురు బాబాభక్తులు కూడా వారిని అభినందిస్తున్నారు. డాక్టర్ వృత్తిలో అనేక సేవ కార్యక్రమాలు చేసి పలువురు మన్ననలు పొందారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు జర్నలిస్టులు





**బొబ్బిలి, మే21 (ప్రభాత వార్త) :**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధుల్లా జర్నలిస్టులు పనిచేస్తున్నారని ఆర్ఎస్ఎస్ పార్వతీపురం మన్యం మన్యం జిల్లా అధ్యక్షుడు పెంట స్వామినాయుడు, జన్నలిస్టు రేగులవలస వ్యాస్‌బాబు అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బొబ్బిలి విద్యాన్ జూనియర్ కాలేజీలో నారద జయంతి సందర్భంగా సాక్షి ఆర్‌సీ ఇన్‌ఛార్జి రేగులవలస వ్యాస్‌బాబు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి రవిశంకర్, సోషల్‌మీడియా ప్రతినిధి చెలికాని కేశవలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మీడియా ప్రతినిధుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాగాల మోహనరావు, మార్పిన రాజశేఖర్, గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ, ఆర్‌డి పాత్రో, శిర్లాం శంకరరావు, రాజమహంతి మోహన్ తేజ, ఆదిత్య, కళాభారతి ప్రతినిధి నంబియార్ వేణుగోపాలరావు, ముట్నూరు వేణుగోపాలరావు, ఎస్ఎస్ఎం రమేష్, ఉమామహేష్, గులిపల్లి సురమౌళి, హిందూ చైతన్య వేదిక ప్రతినిధులు అనిల్, రవి, పట్టణ పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తరగతులను పరిశీలించిన డిఇఓ



**కురుపాం, మే 21 ప్రభాతవార్త :**

కురుపాం కెజిబివిలో ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థినిలకు ప్రత్యేక తరగతులు నిర్వహణను డిఇ నిమ్మక ప్రేమ్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ అందరు చక్కగా చదివి సప్లమెంట్రీ పరీక్షలలో ఉత్తీర్ణులవ్వాలని సూచించారు. విద్యార్థినిలతో కలిసి టిఫిన్ చేయడం జరిగింది. కురుపాం మండలంలోని జగనన్న విద్యాకానుక మండల స్టాక్ పాయింట్‌ను సందర్శించారు. జివికెకి సంబంధించి ఇంతవరకు మండల పాయింట్‌కి 32,512 పాఠ్యపుస్తకాలు, బాలికల యూనిఫామ్ వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాకాధికారి ఎన్.సత్యన్నారాయణ, కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శంకరరావు, కెజిబివి ప్రత్యేక అధికారిని ఐ.కిరణ్ కుమారి, సిఆర్‌పి నరేష్ పాల్గొన్నారు.

# విద్యా కానుకల్లో నాణ్యత లోపిస్తే క్షమించేది లేదు



**లక్కవరపుకోట, మే 21 ప్రభాత వార్త :**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థి విద్యార్థినీలకు ప్రభుత్వం అందిస్తున్న విద్యాకానుకలోని 9 రకాల వస్తువులలో నాణ్యత లోపిస్తే క్షమించేధీ లేదని వీటిని సప్లై చేసే వారిపై దృష్టి పెట్టి ప్రతి వస్తువును క్షుణ్ణంగా పరిశీలించాలని రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎల్.కోట వచ్చిన ఆయన ఎల్.కోట మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన జగనన్న విద్యా కనుకకు సంబంధించిన వస్తువులను పరిశీలించారు. ముఖ్యంగా యూనిఫామ్‌ని క్షుణ్ణంగా తనిఖీ చేసారు. ఆయనే పొడవు, వెడల్పు, నాణ్యతను టేపుతో కొలిచి మరీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యాశాఖ అధికారులు సిఆర్‌పిలతో మాట్లాడుతూ విద్యాకనుకల్లో నాన్యత లేదనిపిస్తే దాని ఫోటో తీసి వెంటనే తన వాట్సాప్ నెంబర్‌కి పంపించి సమాచారం ఇవ్వాలని, తప్పును ఎవ్వరు సమర్ధించ కూడదని ప్రభుత్వం పేద విద్యార్థులకు మంచి చెయ్యాలనే సంకల్పంతో ఇస్తున్న విద్యాకానుక నాణ్యతగా ఉండాలని, అందుకే పంపిణీ దారులకు ఒక్క పైస్ కూడా బాకీ లేకుండా మొత్తం చెల్లిచడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో రాజి లేకుండా నాణ్యత పాటించాలని సూచిం చారు. ఈ నాడు-నేడు పేజ్-2 పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రామలింగేశ్వరరావు విద్యాశాఖ డీఈ ఏజెఎం ఈఓ కూర్మారావు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ధర్మకుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా టిడిపి నాయి బ్రహ్మ కార్యదర్శిగా బెల్లాన



**గుర్ల,మే 21 ప్రభాత వార్త :**

జిల్లా టిడిపి పార్టీ నాయి బ్రహ్మణ జిల్లా కార్యదర్శిగా తెట్టంగి గ్రామానికి చెందిన బెళ్ళాన సత్యనారయణ నియిమి తులయ్యారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల పార్టీ నేతలు వెన్నె సన్యాసి నాయుడు, చణమల్ల మహేష్, తిరుమల రాజు కిరణ్ కుమార్, నాగుల పల్లి నారాయణ రావు, తదితరులు ఆయన ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా నాయిబ్రాహ్మణ కమిటీలో స్థానం కల్పించిన జిల్లా టిడిపి నేతలు, మండల పార్టీ కేడర్‌కి అభినందనలు తెలియజేశారు. పార్టీలో తనవంతు కీలక పాత్ర పోషించి తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

# బాసంగిలో ఏనుగులు.. భయపడుతున్న ప్రజలు



**కురుపాం, మే 21 ప్రభాతవార్త :**

ఏనుగులు గుంపు జియ్యమ్మవలస మండలం బాసంగి గదబవలస ముంపు ప్రాంతంలో సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. కొమరాడ మండలంలో సంచరించిన ఏనుగులు జియ్యమ్మవలస మండలానికి చేరుకున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఏనుగులు పంటలు నాశనం చేస్తున్నాయని వాటిని అటవీ ప్రాంతంలోకి తరలించాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఏనుగుల వద్దకు ఎవరు వెళ్లవద్దని , కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## చంద్రబాబు నాయుడు మీటింగ్‌తో

# వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు



**కొత్తవలస మే21 (ప్రభాత వార్త) :**

చంద్రబాబునాయుడు మీటింగ్ చూసిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు గుండెల్లో గుబులు మొదలైందని డీటీపీ నాయకుల వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కొత్తవలస టీడీపీ కార్యాలయంలో కొత్త వలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ ఆధ్వర్యంలో టీడీపీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు పాల్గొన్నారు. మొన్న జరిగిన శృంవరపుకోటలో టీడీపీ ఇన్‌ఛార్జి కోళ్ళ లలిత కుమారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశానికి వచ్చిన జనాలను చూసి ఓర్వలేక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెల్లో గుబులు పుడుతోందని అయన అన్నారు. ఈ నాలుగేళ్లలో శృంగవరపుకోట నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి జరిగిందా అని విమర్శించారు. కోళ్ల శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్సీ రఘు రాజు, కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడు బాబు మాట్లాడిన మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయన్నారు. 14 ఏళ్ల ముఖ్య మంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడును నువ్వు అని సంబోధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వారు నాడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకపోవగా చంద్ర బాబు నాయుడు చేసిన అభివృద్ధి లేదని వారు విమర్శించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రమేష్, నక్కరాజు రాము, కొరుపోలు అప్పారావు, లాలం అర్జునరావు, పొత్నూరు రత్నాజీ తదితదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభించిన డాక్టర్ ఎస్ఎ రెహ్మాన్

## 31న బహుమతి ప్రదానం చేయనున్న ఆడారి ఆనంద్‌కుమార్

జగదాంబ, మే 21, ప్రభాతవార్త



89వ వార్డు యువ నాయకులు ఐతమ్‌శెట్టి గోపి జన్మదినోత్సవం ఈనెల 31వ తేదీన జరగనున్న సందర్భాన్ని పురస్క రించుకుని ఆదివారం 42 టీమ్‌లతో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీలు విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ ఎస్.ఎ.రెహ్మాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్సాహానికి శారీరక ధృడత్వానికి ఉపయోగపడతాయని తెలిపారు. మొదటిరోజు మొట్టమొదటి మ్యాచ్‌ను తొలి బంతిని బెహరా భాస్కరరావు వేయగా క్రికెట్ బ్యాట్‌తో ఎదుర్కొని క్రీడా పోటీలను డాక్టర్ రెహ్మాన్ ప్రారంభించారు. 42 జట్లతో జరుగుతున్న ఈ క్రీడాపోటీలు యొక్క ఫైనల్స్ మే 31వ తేదీన జరగనున్న బహుమతి ప్రదానంలో ముఖ్యఅతిధిగా



ఎవి ఎంఎన్ ఎంఇడి సి, సమన్వయకర్త విశాఖ పశ్చిమ నియోజకవర్గం వారి చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరుగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, మాజీ కార్పొరేటర్ అయితం శెట్టికోటేశ్వరరావు జిల్లాప్రధాన కార్యదర్శి ఆళ్ళ పైడిరాజు, సచివాలయ క్లస్టర్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామినాయుడు, 90వ వార్డు సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ వారి పట్ల ప్రేమను పంచుదాం

## అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యంజలి క్యాండిల ర్యాలీ

## -క్యాండిల్ ర్యాలీని ప్రారంభించిన డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ పి.జగదీశ్వరరావు




మధురవాడ, మే 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యంజలి దినంను పురస్కరించుకుని జిల్లావైద్య ఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి క్యాండిల్‌ర్యాలీని నిర్వహించారు. ఈ క్యాండిల్ ర్యాలీ విప్రో జంక్షన్ మీదుగా రామాటాకీస్ వరకు కొనసాగింది. అక్కడ నుంచి తిరిగిమళ్ళీ జిల్లావైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరకు చేరుకుంది. ఈ ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ బలమైన సమాజాన్ని నిర్మించడానికి, హెచ్ఐవితో జీవిస్తున్న వారిపట్ల ప్రేమ, సంఘీభావాన్ని విస్తరించుకుందామన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యంజలి దినం అనేది 1983లో ప్రారంభమై ప్రతి సంవత్సరం మే నెలలో 3వ ఆదివారం ఈ కార్యక్రమాన్ని 115 దేశాలలో సుమారు 1200 కమ్యూనిటి సంస్థల ద్వారా నిర్వహించబడుతుంది. ఇది 40వ అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యాంజలి దినం. ఈ సంవత్సరం హెచ్ఐవితో జీవిస్తున్న వారిపట్ల ప్రేమను పంచుదామన్నారు. మరణించిన వారిపట్ల సంఘీభావం తెలుపుదామని పిలుపునిచ్చారు. కమ్యూనిటీలను బలపరచుదామనే నినాదంతో ఈ స్మారక దినాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవి/ఎయిడ్స్‌తో చనిపోయినవారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు, హెచ్ఐవి/ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారికి మేమున్నామనే భరోసా కల్పించడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం: ఈ కార్యక్రమంలో భాగంగా సమాజంలో హెచ్ఐవి,ఎయిడ్స్ గురించి సామాజిక స్పృహను పెంచడాఇకి, ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి/ఎయిడ్స్‌తో నివసించే 33 మిలియన్ల మంది ప్రజలు 'అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యంజలి దినంను పురస్కరించుకుని ప్రపంచ స్థాయిలో సంఘీభావం తెలపడం హెచ్ఐవి/ఎయిడ్స్‌తో నివసించే వారిపట్ల కళంకం, వివక్షలేనిజీవితాన్ని జీవించే హక్కు కల్పించడం షోషల్ మీడియా, ఫస్‌బుక్,ట్విట్టర్‌లో కేండిల్‌లైట్ మెమోరియల్‌డే-2023 అనిట్యాగ్ చేసి మీ అనుభవాన్ని పంచుకోవడం. ఈ ర్యాలీలో డాక్టర్ రామారెడ్డి నాగభూషణం, శైలజ, బద్రిశ్రీనివాస, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సిబ్బంది, ఎయిడ్స్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నారా లోకేష్‌బాబు పాదయాత్రలో తిలకందిద్ది ఆహ్వానించిన మహిళలు

జగదాంబ, మే 21,ప్రభాతవార్త



టిడిపి యువనేత నారా లోకేష్‌బాబు యువగళంకు మద్దతుగా విశాఖ దక్షిణ నియోజకవర్గం పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి చక్రవర్తి, జివిఎంసి 33వ వార్డుక్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి నంద్యాల పార్లమెంట్‌పరిధిలో గల బనగానపల్లి నియోజకవర్గం వెళ్లి నారా లోకేష్‌బాబు పాదయాత్రలో పాల్గొన్నారు. యువగళం పాదయాత్రలో యువతే కాకుండా మహిళలు పెద్దఎత్తున పాల్గొని ప్రతి గడప వద్ద విజయతిలకం దిద్ది, హారతులు ఇచ్చి పూలదండలతో ఆహ్వానించారు. మన రాష్ట్ర సిఎం జగన్ 2019 ఎలక్షన్‌లో వాగ్దానం చేస్తూ మా ప్రభుత్వం వచ్చిన పిదప యువతకు జాబు క్యాలెండర్ రిలీజ్‌చేసి యువతకు ఉపాధి అవకాశం కల్పిస్తున్నానన్నారు. అదే ఇప్పుడేం కనబడుటలేదని ఆయన ఎద్దేవా చేసారు.ఇప్పటి వరకునడిచిన మొత్తం దూరం 13312 కి.మీ 107వ రోజు పాదయాత్రలో ఆనకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఇల్లూరి దంపతులు లోకేష్‌బాబును పూలమాలతోను, శాలువాతో, విల్లూరి చిన్నతల్లిచారిటబుల్ ట్రస్టు మెమెంటోతో ఘనంగా సత్కరించారు. అనంతరం లోకేష్‌బాబు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా చేస్తున్న కార్యక్రమాలను సోషల్ మీడియాలో నేను చూస్తున్నానని, ఇలాంటి సేవా కారక్రమాలు మరిన్ని చేసి ప్రజలకు అందుబాటులో ఉన్నందుకు నారా లోకేష్ అభినందించారు.

# శ్రీనూకాంబిక అమ్మవారికి ఈతలపాక దంపతుల ప్రత్యేక పూజలు



జగదాంబ, మే 21, ప్రభాతవార్త

జివిఎంసి 47వ వార్డు పెదకొత్తూరు గ్రామంలో శ్రీనూకాంబిక పండుగ సందర్భంగా శ్రీనూకాంబిక అమ్మవారి పూజలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఈశ్వరరావు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎం.వెంకట రమణ, సిహెచ్ సురేష్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి

జగదాంబ, మే 21,ప్రభాతవార్త



భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకుని నగర కాంగ్రెస్ ఎస్సీసెల్ కస్తూరి వెంకటరావు ఆధ్వర్యంలో 30, 36, 37 వార్డులలో ఆదివారం ఉదయం ఎవిఎన్ కళాశాల సమీపంలో గల రెల్లివీధిలో రాజీవ్‌గాంధీ వర్ధంతి కార క్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నగర కాంగ్రెస అధ్యక్షుడు గొంప గోవింద్‌రావు ఈ దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. సీనియర్ కాంగ్రెస్ దళిత నాయకులు సోడదాస్ సుధాకర్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ విశాఖ నగరానికి విచ్చేసి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో అద్భుతమైన ప్రసంగం చేసి తిరుగుప్రయాణంలో ఆయన ప్రమాదంలో మరణించడం విచారకరమన్నారు. ఈ దేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్‌గాంధీ కావాలని ఆకాంక్షించారు. మరో దళిత సీనియర్ కాంగ్రెస్ పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్‌చార్జినాగఫణి, వరహాలమ్మ, 30వ వార్డుప్రెసిడెంట్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతిభా పురస్కారాల ప్రదానం

## - 27 మందిని సత్కరించిన ప్రతిభ సంస్థ

## - సంస్థ నిర్వాహకులకు అభినందనలు

## - అవార్డులు బాధ్యతలు పెంచిందన్న పురస్కార గ్రహీతలు

జగదాంబ, మే 21, ప్రభాతవార్త



ప్రతిభ క్రీడా, సాంస్కృతిక సంస్థ 23వ వార్షికోత్సవాని పురస్కరించుకుని వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన పలువురికి ప్రతిభా పురస్కారాలతో సత్క రించారు. ఈ సందర్భంగా 27 మందిని అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కెవెల్ కామేశ్వరరావు, జయంతి లక్ష్మీనరసింహ, ఎస్.మురళీ, ఎం.వి.సుబ్రహ్మణ్యం, పి.నాగరాజు, ఎ.సునీత కిరణ్, అరు ్జనుడు,వెళగాడ కృష్ణప్రియ, వెళగాడ జ్యోతి, తాటిపూడి రత్నం, విజరమణితో పాటు పలువురిని ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిధి సింహాచలం దేవస్థానం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు




మాట్లాడుతూ వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన పలువురిని గుర్తించి ఇలా సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రతిభ పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. విజెఎఫ్ ఉపాధ్యక్షుడు ఆర్.నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ ప్రతిభ సంస్థ నిర్విరామంగా చేస్తున్న కార్యక్రమాల ద్వారా ఎంతో మంది వెలుగులోనికి వస్తున్నారన్నారు. ప్రతిభ ఉన్నవారిని పట్టుకుని ఒక వేదికపైకి తీసుకువచ్చి వారికి సముచిత స్థానం ఇవ్వడం హార్షణీయమన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమంలో తాను భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతిభ ఉన్నవారిని గుర్తించి ప్రతిభ అవార్డులిచ్చిన సంస్థ నిర్వాహకులు అడవిరాజును అభినందించారు. వైఎస్సార్ యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివగణేష్ మాట్లాడుతూ ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ప్రతిభ సంస్థ నిర్వాహకుడు అడవిరాజు మాట్లాడుతూ కళామిత్ర ఎ.వి.జగన్నాధరావు పట్నాయక్ ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# 72వ వార్డులో ఉచిత వైద్యశిబిరం



గాజువాక, మే 21, ప్రభాతవార్త

జీవీఎంసీ 72వ వార్డు మెహర్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం స్ఫూర్తి హెల్త్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్, మెహర్‌నగర్ హౌసింగ్ కమిటీ సంయుక్తంగా నిర్వహించారు. జనరల్, దంత, కంటికి సంభందించిన వైద్య పరిక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ప్రారంభించారు. 225 మంది వైద్య శిబిరంలో పాల్గొని పరిక్షలు చేయించుకున్నారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి కంటి సమస్యలు ఎక్కువ మందిలో వస్తాయని అందువలన ఇటువంటి శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. అవసరమయిన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేస్తామని నిర్వహాకులు తెలిపారు. కార్యక్రమంలో మెహర్‌నగర్ హౌస్ కమిటీ అధ్యక్షులు మొదలవలస కృష్ణారావు, సభ్యులు పొగిరి రామకృష్ణ, ఎస్వీఎస్ కృష్ణారావు, వై.శ్రీరాములు, మళ్ల ఈశ్వరారావు, కర్రి దుర్గారావు, పరీదుల శ్రీనివాస్, ధనలక్ష్మీ, విజయ, నాగమణి, సాయి వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక




గాజువాక, మే 21, ప్రభాతవార్త

అక్కిరెడ్డిపాలెంలో శ్రీ వినాయక దుర్గ టైలర్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఉత్తరాంధ్ర టైలర్స్ ఐక్య వేదిక, వ్యవస్థాపకులు అతికినిశెట్టి సత్యనారాయణ నియమించడం జరిగింది. గౌరవ అధ్యక్షులు కునూర్ మల్లీకేశ్వరరావు, అధ్యక్షులు దొడ్డి శ్రీను, ఉపాధ్యక్షులుగా అన్నాబత్తుల చిన్నారావు, ప్రధాన కార్యదర్శిగా బెల్లానా గంగరాజు, సహాయ కార్యదర్శి పి.వి.రమణ, కోశాధికారి కె.శ్రీనివాస్, సలహాదారులుగా కోసూరు శంకర్‌రావు, బి.సాంబ, కార్యవర్గ సభ్యులుగా ఎస్.సత్యనారాయణ, కోడి గోవింద్, రమణ, సత్తిబాబు, శ్రీను, కృష్ణ, కనకేశ్వరరావులు నియమింతులయ్యారు.

# కోనవానిపాలెం ఎంపీపీ స్కూల్ ఆవరణలో నూతన బోరుకు భూమి పూజ చేసిన వంశీరెడ్డి



గాజువాక, మే 21, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు కోనవానిపాలెం ఎంపీపీ స్కూల్ ఆవరణలో నూతన బోరును వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. అనంతరం వంశీరెడ్డి మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా ఉన్నటువంటి స్కూల్ స్థలం సమస్యను స్థానికంగా ఉన్న గ్రామ పెద్దలు, స్కూల్ యాజమాన్యం కలిపి తమ దృష్టికి తీసుకొచ్చా రన్నారు. ఎమ్మెల్యే నాగిరెడ్డికి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి స్టీల్‌ప్లాంట్ ఎస్‌డీసీతో చర్చించి ఈ సమస్యను పరిష్కరించాలని తెలియజేయగా ఆ స్థలంకు సంభందించిన పత్రాలను తనిఖీ చేసి వెంటనే ఎస్‌డీసీ ఈ సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోన అప్పలనాయుడు, ఉరుకూటి అప్పలనాయుడు, కోన నాయుడు, కోన రమణ, కోన స్వామినాయుడు, కోన రాజు, కోన అప్పారావు, కోన రాము, దల్లి పైడికొండఅప్పలనాయుడు, అప్పారావు, నరసింహులు, అప్పలస్వామి, స్కూల్ ఉపాధ్యాయులు ఉమాదేవి, వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ విజయదుర్గా అమ్మవారికి 108 కలశాలతో అభిషేకం



గాజువాక, మే 21, ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డు గణేష్‌నగర్ మార్కెట్ ఎదురుగా గల రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ విజయదుర్గ అమ్మవారికి ఆదివారం 108 కలశాలతో అభిషేకం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆమట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ మంగళవారం వరుకు అమ్మవారి ద్వితీయ పండగ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. పరిసర ప్రాంత భక్తులు పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు విజయ్‌కుమార్, అప్పారావు, సింహాచలం, ఆదినారాయణ, గరునాధ్, వెంకటేశ్, సుబ్బు, బుజ్జి, కృష్ణ, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం



గాజువాక, మే 21, ప్రభాతవార్త

భారతదేశ 6వ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా పాత గాజువాక కూడలిలో కాంగ్రేస్ పార్టీ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విశాఖ నగర కాంగ్రేస్ అధ్యక్షులు గొంప గోవిందరాజు ముఖ్య అతిధిగా పాల్గొని రాజీవ్‌గాంధీ భారత ప్రధానిగా చేపట్టిన పలు ప్రజాహిత కార్యక్రమాలు వివరించారు. దేశంలో టెక్నాలజీ రంగాన్ని తీసుకొచ్చి ప్రపంచంలోని అగ్రదేశాలకు ధీటుగా మన దేశాన్ని అగ్రగామి దేశంగా నిలిపారని తెలియజేశారు. నగర కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి గవర వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఉరుకూటి బాబూరావు, ఉరుకూటి అచ్చిబాబు, దొమ్మేటి రమణారావు, ఉరుకూటి అప్పలనాయుడు, షేక్ అస్మత్ ఆలీ, బుద్ద రాజు వేణువర్మ, దానబోయిన అప్పలనాయుడు, కొవిరి కోదండరావు, కొవిరి దేముడు, నమ్మి అప్పలనాయుడు, చట్టి సింహాచలం, గుడివాడ శ్రీనివాసరావు, వై.సన్యాసిరావు, కుమారి రంజితారెడ్డి పాల్గొని ప్రసంగించారు.

# జనసేన నాయకులు వైసీపీలోకి భారీగా చేరికలు

## 560 మందికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, మే 21, ప్రభాతవార్త



గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హయాంలో ఆదివారం గణేష్ అలియాస్ చెర్రీ హయాంలో 560 మంది జనసేన కార్యకర్తలు వైసీపీలో చేరారు. గణేష్ పుట్టినరోజు సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వహించి శ్రీనగర్ నుండి శ్రీకృష్ణదేవరాయులు కూడలి వరుకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ గణేష్‌తో పాటూ 560 మంది నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



ప్రవేశపెట్టిన సంక్షేమ పధకాలు నచ్చి పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 72వ వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్, గంగులూరి రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జెర్సీల అందజేత

విశాఖపట్నం, మే 21, (ప్రభాతవార్త)

పోర్టు యూనియన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌యూఎఫ్‌సీ) ఆధ్వర్యంలో 39వ వార్డు పరిధిలో వున్న సెయింట్ అల్లోసిస్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ వేసవి శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఆదివారం ఉదయం జెర్సీలను అందజేశారు. వచ్చే నెల నాల్గో తేదీ వరకు ఈ వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఎఫ్‌యూఎఫ్‌సి కార్యదర్శి మోది గణేశ్వరరావు (గణ) వివరించారు. ఎఫ్‌యూఎఫ్‌సి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కోటవీధి ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.


## తహాశీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.101/2023/జెం/యుఎల్‌సి/తేది.05-05-2023

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు పడాల వీర వెంకట సత్యనారాయణరెడ్డి తండ్రి: శ్రీరామరెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రం మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబరు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 212 | 71/2&2 | 444 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహాశీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహాసీల్దార్, గాజువాక

## తహాశీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.102/2023/జెం/యుఎల్‌సి/తేది.05-05-2023

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు పడాల శ్రీకాంత్ రెడ్డి, తండ్రి: పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రం మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబరు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 213 | 71/2&2 | 444 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహాశీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహాసీల్దార్, గాజువాక

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ద్వారకానగర్-1 బ్రాంచ్ - 50610
మోహన్ మాన్షన్, 1వ అంతస్తు, ద్వారకానగర్, విశాఖపట్నం-530016. ఫోన్:0891-2746636

### స్వాధీనత ప్రకటన

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54/2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం రీజనల్ ఆఫీస్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **13/12/2022 వ తేదీన** జారీచేసిన డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 47,05,182.77/- (అక్షరాల నలభై ఏడు లక్షల ఐదు వేల నూట ఎనభై రెండు రూపాయలు మరియు డబ్బై ఏడు పైసలు)** మొత్తమును చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు: **శ్రీ యమిజల రామ నరసింహం** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **20-05-2023వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ద్వారకానగర్ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **47,05,182.77/- (అక్షరాల నలభై ఏడు లక్షల ఐదు వేల నూట ఎనభై రెండు రూపాయలు మరియు డబ్బై ఏడు పైసలు)** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(విశాఖపట్నం ఎస్.ఆర్.ఓ., డాక్యుమెంట్ నెం. 896/2003 శ్రీ యమిజల రామ నరసింహం పేరున గల ఆస్తి):** విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, పెదవాల్తేరు, అసెస్మెంట్ నెం. 34386,36917, వాటర్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.36500/90, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.38619,102600, ఎస్.నెం. 15/12, ఎమ్‌విపి లే-అవుట్, ప్లాట్ నెం. 38-MIG-I, డోర్ నెం. 2-14-18 నందు 311 చ॥గ॥ లేదా 260.03 చ॥మీ॥ స్థలం మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1747 చ॥అ॥, 1వ అంతస్తు ప్లింత్ ఏరియా 1747 చ॥అ॥, 2వ అంతస్తు ప్లింత్ ఏరియా 1747 చ॥అ॥, 3వ అంతస్తు ప్లింత్ ఏరియా 350 చ॥అ॥ కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్. **హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 23 లో ఇల్లు, దక్షిణం: ప్లాట్ నెం. 39 లో ఇల్లు, పడమర: 30 అ॥ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 37 లో ఇల్లు.

తేది: 20-05-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ఢిల్లీ అధికారాలపై కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పోరు

## రాజ్యసభలో బిల్లు వీగిపోయేందుకు విపక్ష ఐక్యతకోసం కృషి: అరవింద్‌కేజ్రీవాల్‌తో నితీష్‌కుమార్ భేటీ



**న్యూఢిల్లీ, మే 21:** ఢిల్లీలోని ఆప్‌ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం హడావుడిగా తెస్తున్న ఆర్డినెన్స్‌ను రాజ్యసభలో ఆమోదం పొందకుండా కృషిచేయాలని బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు స్పష్టం చేసారు. 2024 ఎన్నికలకుగాను దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఏకంచేసేందుకు నడుంకట్టిన నితీష్‌కుమార్ ఆదివారం ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కలిసి చర్చలుజరిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకాకుండా ఉండేందుకు గాను హడావిడిగా ఆర్డినెన్స్‌ను తెచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కసరత్తులుచేయడాన్ని ఇద్దరునేతలు సీరియస్‌గా చర్చించారు. రాజ్యసభలో ఈ బిల్లు వీగిపోయేలా చేస్తే రానున్న పార్లమెంటు ఎన్నికలకు ముందు రిఫరెండమ్‌గా నిలుస్తుందని ఈఇద్దరునేతలు భావించారు. ఢిల్లీ ప్రభుత్వం పరంగా ఎదురవుతున్న సమస్యలపై పోరాడేందుకు బీహార్‌సిఎంగా తాను సంపూర్ణ మద్దతు నిస్తానని నితీష్‌కుమార్ ప్రకటించారు. అలాగే ఇదే భేటీలో డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌కూడా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీచేస్తున్న అన్యాయంపై పోరాడతామని పిలుపునిచ్చారు.

బిల్లురూపంలో రాజ్యసభకు రానున్న ఈ బిల్లును పూర్తిగా వీగిపోయేలాచేయాలని అందుకు అన్ని ప్రతిపక్షాలు ఏగుసభలో ముందుకురావాల్సిన అవసరం ఉందని నితీష్‌సూచించారు. ఈ బిల్లు వీగిపోవడంద్వారా 2024 ఎన్నికల్లో బిజెపి మళ్లీ అధికారంలోకి రాలేదన్న సందేశం వెళ్లేలా చేయాలని నితీష్‌కుమార్ కేజ్రీవాల్ చర్చల్లో ప్రస్తావనకు వచ్చిందని సమాచారం. ఎన్నికైన ప్రభుత్వాల అధికారాలను కేంద్రం ఎలా దురాక్రమణచేస్తుందని, లెఫ్టినెంట్ గవర్నర్లు కేంద్ర ప్రతినిధులుగా రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన ఎల్జీలు పార్టీప్రతి నిధు లుగా వ్యవహరిస్తున్నారు. సుప్రీంకోర్టు స్వయంగా ఢిల్లీప్రభుత్వానికి అధికా రాలు ఉంటాయని స్పష్టం చేసిందని మీరు ఆ అధికారాలు ఎలా లాక్కుంటారని నితీష్ కుమార్ ప్రశ్నించారు. మేం ఆకితో కలిసి పోరాడతామని, మరిన్ని సమా వేశాలను నిర్వహిస్తామని, మరొకొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులను కూడా కలిసి జాతీయ స్థాయిలో ఈ దుర్మార్గంపై ఆందోళన నిర్వహిస్తామన్నారు. చట్టం అందరికీ సమానమేనన్నది గుర్తించి నిబంధనలు పాటించాలని, ప్రజల మధ్య అపోహలు సృష్టించే విధంగా కేంద్రం విధానాలు ఉన్నాయని నితీష్ విమర్శించారు. ఈనెల 23వ తేదీన తాను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిని కలుస్తానని, అక్కడ కూడా ఇదే విషయం ప్రస్తావి స్తానన్నారు. అరవింద్‌కేజ్రీవాల్ శివసేనవర్గం థాకరేను, ఎన్‌సిపి చీఫ్‌శరద్‌పవర్‌లను ఈనెల 24, 25 తేదీల్లో ముంబయిలో

కలుసుకుని రాజ్యసభలో ఈ ఆర్డినెన్స్ బిల్లును స్తంభింపచేయాలనే అంశంపైనే చర్చలు జరుపుతారు. ఆర్జేడి అధ్యక్షుడు తేజస్వియాదవ్ మాట్లా డుతూ కేంద్రం చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారాయని అన్నారు. రాజ్యాంగాన్నే మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, వారినిఅందరినైనా అడ్డుకుంటామని తేజస్వి వెల్లడించారు. ఇద్దరు ప్రతినిధులకు అధికారాలివ్వడంవల్ల ప్రభుతకు ముప్పు కలుగుతుందని, పాలనాపరంగా అనేక ఇబ్బందులు చిక్కులు ఏర్పడతాయని ఆయన అన్నారు. ఢిల్లీ పాలనా వ్యవహారాలపై కేంద్రం పట్టు ఉండటం వల్ల విదేశాల రాయబార కార్యాలయాలు, ఇతర దౌత్యసంస్థలతో మంచి సంబంధాలునెలకొనే అవకాశం ఉంటుందని, ప్రపంచ అంశాలకు జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టను ఇమిడిఉండే అంశాలకే కేంద్రం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని కొందరు అధికారులు వ్యాఖ్యానించారు. ఢిల్లీ యంత్రాంగంలో తాము పనిచేయడం కష్టంగా ఉందని, తరచూ అధికారులపై కేంద్రానికి మద్దతుగా నిలుస్తున్నారన్న అపవాదులు వస్తున్నాయని పేర్కొన్నారు.



# ఎల్‌సాల్వడార్ స్టేడియంలో తొక్కిసలాట: 12 మంది మృతి

## వందలాది మందికి గాయాలు

**శాన్‌సాల్వడార్(ఎల్‌సాల్వడార్), మే 21:** ఫుట్‌బాల్‌మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు ఒక్కసారిగా స్టేడియంలోకి దూసుకుని రావడంతో జరిగిన తొక్కిసలాటలో 12 మంది చనిపోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎక్కువశాతం తొక్కిసలాటలో ఊపిరాడకపోవడంవల్లనే దుర్ఘటనం పాలయ్యారు అధికారులు తెలిపారు. మధ్యఅమెరికా దేశం అయిన ఎల్‌సాల్వడార్ రాజధాని శాన్‌సాల్వడార్‌లోని కస్కాట్లాన్ స్టేడియంలో అలియంజా, ఎఫ్‌ఏఎస్ జట్లమధ్య ఫుట్‌బాల్‌మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఈ మ్యాచ్‌ను చూసేందుకు వేలాదిగా అభిమానులు తరలిరావడంతో స్టేడియంలో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ సంఘటనతో మ్యాచ్‌ను సస్పెండ్‌చేసి సెక్యూరిటీ అధికారులు బృందాలుగా ఏర్పడి స్టేడియంను ముందు ఖాళీచేయించారు. వందలాదిగాపోలీస్ అధికారులు, సైనికులు కూడా అక్కడకు రావడంతోపాటు స్టేడియంలో మృతులు, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించేందుకు అంబులెన్సులు కూడా అక్కడకు చేరుకున్నాయి. అదేశ నివిల్‌పోలీస్ డైరెక్టర్ మౌరిసియో అరియాజా మాట్లాడుతూ సాల్వడార్ సాకర్ మృతులకు సంతాపం ప్రకటిస్తున్నాం, ఇప్పటివరకూ 12 మంది చనిపోయినట్లు తేలిందని అన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి ఫ్రాన్సిస్కోఅలాబి దేశంలోని ఆసుపత్రుల్లో బాధితులందరికీ వైద్యసేవలు అందిస్తామన్నారు. అంతర్గత వ్యవహారాలశాఖమం త్రి జువాన్ కార్లోస్ బిదేగైన్ మాట్లాడుతూ పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారని, అక్కడి పరిస్థితులపై ఆరా తీసి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అత్యవసరసేవల గ్రూప్‌కమాండోస్‌ప్రతినిధి కార్లోస్ ఫ్యూయంటెస్ మాట్లాడుతూ సుమారు 500 మందికిపైగా తమవద్ద ఉన్నవారికి వైద్యసేవలు అందిస్తున్నట్లుతెలిపారు. సుమారు వందమందికిపైగా పరిస్థితి విషమంగా ఉందని, వారందరినీ ఆసుపత్రికి తరలించామని ఫ్యూయంటెస్ చెప్పారు. స్టేడియంకు ఉన్న గేట్లలో ఒకటి కూలిపోవడంతో ఫ్యాన్స్ వందలాదిగా ఒక్కసారిగా స్టేడియంలోకి వచ్చేందుకు దూకడంతో ఈ తొక్కిసలాట జరిగింది. దేశ అధ్యక్షుడు నాయబ్ బుకేలే మాట్లాడుతూ అటార్నిజనరల్, పిఎన్‌సి సంయుక్తంగా విచారణ జరుపుతారని, బాధ్యులైనవారికి శిక్షలు తప్పవని హెచ్చరించారు. టీముల, మేనేజర్లు, స్టేడియం, బాక్స్ ఆఫీస్, లీగ్ ఫెడరేషన్ అందరినీ విచారిస్తామని బుకెలే ట్వీట్‌చేసారు. నిందితులు ఎవరైనా సరే శిక్షించకుండా వదిలిపెట్టేప్రసక్తేలేదన్నారు. ఇలాంటిప్రమాదమే ఏడునెలల క్రితం ఇండోనేసియాలోని మలాంగ్‌స్టేడియంలో జరిగింది. 135 మంది చనిపోగా వీరిలో 40 మంది చిన్నారులు కూడా ఉన్నారు. ఇలాంటిప్రమాదానికి బాధ్యులుగా తేల్చినిద్దరు మ్యాచ్ అధికారులు, ఒక ఇండోనేసియా పోలీస్ అధికారిని బాధ్యులుగా తేల్చారు. వీరికి 18 నెలలపాటు జైలుశిక్ష కూడా విధించారు.



## 32వ వర్ధంతిసందర్భంగా రాజీవ్‌గాంధీకి ఘననివాళి

**న్యూఢిల్లీ, మే 21:** దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనకు పార్టీకేడర్ నివాళులర్పించింది. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు రాజీవ్ సతీమణి సోనియా గాంధీ, కుమారుడు రాహుల్, కుమార్తె ప్రియాంక గాంధీలు వీర్‌భూమిలో దివంగత ప్రధానమంత్రికి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఇతర కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యవర్గ ప్రతినిధులుసైతం వీర్‌భూమిలో రాజీవ్‌సమాధి వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన ప్రార్థనల్లో రాజీవ్‌కుటుంబంతోపాటు పలువురు కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగానే రాహుల్ తన ట్విట్టర్‌ఖాతాలో భావోద్వేగమైన పోస్టు పెట్టారు. నాన్నా ఒక ప్రేరణరూపంలో జ్ఞాపకాలుగా మీరు సదా నాతోనే ఉన్నారు అని రాసారు. దీనితోపాటు రాజీవ్ జ్ఞాపకాలను గుర్తుచేసే ఒకవిడియోను కూడా ఆయన పోస్టుచేసారు. 1944 ఆగస్టు 20వ తేదీ రాజీవ్ జన్మించారు. తల్లి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో పార్టీ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. 40 సంవత్సరాలవయసులోనే 1984అక్టోబరులోప్రధానిగా బాధ్యతలుచేపట్టి రికార్డు సృష్టించారు. 1989అక్టోబరు రెండువరకూ ఆయన ప్రధానిగా కొనసాగారు. 1991 మే21నతమిళనాడులోని శ్రీపెరంబుదూరులో ఉగ్రసంస్థ ఎల్టీటిఇ బృందం నిర్వహించిన ఆత్మాహుతిదాడిలో రాజీవ్ పరమపదించారు. అలాగే రాష్ట్రాల్లో కూడా పిసిసి కార్యాలయాల్లో రాజీవ్‌కు ఘననివాళి అర్పించారు. పిసిసి అధ్యక్షులతోపాటు కార్యవర్గం ఇతర ప్రముఖనేతలందరూ రాజీవ్‌కు నివాళి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కర్ణాటక ధీమాతో ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై హైకమాండ్ ఫోకస్

## 24న ఖర్గే అధ్యక్షతన నాలుగు రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం



**న్యూఢిల్లీ, మే 21:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ అనూహ్య విజయం తర్వాత ఇపుడు కాంగ్రెస్ హైకమాండ్ ఇతర ఎన్నికలకు వస్తున్న రాష్ట్రాలపై ఫోకస్ పెంచింది. వచ్చే ఏడాది జరగన్నున సార్వత్రిక ఎన్నికలకు సైతం తన ఓటుబ్యాంకును పటిష్టంచేసుకునే కసరత్తుల్లో నిలిచింది. తెలంగాణ, మధ్యప్రదేశ్; ఛత్తీస్‌ఘర్; రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితిని చర్చించేందుకు ఈనెల 24వ తేదీ సమీక్ష సమావేశం ఏర్పాటుచేసింది. రాన్నున అసెంబ్లీ ఎన్నికలకుగాను పార్టీని సిద్ధంచేసేవిధంగా కసరత్తులు ఉంటాయని తెలుస్తోంది పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఈ సమావేశం నిర్వహిస్తారు. పార్టీ పదవులపై సీనియర్ నాయకుల్లో జరుగుతున్న అంతర్గతపోరుపైనా కూడా చర్చించి పరిష్కరించాలని, దక్షిణాదిలో సాధించిన భారీ విజయాన్ని వేడుకగా నిర్వహించాలన్న అభిప్రాయం కూడా నెలకొంది. వారంరోజులపాటు ముఖ్యమంత్రి అభ్యర్థి నిర్ణయం కొనసాగడం కారణంగా ఏర్పడిన పార్టీ ప్రతిష్టంభనను కూడా తొలగించాలని చూస్తున్నారు. కర్ణాటకలో ఇద్దరు శక్తివంతమైన నాయకులమధ్య జరిగిన ఈ ప్రతిష్టంభన విపక్షాలకు ప్రధాన విమర్శనాస్త్రంగా మారకుండా జాగ్రత్తలుపడినా రాజస్థాన్‌లో ఇపుడు సచిన్‌పైలట్ పోరు పార్టీకి కొంత మచ్చతెస్తోంది. ఆయన తన రాజకీయ భవిష్యత్తు ఏమిటన్నది హైకమాండ్‌కు ఇప్పటికే సంకేతాలిచ్చినట్లు అంచనా. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి సుఖ్‌జీందర్‌సింగ్ రణ్‌ధావా పార్టీ అసమ్మతినేతలను బహిష్కరించదని, అయితే పార్టీలు మారినతర్వాత నాయకులు ఏవిధంగా వ్యవహరిస్తున్నదిమాత్రం పరిగణనలోనికి తీసుకుంటుందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ నష్టం చవిచూసింది. 22 మంది పార్టీ ఎమ్మెల్యేలు కూటమికట్టడంతో 15 నెలల కమల్‌నాథ్‌ప్రభుత్వాన్ని 2020లో కుప్పకూల్చారు. ఇక్కడ తిరుగుబాటు ఎమ్మెల్యేలు బిజెపి టికెట్‌పై మళ్లీ ఎన్నికకావడం పార్టీకి కొంత అడ్డంకిగానే మారుతోంది. గడచిన రెండుదశాబ్దాల పాటు రాష్ట్రంలో బిజెపి పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత భారీ స్థాయిలో ఉందని ఈ వ్యతిరేకతను సొమ్ముచేసుకోవాలనిచూసినా తిరుగుబాటు ప్రభావం ఇప్పటికీ పార్టీకి పెద్ద సమస్యగా మారుతోంది.

ఇక తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ కెసిఆర్ ఆధ్వర్యంలోని భారత్‌రాష్ట్రసమితిని అధిగమించగలదన్న ధీమా ఉన్నా రానున్న సార్వత్రిక ఎన్నికలకు మొత్తం విపక్షాలను ఐక్యంచేయడం ఇక్కడ కొంత సమస్యగానే మారుతోందని హైకమాండ్ దృష్టికి వచ్చింది. మొత్తంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగానిర్వహించిన భారత్‌జోడో యాత్ర పార్టీకేడర్‌లో ఉత్తేజం పెంచింది. కర్ణాటక విజయానికి భారత్‌జోడో యాత్రే కీలకమని పార్టీ హైక మాండ్ భావిస్తోంది. దీనికితోడు అక్కడ నేతల సమిష్టికృషితోపాటు పార్టీ చీఫ్ శివకుమార్‌కృషిని కూడా పార్టీ హైకమాండ్ తక్కువ అంచనావేయడంలేదు. అందుకోసం ఇప్పటినుంచే త్వరలో ఎన్నికలకు రానున్న రాష్ట్రాలపై పార్టీని పటిష్టంచేసేదిశగా కాంగ్రెస్ ఇప్పటినుంచే ఫోకస్ పెంచుతోందని తెలుస్తోంది. అందుకోసమే 24వ తేదీ సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ కేంద్ర నేతల సమాచారం.



# అసోంలో ఇక టీచర్లకు డ్రెస్‌కోడ్..!

## జీన్స్, లెగ్గిన్స్, టీషర్టులపై నిషేధం

**గువాహతి, మే 21:** బోధనారంగంలోపనిచేసే ఉపాధ్యాయలకు ప్రత్యేకవస్త్రధారణ తప్పనిసరిగా ఉండాలని అసోం ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థుల్లాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు డ్రెస్‌కోడ్‌నిర్ణయించింది. జీన్స్, టీషర్టులు, లెగ్గిన్స్‌ను పూర్తిగా నిషేధిస్తూ అసోం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఉపాధ్యాయులనుచూసి విద్యార్థులు ఎన్నో అంశాలను నేర్చుకోవాల్సి ఉంటుందని, వారి వస్త్రధారణకూడా పిల్లలపై ప్రభావంచూపుతుందని ఉత్తర్వుల్లోపేర్కొంది. అందుకే వారికి డ్రెస్‌కోడ్ తప్పనిసరి చేసినట్లు వెల్లడించింది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు తమకు నచ్చిన దుస్తులతో హాజరవుతున్నటునలమ ఆదృష్టికి వచ్చిందని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, వృత్తికి గౌరవం తెచ్చేలా హుందాగా ఉండే దుస్తులు ధరించడం అవసరం అని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి నారాయణ్ కౌన్వార్ తన ఉత్తర్వుల్లో వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పురుషులు ఫార్మల్ షర్ట్, ఫ్యాంటులు ఉండాలని, మహిళలు హుందాగా ఉండే సల్వార్‌సూట్లు, చీరెలు సాంప్రదాయ వస్త్రాలుధరించాలని సూచించారు. టీచర్లు తమ విధులు నిర్వర్తిం చేటపుడు అన్ని రకాల మర్యాదలకు ఉదాహరణగా భావిస్తామని, కాబట్టి విధుల్లో మర్యాద, వృత్తినైపుణ్యం, గంభీరతను ప్రతిబింబించే వస్త్రధారణను అనుసరించడం అవసరమని విద్యాశాఖ కార్యదర్శి పేర్కొన్నారు.

## కార్‌రేసింగ్‌లో కాల్పులు మెక్సికోలో పది మంది మృతి

**మెక్సికోసిటీ, మే 21:** ఉత్తర మెక్సికోలోని బాజా కాలిఫోర్నియాలో కొనసాగుతున్న ఒక కార్‌రేసింగ్‌లోజరిగిన కాల్పుల్లో పది మంది రేసర్లు మరణించారు. మధ్యాహ్నం 2.18 గంటలసమయంలో ఈ కాల్పులుజరిగాయి. అన్నిసీజన్లలోను తట్టుకునేవిధంగా కార్‌రేసింగ్‌ను శాన్ విసెంటే ప్రాంతంలో నిర్వహిస్తున్నారు. ఎన్సెనాడానగరపరిధిలో ఉన్న ఈప్రాంతంలో జరుగుతున్న ఈ రేసింగ్ అత్యంత ఉత్కంఠగా కొనసాగుతున్న దశలో పొడవాటి తుపాకులు ఒక బూడిదరంగు వ్యాన్‌నుంచి బయటికి వచ్చి గ్యాస్‌స్టేషన్ వద్ద రేసింగ్‌లో పాల్గొన్న అభ్యర్థులపై కాల్పులుజరపడం ప్రారంభించాయి. ప్రతి ఏటా రెండురోజులపాటు ఈ రేసింగ్‌నిర్వహిస్తారు. ఈ రేసింగ్‌ను అక్కడి భాషలో కాచానిల్లాజో అని పిలుస్తారు. బాజా కాలిఫోర్నియాలోని శాన్‌విసెంటే నగరంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. ఈ ప్రాంతంలో కేవలం నాలుగువేలమంది మాత్రమే జనాభా నివసిస్తారు. కాల్పులకు తెగబడింది, కాల్పుల్లో చనిపోయిన వారి వివరాలపై ఆరాతీస్తున్నట్లు తెలిపింది. గత ఏప్రిల్‌లో కూడా సాయుధ దుండగులు ఒక చిన్నారితోపాటు మరో ఆరుగురిపై కాల్పులుజరిపి హత్య చేసారు. మధ్య మెక్సికో రాష్ట్రం గువాంజువాటోలో ఈ కాల్పులుజరిగాయి. ఈప్రాంతంలో డ్రగ్స్ మాఫియా హింస ఎక్కువ కొనసాగుతోంది. డ్రగ్‌మాఫియా ముఠాలు మెక్సికోలో ఇటీవలికాలంలో ఒకరిపై ఒకరు భీకరంగా కాల్పులుజరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై బాజా కాలిఫోర్నియా రాష్ట్ర ఆటార్నిజనరల్ కార్యాలయంతో నిత్యం టచ్‌లోనే ఉన్నామని, సమగ్ర దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిపారు. మెక్సికో, ప్రభుత్వ అటార్నిజనరల్ కార్యాలయం కూడా దర్యాప్తును వేగవంతంచేయాలని ఆదేశించింది. ప్రస్తుతం సంఘటన ప్రాంతంలో మున్సిపల్ అధికారులు, పోలీస్, మెరైన్‌సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, మెక్సికన్ రెడ్‌క్రాస్ ఇతరదర్యాప్తు ఏజెన్సీలు మొత్తం అక్కడకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించాయి.

# మహిళా మంత్రుల్లేని సిద్దరామయ్య తొలికేబినెట్!



**బెంగళూరు, మే 21:** ఎనిమిది మంది కేబినెట్‌మంత్రులతో కొలువుదీరిన కర్ణాటక సర్కారులో తొలివిడత ఒక్క మహిళకు కూడా కేబినెట్ బెర్త్ దక్కకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. సిఎంగా సిద్ధరామయ్య, డిప్యూటిగా డికెశివకుమార్‌లతోపాటు ఎనిమిదిమంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. వీరిలో ముగ్గురు ఎస్‌సి కులాలకు చెందినవారయితే ఎస్టీ, లింగాయత్, క్రిస్టియన్, ముస్లిం మతాలకు చెందినవారు ఒక్కొక్కరుగా ఉన్నారు. దీన్నిచూస్తే అన్ని సామాజిక సమీకరణలకు న్యాయంచేసామన్న భావన కల్పించేందుకు తొలివిడత కేబినెట్‌కూర్పు జరిగినా మహిళలకు స్థానం కల్పించకపోవడంపై సర్వ త్రా విమర్శలు వెల్లువెత్తాయి. కర్ణాటక విజయంలో మహిళా ఓ టర్లపాత్ర ఎంతోకీలకంగా ఉంది. కాంగ్రెస్‌ప్రచారంలో ఎల్పీజీ ధరలపైనా, సంక్షేమపథకాలపైనా ఎక్కువప్రచారంచేసింది. దీనితో మహిళా ఓటర్లు పార్టీకి ఎక్కువ ఆదరణ చూపించారు. పార్టీకి గతంలో ఎన్నడూలేనివిధంగా ఓట్లు వేసినట్లు నిర్ధారణ అయింది. దీన్నిబట్టి మొదటి కేబినెట్‌లోనే మహిళను ఎంపికచేస్తారని మహిళా ఓటర్లు ఆశించారు. కానీ అదేమీ జరగలేదు. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీలో పదిమంది మహిళలు ఉన్నారు. 224 మంది సభ్యులున్న సభలో వీరిశాతం నాలుగు మాత్రమే. కాంగ్రెస్, బిజెపనినుంచి నలుగురు, జెడిఎస్‌నుంచి ఒకరు, స్వతంత్రులుగా మరొకరు మహిళా ఎమ్మెల్యేలున్నారు. కాంగ్రెస్‌పార్టీ 11 మందిని, బిజెపి 12 మందిని జెడిఎస్ 13 మంది మహిళా అభ్యర్థులను పోటీకి దించింది. ఈ ప్రాతినిధ్యం బట్టిచూస్తేనేవారికి కేబినెట్‌లోకూడా ప్రాతినిధ్యం తక్కువగానే ఉంటున్నది. ఈసారి నెగ్గిన మహిళా ఎమ్మెల్యేలు అత్యున్నత స్థాయి విద్యార్హతలున్నవారే. కాంగ్రెస్‌పరంగాచూస్తే కరనీజ్ ఫాతిమా హిజబ్‌కు వ్యతిరేకంగా భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. గుల్బర్గానుంచి ఎన్నికయ్యారు. నాయాన మోతమ్మ నేషనల్ లాస్కూల్ ఆఫ్ ఇండియా పూర్వ విద్యార్థిని ఎస్‌సికేటగిరీకి చెందినవారు. రూపకళ ఎం కూడా పోస్టుగ్రాడ్యుయేషన్ చదివారు. కోలార్ గోల్డ్‌ఫీల్డ్ సీట్‌నుంచి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. శాసనసభ పరంగాచూస్తే అత్యంత సీనియర్ అయిన రెండుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినినాయకురాలు లక్ష్మీ ఆర్ హెబ్బాల్కర్. డిప్యూటి సిఎంకు అత్యంత నమ్మకస్తురాలిగా ఉంటూ వచ్చారు. మహిళా ఎమ్మెల్యే లతా మల్లికార్జున్‌కూడా అన్ని అర్హతలున్న అభ్యర్థి. కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలున్నవారే. కేబినెట్ బెర్త్‌లకున్న పోటీలో మహిళలను ఎంతమాత్రం పరిగణనలోనికి తీసుకోలేదని కొందరు మహిళా హక్కుల నేతలు కూడా చెపుతున్నారు. తారాకృష్ణస్వామి అనే స్వచ్ఛందసంస్థ ప్రతినిధి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేబినెట్ విస్తరణలో ఈ నలుగురికీ మంత్రిపదవులు ఇవ్వాలనిసూచించారు. తారా లాంటి హక్కుల కార్యకర్తలే మరికొందరు మహిళలను కేవలం ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలుచూస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో పోటీకి కూడా మహిళా అభ్యర్థులను దామాషా ప్రకారం పెంచాలని సూచించారు. అలాగే కేబినెట్‌లో కూడా మహిళల సంఖ్య పెరగాలని సూచించారు. మహిళలతోపాటు సిద్ధరామయ్య తొలి కేబినెట్‌లో అగ్రవర్ణాల ప్రతినిధి ఎవ్వరూ లేరు. వాస్తవానికి ఈఎన్నికల్లో బిజెపి అత్యధికంగా బ్రాహ్మణ కులానికి చెందిన వారిని ఎన్నికల్లో పోటీకి దించింది. కాంగ్రెస్‌పరంగాచూస్తే తక్కువేనని చెప్పాలి. ఇపుడు తొలికేబినెట్‌లో కూడా ఈ కులానికి ప్రాతినిధ్యంలేదని చెప్పాలి.

# ఉక్రెయిన్‌లో బఖ్‌మత్‌నగరం రష్యా స్వాధీనం

## అదేమీ లేదని భీకరపోరు సాగుతోందన్న ఉక్రెయిన్

**కీవ్, మే 21:** తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా బలగాలు ఉక్రెయిన్‌సేనలమధ్య సాగిన భీకర యుద్ధం కీలకదశకు చేరింది. సుదీర్ఘకాలంపాటుసాగినపోరులో బఖుమత్ నగరాన్ని స్వాధీనంచేసుకున్నట్లు రష్యా ప్రైవేటుసైన్యం ప్రకటించింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఇక్కడే ఎక్కువ కాలం సమయం పట్టిందని, శనివారం మధ్యాహ్నానికి నగరం మొత్తం తమ అధీనంలోకి వచ్చిందని రష్యాప్రైవేటుసైన్యం వాగ్నార్ వెల్లడించింది. వాగాన్నర్‌చీఫ్ యెవ్జెనీ ప్రిగోజిన్ ఒక విడియోను కూడా విడుదలచేసారు. అందులో ఆయన చుట్టూ అరడజనుమంది సైనికులు విధ్వంసమైన భవనాలు కనిపిస్తున్నాయి. బాంబుపేలుళ్ల శబ్దాలుకూడా వినిపించాయి. అయితే ఈప్రకటనను ఉక్రెయిన్ ఖండించింది. అక్కడ భీకరపోరు కొనసాగుతోందని, ఆదేశ రక్షణశాఖ ఉపమంత్రి హన్నా మలియార్‌తెలిపారు. పరిస్థితి సంక్లిష్టంగా ఉందన్నారు. బఖ్‌మత్‌లో గత 200 రోజులుగా రష్యా ఉక్రెయిన్‌సైన్యాలమధ్య భీకర యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా భారీ నష్టంజరిగింది. వేలాదిమందిచనిపోయి ఉంటారని భావిస్తున్నామని వివరించింది. కానీ రెండుదేశాలు కూడా అంతకుమించిన వివరాలను వెల్లడించలేదు. సాల్ట్‌మైనింగ్‌కు ప్రసిద్ధిచెందిన ఈ నగరంలో యుద్ధంప్రారంభానికి ముందు 70వేలమంది జనాభా ఉండేవారు. నెలల తరబడి యుద్ధం సాగడంతో చాలామంది నగరం వీడివెళ్లిపోయారు. బఖ్‌మత్‌పై రష్యా పట్టుసాధిస్తే డాన్‌బాస్‌లోని మరిన్ని భాగాలను స్వాధీనంచేసుకోడానికి మార్గం తెరుస్తుందని జెలెన్స్కీ స్వయంగా హెచ్చరించారంటే ఇది ఉక్రెయిన్‌కు ఎంతకీలకమో అర్థంచేసుకోవచ్చు. ఆర్టిలరీ వైమానికదళ సదరన్‌విభాగం సహకా రంతో వాగ్నార్ దళాల చర్యల ఫలితంగా ఆర్టెమోవ్స్క్ నగరం బఖ్‌మత్ విముక్తి పూర్తి అయిందని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. బఖ్‌మత్‌లో పట్టుసాధిం చడంతో వాగ్నార్‌దళాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అభినందనలు తెలిపారు. జపాన్‌లో జి7 దేశాల



సదస్సు సందర్భంగా హీరోషిమాకు వెళ్లిన ఉక్రె యిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిసిన వెనువెంటనే రష్యా ఈ ప్రకటన చేయడం గమనార్హం.

# ఒక్కరోజులో కరోనా కేసులు 754, మృతులు 6

## దేశంలో మొత్తం బాధితులు 4,49,86,461

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 754 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,86,461కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,46,514మంది కోలుకోగా 8115మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,832చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,68,814కి చేరగా, 80,19,780మంది వరకు కోలుకున్నారు. 1,48,549మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,04,943కి చేరింది. అందులో 68,30,141మంది కోలుకున్నారు. 71,915మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,081కి చేరింది. అందులో 40,47,484మంది కోలుకున్నారు. 40,354మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,394కి చేరింది. అందులో 35,72,202 మంది కోలుకున్నారు. 38,079మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 68.89 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 68.79 లక్షలకు పెరిగిన మరణాలు



**జెనీవా, మే 21:** కరోనా కొత్తకేసులు ప్రపంచదేశాల్లో మళ్లీ ఊపందుకుంటున్నాయి. ప్రతినిత్యం ఎక్కడో ఒక చోట కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఆదివారం నాటికి మొత్తం కేసులు 68.89 కోట్లకుపైగా ఉంటే వారిలో 68.79 లక్షలమంది చనిపోయారు. మరో 38,518 మందిపరిస్థితి విష మించింది. ప్రతిపదిలక్షలమంది జనాభాలో 88,387 మందికి వైరస్ సోకుతుంటే 883 మందిచనిపోతున్నట్లు అధ్యయనాలు చెపుతున్నాయి. ఇక రికవరీలపరంగాచూస్తే మొత్తం 66.13 కోట్లకుపైగా రికవరీలుంటే మరో 2.07కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.59 లక్షలమంది చనిపోయారు. మరో 5868 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.52 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండా మరో 19.99 లక్షలమంది ఆసుపత్రుల్లోనే ఇప్పటికీ కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.66 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో7 16.32 లక్షలమంది చనిపోయారు. మరో 6263మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా ఉంటే మరో 25.27 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,630 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షల మందిచనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగాఉంటే మరో 8,57,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,762మంది చనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమో దుకాగా మరో 4,70,264 మంది పరిస్థితి విషమించిందని తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే మొత్తం 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27,779 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా ఉంటే మరో 1,43,857 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్ బులిటెన్లలో వెల్లడించాయి.

# సింగరేణి కార్మికులకు పెరగనున్న వేతనాలు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబధించి కోల్ ఇండియా లిమిటెడ్‌కు సింగరేణి యజమాన్యాలు, జాతీయ కార్మిక సంఘాల మధ్య 11వ వేతన ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పదం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. వచ్చే జూన్ నెల నుండి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి.

పెరిగిన వేతనాల ప్రకారం కేటగిరి-1 ఉద్యోగులకు బేసిక్ పే 26,293 రూపాయల నుండి 39,690 రూపాయలకు పెరగనుంది. దీంతో పాటు, అలవెన్సులను 25 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంటూ ఒప్పందంలో పేర్కొన్నాయి.

# యుగపురుషుడు ఎన్టీఆర్

## తన చిన్ననాటి జ్ఞాపకాలన్నీ నెల్లూరులోనే..

**నెల్లూరు మే 21 ప్రభాతవార్త-వైద్యం:** సీనిరంగంలోనూ, రాజకీయం రంగంలోనూ తనదైన ముద్ర వేసుకుని కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న యుగపు రుషుడు నందమూరి.తారకరామారావని తెలుగుదేశం పార్టీ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి కొనియాడారు. ఆదివారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న మహేశ్వరి పరమే శ్వరి కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్, రాష్ట్ర ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకుడు, మాజీ మంత్రి తాళ్ళపాక.రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేక అతిధిగా ప్రతిభా భారతి పాల్గొని మాట్లాడుతూ సోమిరెడ్డి.చంద్రమోహ న్‌రెడ్డి ఈ ఉత్సవాలకు పిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో తన చిన్నప్పుడు నాతండ్రి అదనపు జడ్జిగా, తరువాత జిల్లా జడ్జిగా అప్పుడు మీ స్వగ్రామం ఏది అని ఏవరైనా తనను అడిగితే నాది నెల్లూరు అని చెప్పేదానన్నారు. ఈ జిల్లా వారు, నెల్లూరు వారు ఎంతో ప్రేమాభినామాలు చూపిస్తారన్నారు. స్వతహాగా తమ సొంత ఊరు శ్రీకాకుళం జిల్లాలోని కావలి అని, అక్కడికి ఎప్పుడైనా మానాన్న మమ్మల్ని తీసుకువెళ్ళేటప్పుడు మీ ఊరు ఏదంటే నెల్లూరు అని చెప్పేదానన్నారు. నా చదువు ఇక్కడ సెంట్ జోసఫ్‌లో జరిగిందని, మేము ఆనాడు ఉన్న వెంకటగిరి రాజాగారి బంగ్లాలో ఉండేవారమని అనాటి చిన్ననాటి జ్ఞాపకాలను ఆమె గుర్తుచేశారు. అనంతరం ప్రతిభా భారతి, సోమిరెడ్డిలు మాట్లాడుతూ 9నెలల్లో పార్టీ పెట్టి అధికారాన్ని చేజిక్కించుకున్న ఘనత ఎన్టీఆర్‌దే నన్నారు. ఆయన ఏర్పాటు చేసిన పార్టీకి తాము ఒక పార్టీ కార్యకర్త, ఎమ్మెల్యే, మంత్రులుగా రామారావు కేబినెట్‌లో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో మహిళలకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని, అయితే అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ మహిళలకు ప్రత్యేకంగా అనేక కార్యక్రమాలను చేపట్టి అందులో ప్రధానంగా ఆస్తిలో సమానహక్కు, రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనుడు ఆయనేనన్నారు. ప్రతి ఒక్కరికి కూడు, గుడ్డ, ఇల్లు ఉండాలనే నినాదంతో రామారావు ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్ళను నిర్మించాడని వారు పేర్కొన్నారు. రూ.2లకే కిలో బియ్యాన్ని అందచేసి చరిత్రను తిరిగరాసి పేద తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. వృద్ధులు, వితంతు వులు, వ్యవసాయ రైతులకు పింఛన్లను అందచేశా డన్నారు. నిరుపేదలైన బీసీ, ఎస్సీ, ఎస్టీల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి ఎంతోమంది పేదలకు చదువు అందించిన ఎన్టీఆర్ శతజయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేదలకు జనతా వస్త్రాలను సైతం అందచేశారని వారు తెలిపారు. మహిళల కోసం పది ఎకరాల్లో మహిళా ప్రాంగణాలను ఏర్పాడు ఉద్యోగాలు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి నీడనిచ్చారన్నారు. గతంలో తెలుగువాళ్ళని మదరాసీలు పిలువబడే వారని, ఎన్టీఆర్ అధికారంలోకి రావడంతోనే తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే కాకుండా దేశం నలుమూలల తెలుగువారి కీర్తిని ఎగురవేసిన ఘనుడన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోని వచ్చిన తరువాత ఆ తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చెప్పారని వివరించారు. గత కాంగ్రెస్ హయాంలో ముస్లింలకు ప్రత్యేకంగా పాఠశాలలు లేవని ఎన్టీఆర్‌తో ఎన్‌ఎండి.ఫరూక్ మాట్లాడి వారికి కూడా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను పెట్టారన్నారు. ముస్లింల సంక్షేమం కోసం మాండలిక రాజ్యాంగాన్ని తీసుకొచ్చి వాటి బిల్లులను సైతం పాస్ చేశారన్నారు. రాష్ట్రంలో ఏవర్గం వారైనా అభ్యున్నతిలోకి రావాలంటే ప్రస్తుతం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఆదివారం నెల్లూరులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్న అభిమానులు, నాయకులు

## నేడు టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు గాంధీభవన్ ప్రకాశం హాల్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతోపాటు సీనియర్ నేతలు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో తాజా రాజ కీయ పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చ జరపనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులతో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, అదే విధంగా కర్ణాటక ఫలితాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలపై నేతలు విస్తృతంగా చర్చించనున్నారు. ప్రధానంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నాయో అన్న అంశాలను చర్చించి, ప్రజల్లోకి ఏవిధంగా ముందుకువెళ్లాలన్న అంశాలను చర్చించనున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళులు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సోమాజీగూడ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, నిరంజన్, సికిందరాబాద్ డిసిసి అనిల్‌కుమార్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి మహిళల సాధికారతకు తోడ్పాటును అందించారన్నారు. అదేవిధంగా గాంధీ భవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి అని ఊరికే అనలేదని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ట్వీట్ చేశారు. నడిరోడ్డుపై దళిత న్యాయవాది కారుఅద్దాలు పగలగొట్టి రక్తం కారేలా దాడిచేసి చంపేస్తామంటూ బెదిరించడం బందిపోట్లకే సాధ్యం అన్నారు. దళితబంధు అక్రమాలను ఎత్తిచూపిన అడ్వకేట్ యుగందర్ మీద బిఆర్ఎస్ గూండాల దాడిని ఆమె ఖండించారు. దళితులపై జరుగుతున్న అన్యా యంపై, దళితుల న్యాయమైన హక్కుల కోసం వైఎస్సార్‌టిపి పోరాటం చేస్తున్న దన్నారు. కెసిఆర్ సొంత రాజ్యాంగంలో ప్రతిపక్షాలకు పోరాడే హక్కులేదని, మీడియాకు ప్రశ్నించే స్వేచ్ఛ లేదన్నారు. ప్రజలకు న్యాయం లేదని, న్యాయ వాదులకు రక్షణ లేదని, బిఆర్ఎస్ దాష్టీకాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయిందన్నారు.

## క్వారీగుంతలో యువకుడు గల్లంతు.. గాలింపు చర్యలు ముమ్మరం



మహేశ్ (ఫైల్)

**ఘట్‌కేసర్, మే 21, ప్రభాతవార్త:** స్నేహితులతో సరదాగా ఈతకు వచ్చిన ఓ యువకుడు క్వారీగుంతలో మునిగి గల్లంతైన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నేరెడ్‌మెట్ ఆర్‌టీసీకాలనీ వినాయక్‌నగర్‌కు చెందిన అంకిరెడ్డి మహేశ్ (23) మరో నలుగురు స్నేహితులతో కలిసి ఈత కోసం ఘట్‌కేసర్‌కు వచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు వారు ఔటర్‌రింగ్‌రోడ్ టోల్‌ప్లాజా సర్వీస్‌రోడ్ పక్కన ఉన్న క్వారీగుంతలోని నీటిలో ఈత కొట్టడానికి వచ్చారు. ఈక్రమంలో మహేశ్ నీటిలోకి దిగి మునిగిపోవడంతో అతని స్నేహితులు 100 డయల్‌కు సమాచారం ఇవ్వగా ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐలు అశోక్, నాగార్జున్‌రెడ్డి, సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మహేశ్‌తో పాటు నేరెడ్‌మెట్ వినాయక్‌నగర్‌కు చెందిన ఎండి.సమీర్ (17), కె.నయన్‌రాజ్ (14), కె.రోహిత్ (15), సయ్యద్ జాఫర్ (22)లు క్వారీ గుంత వద్దకు ఈతకు వచ్చినట్లు సీఐ తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటలకు మహేశ్ నీటిలో గల్లంతైనట్లు అతని స్నేహితులు చెప్పడంతో ఘట్‌కేసర్ పోలీసులు ఫైర్‌సర్వీస్ సిబ్బంది, డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసీ టీమ్‌ను ఘటనా స్థలానికి రప్పించి గల్లంతైన మహేశ్ కోసం నీటిలో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు డిఆర్ఎఫ్ బృందం క్వారీగుంత నీటిలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికి మహేశ్ ఆచూకి లభించకపోవడంతో తిరిగి సోమవారం ఉదయం గాలింపు జరుపనున్నట్లు తెలిపారు. మహేశ్ గల్లంతుపై అతని నలుగురి స్నేహితులను అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రశ్నించారు. కాగా మహేశ్ కిరాణ దుకాణం నిర్వహించేవాడని ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు యువకుడు మహేశ్ మిస్సింగ్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

## డెలివరీ బాయ్‌పైకి దూసుకువచ్చిన 'డాబర్‌మెన్'

### దాంతో మూడో అంతస్తు నుంచి దూకాడు!

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), మే 21, ప్రభాతవార్త :** కుక్కలు మళ్లీ రెచ్చి పోతున్నాయి. పలు ప్రాంతాలలో కుక్కల దాడులతో జనం బెంబేలెత్తుతున్నారు. తాజాగా హైదరాబాద్ మణికొండలోని పంచవటి కాలనీలో దారుణం చోటుచేసుకుంది. డెలివరీ బాయ్‌పైకి పెంపుడు కుక్క దూసుకురావడంతో భయంతో మూడవ అంతస్తు నుంచి దూకేశాడు. దీంతో డెలివరీ బాయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పంచవటికాలనీలో సరుకులు డెలివరీ చేసేందుకు డెలివరీ బాయ్ మూడో అంతస్తుఎక్కగా, ఫ్లాట్‌లో ఉన్న డాబర్‌మెన్ జాతికి చెందిన కుక్క అకస్మాత్తుగా డెలివరీబాయ్‌పైకి కరిచేందుకు దూసుకువచ్చింది. దీంతో డెలివరీ బాయ్ భవనం మూడో అంతస్తు నుంచి కిందికి దూకాడని స్థానికులు తెలిపారు. అమెజాన్ డెలివరీ బాయ్ ఒక పరుపు ఆర్డర్ తీసుకుని డెలివరీకి వచ్చాడని, ఆ సమయంలో డోర్ తెరిచి ఉంచటంతో ఒక్కసారిగా డాబర్ మెన్ డాగ్ దూసుకొచ్చిందని, దీంతో భయంతో మూడో ఫ్లోర్ నుంచి దూకినట్ల తెలిపారు. ఈ ఘటన హైదరాబాద్ నగరంలో కలకలం రేపింది. అంతకుముందు కూడా ఈలాంటి ఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఫ్లాట్లలో ఉన్న పెంపుడు కుక్కలు ఉన్న వారు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పదేపదే సూచిస్తున్నప్పటికి యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుండటంతో ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు విజయవంతం కావాలి

### బిజెపి నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ 100 సంవత్సరాల వేడుక సందర్భంగా విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని బిజెపి నేత విజయశాంతి తెలిపారు. ఈ శతాబ్ది ఉత్సవాలకు తనను ఆహ్వానించిన వారందరికి మన: పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. నన్ను ఎంతో గౌరవించి అమ్మా అని ఆదరాభిమానాలతో పిలుస్తూ, సమాజంపై కళాకారుల బాధ్యతను ప్రజాప్రయోజిత చిత్రాలతో మరింత ఉన్నత స్థాయిలో మీరు నిలబెట్టగలరని ఆశీర్వదిస్తూ అభినందించిన కళ సమాజం కోసం, పేదవారి ప్రయోజనం కోసం అని ఎన్‌టిఆర్ చెప్పిన, స్ఫూర్తినిచ్చిన ఆ భావం. ఎమ్జిఆర్, ఎన్‌టిఆర్ వంటి ఎందరో సినిమా నుంచి వచ్చిన నేతలు, భవిష్యత్తు తరాలకు నిజాయితీతో నేర్పిన విధానాలు, తప్పనిసరిగా సినిమా కళాకారులం నిత్యసత్యాలుగా నమ్మి తీరుతాం అన్నారు. మీరు నేర్పిన విలువల ప్రయోజనాలు నిలచే విధంగా ఎప్పటికీ, అంతేకాకుండా తెలుగు తల్లికి పుత్రశోకం, హితులారా ఇక సెలవు మహానేత కన్నుమూత అన్న రామన్న ఇక సెలవన్న, వంటి 1996 జనవరి 19 నాటి దినపత్రికల ప్రధాన శీర్షికలను మీ అభిమానులు, తెలుగు ప్రజలందరూ భావోద్వేగభరింతంగా ఇప్పటికీ గుర్తుగానే ఉంచుకుంటున్నారు. ఎప్పటికీ ఉంచుకుంటారని విజయశాంతి అన్నారు.

# ఎపిలో టిడిపి, వైఎస్సార్సీలకు ప్రత్యామ్నాయం బిఆర్ఎస్సే

### 31మంది ఎంపిలు ఉండి కేంద్రం నుంచి ఏంసాధించింది?: బిఆర్ఎస్ ఎపి అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ,టిడిపిలకు బిఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు.ఆంధ్ర ప్రజలను ఆరెండు పార్టీలు మోసగించాయని తోట చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివా రం గుంటూరు నగరంలోని ఆటోనగర్ ప్రాంతంలో నూత నంగా ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయాన్ని డాక్టర్ తోట ప్రారంభించారు.పార్టీ జెండాను ఆవిష్క రించారు.పార్టీ కార్యాలయంలో పూజలు చేశారు. అనం తరం తోట మాట్లాడుతూ టిడిపి,వైసీపీ పార్టీలు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. టిడిపి వైఫల్యాలతో విసుగెత్తిని ప్రజలకు మీరే ప్రత్యా మ్నాయం లేక వైఎస్సార్సీకి ఓటు వేశారన్నారు.అభివృద్ధి శూన్యం,అప్పులు ఘనం అన్న చందంగా ఏపి పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు.ఆకాల వర్షాలతో అతలాకుతలమైన రైతాంగానికి ప్రభుత్వం సాయమందిం చలేదని ఆవేదన వ్యక్తంచేశారు.31మంది ఎంపీలు ఉన్నప్పటికీ వైకాపా ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని నిలదీసిన దాఖలాలు లేవన్నారు.విశాఖ ఉక్కు ప్రైవేటు పరం చేస్తుంటే 31మంది ఎంపిలు ఉండి ఏం మాట్లాడటం లేద న్నారు.మోదీ అంటే జగన్‌కు కేసుల భయమని, చంద్ర బాబు మోడీతో పొత్తుకు ప్రయత్నాలు చేస్తున్నారని,కానీ సీఎం కేసిఆర్ మాత్రమే మోడీని ధీటుగా ఎదుర్కొం టున్నారని ఆయన్ను నిలదీసే సత్తా కేసిఆర్‌కు ఉంద న్నారు.కేసీఆర్‌కు ఒక్క తెలంగాణ ,ఏపి,మహారాష్ట్రలకే కాదని దేశం మొత్తానికి నాయకత్వం వహిస్తారన్నారు. ఏపికి బిఆర్ఎస్ తరుపు ఏపికి చెందినవారే సీఎం అవు తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ప్రైవేటు పరం చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేసిఆర్ ప్రధాని కాగానే వాటిని తిరిగి వెనక్కి తీసుకుంటామని బహి రంగంగా ప్రకటించారని ఆయన గుర్తుచేశారు.దేశానికి నాయకత్వం వహించే సత్తా కేసిఆర్‌కు ఉందన్నారు.ఏపికి ప్రత్యేకహోదా విషయం ఏమైందని వైకాపాను ప్రశ్నిం చారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు ఏమయ్యా యని నిలదీశారు.

తెలంగాణలో రైతులకోసం ప్రవేశపెట్టిన రైతు భీమా,రైతు బంధు పథకాలు దేశవ్యాప్తంగా రైతుల ఆదరణను పొం దాయి.ఒక్క గుంట భూమి ఉన్న రైతు సైతం మరణించిన వారంలో ఆ రైతు నామిని ఏకౌంట్‌లో రూ.5లక్షలు జమ అవుతాయి.దేశంలోనే సీనియర్ నేతగా చెప్పుకునే చంద్రబాబుకు ఏనాడైనా ఇలాంటి ఆలోచన తట్టిందా? ఒక కుటుంబంలో ఆ కుటుంబ పెద్ద మరణిస్తే ఎంత ఇబ్బందులు ఉంటాయో తెలుసు కాబట్టి కేసిఆర్ రైతు భీమా అమలు చేస్తున్నారు.రూ.5లక్షల ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనంగా ఉంటాయి.సీఎం కేసిఆర్ నాయక త్వంలో తెలంగాణ మోడల్ అభివృద్ధిని ఏపి ప్రజలు కోరుకుంటున్నారు.

బిఆర్ఎస్ రాకతో టిడిపి,వైసీపీ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.తెలంగాణ ప్రజల అనుభవంలో ఉన్న పథకాలను ఇప్పటికే దేశవ్యాప్తంగా అమలు చేస్తామని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం కేసిఆర్ ప్రకటించారన్నారు. జిఎస్‌డిపి, తలసరి ఆదాయంలో దేశంలో తెలంగాణ ముందుం దన్నారు.కానీ ఏపిమాత్రం ఎక్కడో ఉందన్నారు.

అన్ని కులాలు,అన్ని మతాలకు,అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని కేసిఆర్ పథకాలు రూపొందించారు. వాటిని అమలు చేసి తీరుతారు.ఈ నేపథ్యంలో విజ్ఞులైన ఏపి ప్రజలు అన్ని విధాలుగా ఆలోచించి మీకు మేలు చేసే బిఆర్ఎస్ పార్టీని ఎన్నుకోవాలని,ఆదరించాలని బిఆర్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా కోరు తున్నాను, విజ్ఞప్తి చేస్తున్నాను రానున్న కాలంలో బిఆర్ఎస్ ఏపి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనుందని స్పష్టంచేశారు. తెలంగాణ రాష్ట్ర 1956వరకు ప్రత్యేక రాష్ట్రంగా ఉందని,ఆ తర్వాత ఆంధ్ర,తెలంగాణలు కలిశాయని,ఆ యధాతధ స్థితి ప్రస్తుతం ఉందని,ఇందులో విడిపోవడం ఏమిలేదన్నారు.గతంలో హైదరాబాద్ రాష్ట్రంగా ఉండేదని,1948కి ముందు ప్రత్యేకదేశంగా ఉండేదని,అప్పుడు ధనిక దేశంగా ఉండేదన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా రూపొందిం చడంలో కేసిఆర్,కేటిఆర్‌లు ఎంతో కృషిచేస్తున్నారని,కానీ ఏపిలో ఒక్క నగరం కూడా అభివృద్ధి చేయడం లేద న్నారు.ఏపికి సమర్థ నాయకత్వం లేకపోవడం వల్లనే అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని ఆయన తెలి పారు.పార్టీలో చేరికలు పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రారం భం సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ఆదివారం గుంటూరు ఆటోనగర్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తోట చంద్రశేఖర్

# కర్ణాటక ఎన్నికలు మతతత్వ శక్తులకు గుణపాఠం

### తెలంగాణ ప్రజల పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్




సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికలు మతతత్వ శక్తులకు పెద్దగుణపాఠం చెప్పాయని మాజీ న్యాయమూర్తి తెలంగాణ ప్రజల పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "కర్ణాటక ఎన్నికలు -పాఠాలు " అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ ఐఏఎస్ అకునూరి మురళి, కాంగ్రెస్‌నేత కల్వకుంట్ల రమ్యారావుతోపాటు వివిధ పార్టీలు ,సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా చంద్రకుమార్‌మాట్లాడుతూ మతతత్వం పేరుతో విద్వేశాన్ని రెచ్చగొడుతూ ఇతర మతస్తులను సమాజంలో తీవ్ర అశాంతి అభద్రత రెచ్చగొట్టి , పాలన కొనసాగించాలనే బిజెపి విధానాలను కర్ణాటక ఎన్నికలు పాతిపెట్టాయన్నారు. దేశంలో మోదీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం బడాపెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మాజీ ఐఏఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు బిజెపికి ఎలాంటి బుద్ధిచెప్పారో ..తెలంగాణలోనూ బిజెపికి, తెలంగాణ ప్రజలకు అన్ని విధాల వ్యతిరేకంగా మారిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి కూడా అలాంటి బుద్దే చెప్పాలన్నారు. అవినీతిలో ఇటుబిఆర్ఎస్,అటు బిజెపి ఇద్దరూ పోటీపడుతున్నాయని పెట్టుబడీ దారులను బడా బాబులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కావున తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్,బిజెపిలను ఓడించేందుకు సిద్ధ కావాలని మురళి పిలుపునిచ్చారు.

## నేడు తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం జరగనుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి రాష్ట్ర ఇంచార్జ్ శివ్రప్రకాష్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షులు డికె అరుణ, రాష్ట్ర ఇంచార్జ్‌లు తరుణ్‌చుగ్, సునీల్ బన్సాల్, సహ ఇంచార్జ్ అరవింద్‌మీననల్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు జాతీయ నాయకులు, కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఇంచార్జ్‌లు పాల్గొంటారు. ఈనెల 23, 24 తేదీలలో జిల్లా కార్యవర్గ సమావేశాలు, 25,26 తేదీలలో మండల కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి.

## ఆదివాసీ ప్రాంతాల్లోని పోరాటాన్ని అణచివేస్తోన్న కేంద్రం : ప్రొ. హారగోపాల్



**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 21, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాలలో జరుగుతున్న పోరాటాన్ని దుర్మార్గంగా అణచివేస్తోందని ప్రొఫెసర్ హారగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దండకారణ్యం శత్రుదేశమా? ఆదివాసులపై వైమానిక దాడులు ఎందుకు చేస్తున్నారు అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ హారగోపాల్ మాట్లాడుతఊూ ఆదివాసీ సమాజంలో ఉన్న విలువలు కార్పొరేట్ సమాజానికి రుచించవని, వనరుల దోపిడీ కోసం సైన్యాన్ని ఈ దేశ ప్రజలపై యుద్ధానికి ప్రభుత్వం బలవంతంగా పంపుతోందని, ఆదివాసులు చేస్తున్న పోరాటం వాళ్ల కోసం మాత్రమే కాదని, ఈ దేశ వనరుల విధ్వంసం కాకుండా ఉండటానికి పోరాడు తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మను సంస్కృతి ఆధారంగా ఉన్న రాజ్యాంగాన్ని తీసుకురావాలని అనుకుంటోందని అన్నారు. ప్రొఫెసర్ సమ్మున్నత మాట్లాడుతూ ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఆపడానికి ఏమి చేస్తే బాగుంటుందన్నది ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి అనుగుణమైన కార్యక్రమాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజ్యాంగంలోని వైరుధ్యాలు- ఆదివాసులు అంశంపై జరిగిన సభలో అల్లం నారాయణ, పాశం యాదగిరి, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, జహీర్ అలీఖాన్, సీతక్క, కె.రామచంద్రమూర్తి, నారాయణరావు, విప్లవ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'ఇక ఆకాశ యుద్ధం' పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని ప్రొఫెసర్ హారగోపాల్ ఆవిష్కరించారు.

## తెలంగాణలో నేడు కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల తుదిరాత పరీక్ష కీ విడుదల

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో జరుగుతున్న కొలువుల భర్తీలో భాగంగా గత ఏప్రిల్ నెలలో జరిగిన సివిల్ ఇతర విభాగాలకు సంబంధించిన కాని స్టేబుల్ తత్సమాన పోస్టులు, డ్రైవర్లు, మెకానిక్‌లు, రవాణా విభాగంలో కానిస్టేబుళ్లు, అబ్కారీ శాఖలో డ్రైవర్ కం ఆపరేటర్ల తుది రాత పరీక్షలకు సంబంధించిన ప్రాథ మిక కీ సోమవారం విడుదల కానుంది. ఈ మేరకు పోలీసు నియామక మండలి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా కీలో వున్న సమాచారం సోమవారం నుంచి పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో వుంటుందని నియామక మండలి తెలిపింది. కీలో ఏదైనా అభ్యంతరాలు వుంటే ఈ నెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు తెలపాలని మండలి కోరింది. తెలంగాణ పోలీసు శాఖలో 15,644 కానిస్టేబుళ్ల పోస్టులు, రవాణా శాఖలో 63, అబ్కారీ శాఖలో 614 కానిస్టేబుల్ పో స్టులకు భర్తీలు జరగడం తెలిసిందే. ఇందుకు సంబంధించి గత ఏప్రిల్ నెలలో రెండు దఫాలుగా తుదిరాత పరీక్షలు నిర్వహించగా 60 శాతానికి పైగా అభ్యర్థులు అర్హత సాధించారు.

## క్షణికావేశంలో దారుణాలు.. పది రోజుల వ్యవధిలో ఐదు హత్యలు

### భార్యలను అన్యాయంగా చంపేసిన భర్తలు.. మూడు ఘటనల్లో భర్తలు కూడా ఆత్మహత్య

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో పది రోజుల వ్యవధిలో ఐదుగురు మహిళలు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఐదు ఘటనల్లో భర్తలే నిందితులు కావడం గమనార్హం. ఇందులో మూడు ఘటనలో భర్తలు కూడా ఆత్మహత్య చేసుకోవడంతో వారి పిల్లలు అనాథలయ్యారు. క్షణికావేశంలో జరిగిన ఈ దారు ణాలు ఆయా కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. ఇందులో ఈ నెల 12వ తేదీన మొదట వనస్థలిపురంలో గల గౌతమి నగర్‌లో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ రాజ్‌కు మార్ తన భార్యను గొంతుకోసి హత్య చేశాడు. మరో మహిళతో రాజ్‌కుమార్ అక్రమ సంబంధం కలిగివున్న విషయాన్ని అతని భార్య నిలదీయగా అందుకు అతను ఆగ్ర హించడంతో పాటు విడాకులు ఇవ్వాలని కోరాడు. ఇందుకు అతని భార్య నిరాకరించడంతో కోపంతో భార్యను కత్తితో గొంతుకోసి చంపేశాడు. ఈ సందర్భంగా అడ్డువచ్చి న కుమారుడిని కూడా రాజ్‌కుమార్ హత్య చేసేందుకు యత్నించగా ఆ బాలుడు పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నాడు. దీని తరువాత ఈ నెల 15వ తేదీన మద్యం మత్తులో వున్న సాదిక్ అలీ అనే వ్యక్తి తన భార్య మున్నీ బేగంను బండరాయితో తలపై మోది దారుణంగా చంపేశాడు. కూలీ పనులు చేసుకుంటూ రాత్రి వేళల్లో ఫ్లై ఓవర్ కింద నివ సించే వీరి మధ్య చిన్నపాటి విషయంలో గొడవ జరగగా భర్త సాదిక్ మద్యం మత్తులో క్షణికావేశంలో దారుణానికి పాల్పడ్డాడు. కాగా ఈ నెల 16వ తేదీన ఎస్ఆర్ నగర్‌లో మద్యం మత్తులో వున్న జనార్ధన్ తన భార్యను తలపై ఇనుపరాడ్డుతో కొట్టి చంపేసి, ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీని తరు వాత ఈ నెల 16వ తేదీనే రంగారెడ్డి జిల్లా కొందుర్గులో యాదయ్య అనే వ్యక్తి తన భార్య కవితకు కరెంట్ షాక్ ఇచ్చి ప్రాణాలు తీశాడు. దీనిని ప్రమాదంగా చిత్రీకరిం చేందుకు అతను ప్రయత్నించగా పోలీసులు గట్టిగా విచారించేసరికి నిజం ఒప్పుకున్నాడు. ఇక తాజాగా శనివారం నాడు శంకర్‌పల్లి జన్వాడలో ఆర్ఎంపి డాక్టర్ నాగరా జు తన భార్య సుధను కొబ్బరి బోండాం నరికే కత్తితో గొంతుకోసి చంపేశాడు. అనంతరం తాను కూడా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్యను హ త్య చేశాక తన ఇద్దరు కుమారులైన పసిబాలలను కత్తితో నరికి చంపేందుకు యత్నించగా వారు పారిపోవడంతో ప్రాణాలు దక్కించుకున్నారు.

# 'పరేషాన్' థియెట్రికల్ ట్రైలర్ విడుదలచేసిన రానా



మసూద విజయంతో దూసుకుపోతున్న యంగ్ హీరో తిరువీర్ పల్లెటూరి సరదా డ్రామా పరేషాన్‌లో అలరించడానికి సిద్ధంగా ఉన్నాడు. వాల్తేర్ ప్రొడక్షన్స్ పై విశ్వతేజ్ రాచకొండ, సిద్ధార్థ్ రాళ్ళపల్లి నిర్మించారు. రూపక్ రోనాల్డ్ దర్శకుడు. ఈ సినిమాను దగ్గుపాటి రానా సమర్పిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా ఈ సినిమా విడుదల కానుంది. జూన్ 2న థియేటర్‌లలో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా హైరాబాద్‌లోని పివిఆర్ సినీ మ్యాక్స్‌లో థియేట్రికల్ ట్రైలర్‌ను రానా విడుదల చేశారు. ట్రైలర్ అనంతరం హీరో తిరువీర్ మాట్లాడుతూ మంచిర్యాలలో పుట్టి పెరిగి అక్కడ కథను రాసుకుని రూపక్ సార్ ఈ సినిమా తీశారు. ఈ సినిమాను రిపీట్‌గా చూస్తారని నమ్మకం వుంది. ఇంతకు ముందు కొంతమందికి స్ర్కీనింగ్ వేశాక, అరె .. ఏం సినిమారా.. నవ్వి నవ్వి దవడలు నొచ్చుకుంటున్నాయిరా.. అంటుండేవారు. దానికి భరోసాగా రానా దగ్గుబాటిగారి ప్రెజెంట్స్ వుంది కాబట్టి ధైర్యంగా సినిమాకు వచ్చేయొచ్చు అన్నారు.

హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ ఈ యంగ్ టీమ్ అంతా ప్రేమించి ప్యూర్ ఎనర్జీతో సినిమా తీశారు. అది సినిమాలో కనిపిస్తుంది. తిరువీర్ నాతో ఘాజి సినమాలో సబ్‌మెరైన్‌లో పనిచేశాడు. నిర్మాత విశ్వ నేను ఎక్కడున్నా పరేషాన్ చేస్తే సార్ ట్రైలర్ చూడండి అంటూ చూపించేవాడు. చూశాక నేను ఇందులో భాగమైనందుకు గౌరవంగా ఆవిస్తున్నాను. అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. నిర్మాతల్లో రైన విశ్వతేజ్ మాట్లాడుతూ నన్ను చాలా మంది ఆంధ్రా నుంచి వచ్చి తెలంగాణ సినిమా చేశావేమిటని అడుగుతున్నారు. మంచి సినిమా, కొత్త కామెడీ పరిచయం చేద్దామని మోటివేషన్ చేద్దామని పరేషాన్ చేశాం. ఈ సినిమా అందరిని ఎంటర్‌టైన్ చేస్తుందన్నారు. మరో నిర్మాత సద్దార్థ్ రాళ్ళపల్లి మాట్లాడుతూ, నేను విశ్వ స్నేహితులం. విశ్వ కథ విని నాకు చెప్పాడు. చాలా బాగుంది. చాలా సహజంగా వున్న తెలంగాణ మూలాల కథ అనిపించింది. మా ర్మాణ సంస్థ నుంచి వస్తున్న మొదటి సినిమా ఇది ఆ్నరు. హీరోయిన్ పావని కరణం మాట్లాడుతూ పరేషన్ నేను చేస్తున్న స్పెషల్ సినిమా. నాకు అవకాశం ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు థ్యాంక్స్ చెపుతున్నానన్నారు. తిరువీర్, పావని కరణం, బన్నీ అభిరన్, సాయిప్రసన్న తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు రూపక్ రోనాల్సన్, నిర్మాతలు సిద్ధార్ద్ రాళ్ళపల్లి, సమర్పకులు రానా దగ్గుబాటి, అసోసియేట్ ప్రొడ్యూసర్ విశ్వదేవ్ రాచకొండ.

# మంచి సినిమా తీశామని ఫీల్ అవుతున్నాం

## - దర్శకురాలు నందిని రెడ్డి



ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో, నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధాన పాత్రలలో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అన్ని మంచి శకునములే'. మిత్రవిందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మే 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చాలా మంది సినిమా సమీక్షలు చదివాక కూడా థియేటర్‌కు వెళ్లి చూసి ఎంజాయ్ చేయడం చూస్తుంటే మంచి సినిమా తీశామని గర్వంగా ఉందని చిత్ర యూనిట్ తెలియజేసేంది. ఈ సందర్భంగా దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు థియేటర్‌కు జనాలు వస్తారా లేదా అనే ఛాలెంజ్ మొదట్లో మా ముందుంది. ఎందుకంటే నేను తీసిన అలా మొదలైంది అలానే జరిగింది. కాని రానురాను మౌత్‌టాక్‌తో హిట్ అయింది. అలాగే అన్ని మంచి శకునములే చిత్ర కథలోని సన్నివేశాలు, పాత్రలు ఎమోషన్స్ మేమంతా ఇష్టపడి ప్రేమించి తీశాం. ఇందులో ట్విస్ట్‌లు లేవు. అందుకే మొదట్లో రిస్క్ చేస్తున్నామా అని కూడా ఆలోచించాం. కానీ ప్యూర్ మానవీయ సంబంధాలతో కూడిన అందమైన కథను చేయడమే రిస్క్‌గా భావించి స్వప్నదత్, ప్రియాంక దత్ చాలా ధైర్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. నేను సినిమా విడుదలకు ముందు క్లయిమాక్స్ గరించి ఏదైతే చెప్పానో దానికి అడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు. మంచి సినిమా చేశాననే గర్వంగా చెప్పగలను. సినిమా అంటే ఓన్లీ మాస్ కాదు, ఫ్యామిలీ అంతా చూడ గలిగే సినిమా ఇది అన్నారు. చిత్ర హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ చూసినవారంతా మన సినిమా అంటుంటే చాలా హ్యాపీగా వుంది. ఈ సినిమా చేశక మా అమ్మగారి మొహంలో ఆనందం కనిపించింది. దానికి కారణం స్వప్న, ప్రియాంక, నందిని రెడ్డిగార్లే. నుటుడిగా ఈ సినిమాకు పేరు వచ్చిందంటే దానికి కారణం దర్శక నిర్మాతలే అన్నారు.

హీరోయిన్ మాళవిక నాయర్ మాట్లాడుతూ నా పాత్ర ఆర్య గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ఇంకా సినిమా చూడనివారు చూడండి. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనేది నా జోనర్. ఈ మూవీలో ఆర్య పాత్ర కూడా చాలా కాంప్లెక్స్‌గా రాశారు. దానికి న్యాయం చేశానని చెప్పగలను. ఇందుకు ప్రియాంక, స్వప్నగారికి థాయంక్స్ అన్నారు.

ప్రియాంకదత్ మాట్లాడుతూ ఈ సినిమా చేసేటప్పుడు కొన్ని క్యాలుక్యులేషన్స్ ఉన్నాయి. మేము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అని చెప్పగలను. మిశ్రమ స్పందన వచ్చినా ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే సినిమా ఇది అనిపించింది. ఇంకా ఈ సినిమా చూడనివారు మీ కుటుంబంతో కలిసి థియేటర్‌లో చూడండి అంది. స్వప్నదత్ మాట్లాడుత ఈ సినిమా తీసినందుకు గర్వంగా వుంది. ఈ సినిమా చాలా మంది క్రిటిక్స్‌కు నచ్చలేదు. అయినా ప్రేక్షకులకు నచ్చింది. నందిని రెడ్డి సినిమాల్లో అన్ని పాజిటివ్ పాత్రలే ఎందుకుంటాయంటే తను చాలా పాజిటివ్‌గా వుంటుంది. అందుకే మేం ఈనాటి ట్రెండ్‌లోనూ సినిమా తీసినందుకు గర్వంగా ఫీలవుతున్నామన్నారు.



## 'వాట్ ది ఫిష్' ఫస్ట్‌లుక్ గ్లింప్స్ విడుదల

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కమ్‌బ్యాక్ మువీ 'వాట్ ది ఫిష్'. ఈ చాత్రానికి నూతన దర్శకుడు వరుణ్ కోరుకొండ దర్శకత్వంతోపాటు కథ, స్ర్కీన్‌ప్లే అందిస్తున్నారు. 'మనం మనం బరంపురం' అనేది ట్యాగ్‌లైన్. 'వాట్ ది ఫిష్' హై ప్రొడక్షన్ వాల్యూస్, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. పాన్ ఇండియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రాన్ని విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. ఇందులో మనోజ్‌ని విభిన్న గెప్‌లలో చూడవచ్చు. ' ఐ యామ్ ఏ బ్యాడ్ చైల్డ్.. ఐయామ్ కమింగ్ ఫర్ యూ.. ఫైండ్ ఏ ప్లేస్ టు హైడ.. ఐయామ్ ఎ బ్యాడ్ చైల్డ్.. ది వార్ హ్యాజ్ బిగెన్.. ఫైండ్ ఎ ప్లేస్ టు రన్' అని మనోజ్ చెప్పడంచాలా కూరియాసిటీని పెంచుతోంది. శక్తికాంత్ కార్తీక్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా ఫస్ట్ లుక్ గ్లింప్స్‌లో అందించిన కంటెంట్ లాగా చాలా క్రేజీగా ఉంది. ఈ సినిమా అడ్వెంచర్ షూటింగ్ టొరంటో, కెనడాలోని వివిధ ప్రదేశాలలో 75 రోజులపాటు జరగనుంది. ఈ చిత్రంలో పనిచేస్తున్న నటీనటులు, టెక్నికల్ టీం వివరాలను త్వరలో తెలియజేస్తారు మేకర్స్. వివిధ భాషల్లో తెరరెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# సెన్సేషనల్ అంశాలు 'మళ్లీ పెళ్లి'లో ఉన్నాయి

## - ఎం. ఎస్ రాజు



నవరస రాయ డా. నరేష్ వి.కె. గోల్డెన్ జుబ్లీ ప్రాజెక్ట్ 'మళ్లీ పెళ్లి' హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. ఈచిత్రంలో పవిత్ర లోకేష్ కథానాయిక. మెగా మేకర్ ఎం.ఎస్. రాజు రచన దర్శకత్వం వహిస్తున్నారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా దీనిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. అందులో భాగంగా చిత్ర దర్శకుడు ఎంఎస్ రాజు ఇంటర్వ్యూ విశేషాలు

**మళ్లీ పెళ్లి కథ ఎలా వుంటుంది**

నేను సొంత పనులకోసం బయటకు వెళ్లినప్పుడు ఇదే ప్రశ్న తలెత్తుతుంది. ఈ సినిమాను మల్టీస్టారర్ అనాలో, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనాలో నాకే అర్థం కాలేదు. పక్కవాడి జీవితంలో తొంగి చూడాలనే ఆతృత జనాల్లో వుంటుంది. ఒకరకంగా చెప్పాలంటే, మనం ఊరు వెళితే కాలక్షేపం కబుర్లు వస్తుంటాయి. అలా అని ఈ సినిమా అలాంటిది కాదు. నా కెరీర్‌లో చాలా కష్టపడి చేసిని సినిమా. విజయనిర్మల, కృష్ణగారు పెట్టిన బేనర్. నరేష్‌గారి 50 ఏళ్ల కెరీర్‌ను బేస్ చేసుకుని మంచి సినిమా చేయాలని నేనొక కథ చెప్పా. అది వారు విని ఫ్రీడం ఇచ్చారు. ఎంత డెప్త్‌లోకి వెళతారో వెళ్ళండి అన్నారు. నేను రాశాను కాబట్టి ఇది నా కథా, నరేష్ కథా అనేది మీరు చూసి తెలుసుకోవచ్చు.

**మీరు అనుకున్నట్లు కథను తీయగలిగారా?**

నేను ఇంతకు ముందు పెద్ద హీరోలతో చేశాను. డర్టీ హరి సినిమా కొత్తవారితో చేశాను. ఒటిటిలో సెన్సేషన్ అయింది. అందుకే తప్పటడుగు వేయకుండా ఈ సినిమా తెరకెక్కించాం. వారిద్దరూ గొప్ప నటులు. వయస్సు మీద వున్నారు. కనుక వారి జీవితంలో జరిగిన కథ అనుకోవచ్చు. కానీ ఈ సినిమా గురించి ఇంతకంటే ఎక్కువ చెప్పను. మొత్తంగా ఈ సినిమాపై చాలా నమ్మకంతో వున్నాను. లవ్, డ్రామాతో పాటు కొన్ని సెన్సేషనల్ అంశాలు ఇందులో వున్నాయి.

**మెచ్యూర్డ్ లవ్‌స్టోరీ అన్నారు. ఈ కథను నరేష్, పవిత్రను దృష్టిలో పెట్టుకు రాశారా?**

నేను ఒక్కడు సినిమా రాసేటప్పుడు మహేష్‌బాబు అనుకోలేదు. కథంగా వచ్చాక తనే బాగుంటాడని అనుకున్నాం. ఇక మళ్లీ పెళ్లికథ వచ్చేసరికి ఇది అందరికీ కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. ఇది మొత్తం కల్పితం అని చెప్పాలేను.

**ఇందులో రియల్ సంఘటనలు ఎంత మేరకు వుంటాయి?**

రియల్ సంఘటనలు వుంటాయని టీజర్, ట్రైలర్ చూస్తే అనిపిస్తుంటుంది. సినిమాచూశాక ఎంతమేరకువుంటుందో మీరే చూసి చెబుతారు.

**ఈ సినిమా ఎంతవరకు సెన్సేషన్ అవుతుంది?**

ఒకప్పుడు జనరేషన్ ఇరువైపులా అమ్మాయిని, అబ్బాయిని చూపించకుండా పెద్దలు చూసి చేసేవారు. ఆ తర్వాత ఫోటోలు చూపించే స్థాయికి మార్పు వచ్చింది. ఇప్పుడు అంతకుమించి అనే రీతిలో పెండ్లికి ముందుగనే వాట్సప్ ద్వారా మెసేజ్‌లు, కలుసుకోవడం జరిగిపోతుంది. కాలాన్ని బట్టి పరిస్థితులు, ఆలోచనలు మారిపోతుంటాయి. అదే నాసినిమాలో వుంటుంది. మనకు ఎలా బతికితే సంతోషమో అలాబతకమని చెప్పేదేసినిమా. అలాఅని విచ్చలవిడితనం లేదు.

**మీరు ట్రెండీగా సినిమాలు తీస్తున్నారు?**

ఒక్కడు, నువ్వొస్తానంటే.. అలా ట్రెండీగా తీసినవే. డర్టీ హరి కూడా అలాంటిదే. ఆ సినిమా చేయమని యూత్ దర్శకుడిని అడిగితే చాలా బోల్డ్ కంటెంట్ చేయనన్నాడు. అప్పుడు నేనే దర్శకత్వం వహించా. ఏదైనా కొత్తదనంతో తీయాలనే తపనతో నేను దర్శకుడిగా మారాను. లేందంటే ఇంట్లో కూర్చునేవాడిని.

**మళ్లీ పెళ్లి అనేది కృష్ణగారి పాత సినిమా టైటిల్ పెట్టారు?**

మొదట్లో నాకు కృష్ణగారి సినిమా టైటిల్ అని తెలియదు. నరేష్‌గారే ఆ తర్వాత చెప్పారు. ఇంకేం పర్వాలేదు అని టైటిల్ పెట్టాం

**ఈ కథలో ఎంత నిజాయితీ వుంటుంది?**

ఒంటరితనం అనేది ఎలా ఉంటుందో అనేది నిజాయితీగా చూపించాం. గతంలో కృష్ణగారు, విజయనిర్మలగారి సినిమాలు కొన్ని బోల్డ్‌గా వున్నాయి. వాటిని మించి విధంగా మాత్రం ఉండదు.

**మీ వల్లే నిమాకు హైప్ వచ్చింది అనిపిస్తుంది?**

నా వల్ల వచ్చింది కాదు. వారితో నా కలయికవల్ల వచ్చిందనుకుంటున్నా. ఒక్కడు తీసుకుంటే మహేష్‌బాబు, నేను, గుణశేఖర్ వుండబట్టే హైప్ వచ్చింది. ఇది అంతే అని ముగించారు.

# ఫీల్‌గుడ్ లవ్‌స్టోరి 'డియర్ ఉమ'



సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై పృథ్వీ అంబర్, సుమయా రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'డియర్ ఉమ'. సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వంలో సుమయా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆదివారం ఈ మూవీ ప్రారంభోత్సవ వేడుకలు అన్నపూర్ణ స్టూడియోలో ఘనంగా జరిగాయి. ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఎపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి క్లాప్ ఇచ్చారు. విజయ్ కనకమేడల గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు సాయిరాజేష్ మహదేవ్ మాట్లాడుతూ 'మా టీమ్‌ను ఎంకరేజ్ చేయడానికి వచ్చిన బైరెడ్డి సిద్ధార్ద్ రెడ్డిగారికి తోపుదుర్తి ప్రకాశ్ గారికి, కోన వెంకట్ గారికి థ్యాంక్స్. 'డియర్ ఉమ' అనేది ఓ బాధ్యతగల చిత్రం. మా హీరోయిన్, నిర్మాత అయిన సుమయారెడ్డి సబ్జక్ట్ రాసి వినిపించారు. వినగానే ఓ డైరెక్టర్‌గా బాధ్యతగా ఫీలయ్యాను. అదేవిధంగా మంచి టీం కుదిరింది. ఆమె మల్టీ టాస్క్ పర్సనాలిటీ. అందరూ సపోర్ట్ అందిస్తారని భావిస్తున్నాను. దీన్ని పాన్ ఇండియా సినిమాగా తీసున్నాం. కథపై నమ్మకంతోనే దీన్ని పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిస్తున్నాం. ప్రతి వ్యక్తి జీవితంలో ఓ ఎలిమెంట్ కథలో ఉంటుంది. సినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాం' అన్నారు. నిర్మాత, హీరోయిన్ సుమయా రెడ్డి మాట్లాడుతూ 'కథ నేను రాసినప్పటికీ నా టీమ్‌తో కలిసి డెవలప్ చేశాను. మేం కథపై నమ్మకంతో బాధ్యతగా తీసుకుని హీరోయిన్‌గా, నిర్మాతగా సినిమా చేస్తున్నాను. ప్రతి ఒక ఇంటో జరిగిన, జరుగుతున్న కథ. అందరూ కనెక్ట్ అవుతారు" అన్నారు. హీరో పృథ్వీరాజ్ మాట్లాడుతూ "నేను ముందుగా దియా అనే కన్నడ చిత్రంలో నటించాను. తెలుగులోనూ అనువాదమై మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు డియర్ ఉమ వంటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరిస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది. డియర్ ఉమ కథ చాలా బావుంది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరి. మంచి మెసేజ్ ఉంటుంది. అందరికీ థ్యాంక్స్" అన్నారు. ఈ చిత్రానికి నిర్మాత సుమయారెడ్డి, స్ర్కీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: సాయిరాజేష్ మహాదేవ్. కో ప్రొడ్యూసర్: నగేష్ యుజి.

# జూన్ 2న రానున్న 'ఐక్యూ'

ఇది ఒక బ్రెయిన్‌కు సంబంధించిన సినిమా. మేధావి అయిన అమ్మాయి మెదడును అమ్మడానికి వాళ్ల ప్రొఫెసర్ ఎలా ప్లాన్ చేశాడు, దాని ద్వారా జరిగిన పరిణామాలు ఏమిటి అనే కథాంశంతో తెరకెక్కిన సినిమా 'ఐక్యూ'.. కాయగూర రాజేశ్వరి సమర్పణలో కె.ఎల్.పి మూవీస్ పతాకంపై సాయిచరణ్, పల్లవి, ట్రాన్సీ నటీనటులుగా జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వంలో కాయగూరల లక్ష్మీపతి నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 2న విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ.. యూత్ బ్యాక్‌డ్రాప్‌లో ఇప్పటివరకు రానటువంటి డిఫరెంట్ యూనియ్ పాయింట్‌తో తెరకెక్కిన ఈ సినిమా చాలాబాగా వచ్చింది. సినిమాలో మా అబ్బాయి హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాలో సీనియర్ నటులు సుమన్, బెనర్జీ, సత్యప్రకాశ్, సూర్య, పల్లె రఘునాథ్‌రెడ్డి, జబర్దస్త్ శేషు, గీతా సింగ్ వంటి నటీనటులతో కలిసి హీరోగా నటిస్తున్న మా అబ్బాయికి ఈ సినిమా ద్వారా మంచి పేరు వస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.

చిత్ర దర్శకుడు శ్రీనివాస్ జిఎల్‌బి మాట్లాడుతూ.. ఐక్యూ అంటూ మేధస్సుకు సంబంధించిన చిత్రం. మంచి ఐక్యూ ఉన్న అమ్మాయిని హీరో ఎలా సేవ్ చేశాడు అనే కథ చాలా ఇంట్రెస్‌గా ఉంటుంది. ఈ చిత్రంలో హీరో, హీరోయిన్స్‌తోపాటు ఇందులోనటించిన వారంతా చాలాబాగానటించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాకు మీరందరి సపోర్టు కావాలని కోరుతున్నానని అన్నారు.

ఈ చిత్రానికి బ్యానర్: కెఎల్‌పి మూవీస్, సమర్పణ: కాయగూరల రాజేశ్వరి, స్ర్కీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీనివాస్ జిఎల్‌బి, నిర్మాత : కాయగూరల లక్ష్మీపతి, కెమెరా: టి.సురేందర్‌రెడ్డి, కథ,మాటలు, సంగీతం : పోలూరి ఘటికాచలం, పిఆర్‌ఒ: ఆర్.కె.చౌదరి.



# సంగీత దర్శకుడు 'రాజ్' కన్నుమూత



**హైదరాబాద్, మే 21 ప్రభాతవార్త :** సంగీత దర్శక ద్వయంలో రాజ్(68) ఇకలేరు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. రాజ్ అసలు పేరు తోటకూర సోమరాజు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాజ్ మరణంతో చిత్రపరిశ్రమలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. రాజ్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానంలో రాజ్ అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన తండ్రి ప్రముఖ సంగీత దర్శకులు టివి రాజు, తండ్రి సంగీత దర్శకుడు కావడంతో రాజ్‌కి కూడా చిన్నప్పటి నుండి సంగీతంపై మక్కువ ఏర్పడింది. మోహన్‌బాబు హీరోగా వచ్చిన ప్రళయ గర్జన మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు రాజ్. ఈ సినిమాకు కోటీ కూడా పనిచేశారు. అలా ప్రారంభమైన రాజ్-కోటీ ప్రయాణం ఇంతింతై వటుడింతై అన్నట్లుగా మారిపోయింది. సినీ సంగీత ప్రపంచంలో రాజ్-కోటి ద్వయానికి ఉన్న గుర్తింపు గురించి ప్రత్యేకించి పరిచయం అవసరం లేదు. వారు చేసిన అన్ని సినిమాలు, అన్ని పాటలు సూపర్‌హిట్టే. దశాబ్దాల పాటు వీరి సంగీతం సంగీతప్రియులను అలరించింది. రాజ్ కోటి సంగీత సారథ్యంలో సుమారు 180కు పైగా చిత్రాలకు సంగీతం అందించారు. 1982 ప్రళయ గర్జనతో ప్రారంభమైన ఈ కాంబినేషన్ 1999 వరకూ కొనసాగింది. ముఠామేస్త్రి, బావా బావమరిది, గోవిందా గోవిందా, హలో బ్రదర్, కొదమ సింహం, యముడికి మొగుడు, లంకేశ్వరుడు, కర్తవ్యం, బంగారు కుటుంబం, పోకిరి రాజా వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆతరువాత కొన్ని అనివార్య కారణాల వల్ల రాజ్ కోటీ విడిపోయారు. ఇద్దరి మధ్య ఏర్పడిన మనస్పర్థాలు కారణం అని చెప్పుకుంటారు కానీ..ఆ విషయంపై ఇద్దరు ఎక్కడ నోరువిప్పకపోవడం గమనార్హం. వీరిద్దరూ విడిపోయాక రాజ్ సొంతంగా కొన్ని చిత్రాలకు సంగీతం అందించారు. సిసింద్రీ, రాముడొచ్చాడు. ప్రేమంటే అదేరా, చిన్నిచిన్ని ఆశ తదితర సినిమాలకు ఆయన సంగీత దర్శకుడిగా పనిచేశారు. మహేశ్ నటించిన టక్కరి దొంగలో కామెడీ పాత్ర పోషించారు.



# నేడు 'సుమతి' లిరికల్ సాంగ్ రిలీజ్

జూన్ 9న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోన్న చిత్రం.. సముద్ర ఖని, మాస్టర్ ధ్రువన్ అనసూయ, రాజేంద్రన్, ధన్‌రాజ్ కీలక పాత్రధారులు. సినీరంగంలోకి వచ్చిన ఎందరో నటీనటులు తమదైన గుర్తింపు సంపాదించుకున్నారు. అందుకు కారణం.. వాళ్లు ఎంపిక చేసుకునే విలక్షణమైన పాత్రలే. అలాంటి వెర్సటాలిటీ లేకపోతే ఆడియెన్స్‌కు కనెక్ట్ కారు. అలాంటి డిఫరెంట్ రోల్స్‌తో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటి అనసూయ భరద్వాజ్. రంగస్థలంలో రంగమ్మత్తగా అయినా.. పుష్ప-2లో దాక్షాయిణిగా అయినా మెపి ్పంచటం ఆమెకే చెల్లించింది. ఇప్పుడలాంటి మరో విభిన్నమైన పాత్రలో కనిపించటానికి రెడీ అవుతోంది అనసూయ భరద్వాజ్. ఆ సినిమాయే 'విమానం'. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలన్నింటితో పోల్చితే 'విమానం' చిత్రంలో ఆమె చేసిన సుమతి పాత్ర చాలా వెరైటీగా ఉంటుందని రీసెంట్‌గా విడుదలైన సదరు పాత్ర ఫస్ట్ లుక్ చూస్తుంటేనే అర్థమవుతుంది. ఓవైపు బోల్డ్‌గా ఉంటూనే ఎమోషనల్ టచ్‌తో ఉండే పాత్ర ఆమెది. ఆమె పాత్రకు సంబంధించి 'సుమతీ.. ' అనే లిరికల్ విడియో సాంగ్‌ను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన మూవీ టీజర్, రేలా రేలా అనే లిరికల్ సాంగ్‌తో పాటు సుమతి పాత్ర ఫస్ట్ లుక్, విడియో గ్లింప్స్‌తో సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వీరయ్య అనే అంగవైకల్యం ఉన్న తండ్రి పాత్రలో సముద్రఖని, కొడుకు పాత్రలో మాస్టర్ ధ్రువన్ నటిస్తుండగా సుమతి పాత్రలో అనసూయ భరద్వాజ్, రాజేంద్రన్ పాత్రలో రాజేంద్రన్, డేనియల్ పాత్రలో ధన్‌రాజ్, కోటి పాత్రలో రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో మెప్పించబోతున్నారు. మనకు జీవితంలో కనిపించే వివిధ పాత్రలకు సంబంధించిన ఎమోషనల్ జర్నీ 'విమానం'. జూన్ 9న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది. శివప్రసాద్ యానాల దర్శకత్వంలో జి స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి (కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్) 'విమానం' చిత్రాన్ని నిర్మించారు.

శ్రీకాకుళం వార్త

## తెలుకుంచి అసిరమ్మ సంబరాలు ఆడియో సీడీ ఆవిష్కరణ



ఇచ్ఛాపురం, మే 21 ప్రభాతవార్త

తెలుకుంచి గ్రామ దేవత అసిరమ్మ తల్లి సంబరాల ఆడియో సీడీని గ్రామపెద్దలు ఆవిష్కరించారు. ఈ నెల 22 నుంచి 29 వరకు సంబరాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కోటిదండాలు అనే సీడీని ప్రదర్శించారు. చిన్నా గురుస్వామి ఆధ్వర్యంలో ఆరు పాటలను రచించారు. ఎర్రా ఎర్రాని గాజులు, అష్టోత్తరం, మంత్రం ఉన్నాయి. కార్యక్రమంలో జయలక్ష్మిపట్నాయక్, నీలాపు మనీషా, కొత్త లావణ్య, హేమంత్‌కుమార్ బాడిత్య, చిన్నమోహన్, నిత్యానంద బాడిత్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉపాధ్యాయ శిక్షణ

గార, మే 21 ప్రభాతవార్త

నేటి నుంచి 1998, 2008, 2018 బ్యాచ్‌ల ఉపాధ్యాయులకు వృత్యంతరశిక్షణ జరుగునని డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం.భారతమ్మ తెలిపారు. జిల్లాలోని డైట్ వమరవెల్లి, కాశీబుగ్గ జెడ్పీ హైస్కూల్, పాలకొండ తమ్మినాయుడు హైస్కూల్‌లో ఒక్కొక్కకేంద్రంలో వంద మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఈశిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్‌లు పాల్గొంటారని తెలిపారు.

## ధర్మాన కృషి శ్లాఘనీయం

గార, మే 21 ప్రభాతవార్త



రాష్ట్ర రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు 65వజన్మదిన వేడుకలు గారలో ఆదివారం ఘనంగా జరిగాయి. తొలుత ఎంపీపీ గొండు రఘురాం కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఆ తర్వాత కన్వీనర్ ఎంపీపీ పి.శ్రీహరి, గొండు రఘురాం మాట్లాడుతూ జిల్లాకే పేరు తెచ్చిన వ్యక్తి ధర్మాన అని అలాగే రిమ్స్, అంబేద్కర్ యూనివర్శిటీ వంశధార రిజర్వాయర్ వంటి పలు కార్యక్రమాలు చేపట్టిన ఘనత ధర్మానదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముంజేటి కృష్ణమూర్తి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి పీస గోపి, రామకృష్ణ, యాళ్ల నారాయణమూర్తి, మార్పు పృధ్వీరాజ్, పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్కిల్ హబ్ ప్రారంభోత్సవం

నరసన్నపేట, మే 21 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసన్నపేట ప్రభుత్వడిగ్రీ కళాశాల నందు స్కిల్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంను శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ చేతుల మీదుగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని రాష్ట్రం మొత్తం 175 నియోజకవర్గాల్లో స్కిల్ హబ్స్ ఏర్పాట్లలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీనియోజకవర్గాల్లో 192 స్కిల్ హబ్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో మన నరసన్నపేట నియోజకవర్గం నందు స్కిల్ హబ్‌ని ప్రారంభోత్సవం చేయడం శుభపరిణామం. నరసన్నపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న ఈ డొమెస్టిక్‌కోర్సుల నందు మూడు నెలల పాటు క్రమం తప్పకుండా శిక్షణ పొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు ఇచ్చే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని శిక్షణ పూర్తి చేసుకున్న యువత అందరూ కూడా వారి వారి జీవితాల్లో స్థిరపడాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పిబి సాయి శ్రీనివాస్,ఎంపిపి ఆరంగి మురళి, జెడ్పీటిసి చింతు అన్నపూర్ణమ్మ, ఎంపిటిసి వైశ్యరాజు కేశవరావు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.లత, నరసన్నపేట మండల ప్రజాప్రతినిధులు, ఎపిఎస్ఎస్డిసి సిబ్బంది, కళాశాలసిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దల మోటార్లు తీయించలేరు...పేదలకు కొళాయినీళ్లు అందించలేరు

### మున్సిపల్ అధికారుల నిర్వాకం

ఆమదాలవలస, మే 21 ప్రభాతవార్త



వేసవి కాలం పట్టణ ప్రాంతంలో త్రాగునీరుకు మహిళలు నానా తంటాలు పడుతున్నప్పటికీ, మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో గల 22వ వార్డు లక్ష్మోదుపేటలో మంచినీటి కొళాయిలకు కొంతమంది మోటార్లు బిగించినందున మిగతా వారికి తాగునీరు రాక కటకటలాడుతున్నారు. గతంలో పలుమార్లు విన్నవించినప్పటికీ, మోటార్లు తీయలేదు సరికదా కనీసం కొళాయిలు విడిచిపెట్టినప్పుడు కరెంటు అయినా నిలుపుదల చేయమని మొరపెట్టుకున్న అంశాలను తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఏఈ అప్పలనాయుడు, కమిషనర్ రవి సుధాకర్‌కు స్వయంగా స్పీకర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మోటార్లు అన్నింటిని తొలగించి అవసరమైతే కేసులు నమోదు చేయించమని ఆదేశించినప్పటికీ ఫలితం కనిపించలేదని ఖాళీ బిందెలతో మహిళలు కరెంటు పోదు..నీరు రాదు అని అసహనం వ్యక్తం చేశారు.

## మండల అధ్యక్షులకు సన్మానించిన పేడాడ

ఆమదాలవలస, మే 21 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఇటీవల నియమించిన మండల అధ్యక్షులు బూర్జ మండల అధ్యక్షులు కొత్తకోట నాగేంద్ర, పొందూరు మండల అధ్యక్షులు యలకల రమణ, సరుబుజ్జిలి మండలఅధ్యక్షులు పైడి మురళిమోహన్‌లు ఉత్తమ నాయకులుగా గుర్తించి పుష్పగుచ్ఛం ఇచ్చి గౌరవంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మండల అధ్యక్షులను ఉద్దేశించి పార్టీ మీకు అప్పజెప్పిన పూర్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ మండలంలో పార్టీ బాధ్యతను భుజస్కందాలపై వేసుకుంటూ ముందుకు వెళ్లాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గం నాయకులు పాత్రుని పాపారావు, బాల మురళి, ధనుంజయ్,రమణ, అనూష్‌కుమార్, అశోక్,రాంబాబు, అప్పలరాజు, సురేష్, బాలకృష్ణ,రాజు, రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రాయల క్రికెట్ టోర్నీ విజేతకు ట్రోఫీని అందజేసిన విద్యావేత్త సిరిపురం

కొత్తూరు, మే 21 ప్రభాతవార్త



కొత్తూరు మండలం రాయల గ్రామంలో ఇటీవల ప్రముఖ విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో రాయల గ్రామయువత క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో హోం టీం రాయల క్రికెట్ జట్టు టోర్నీ విజేతగా నిలిచినట్లు టోర్నీ నిర్వాహకులు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలిపారు. అలాగే రన్నరప్‌గా మహసింగి ఆర్‌అండ్ఆర్ కాలనీ జట్టు నిలిచింది. ఇదిలా ఉండగా టోర్నీ విజేత రాయల క్రికెట్ జట్టుకు పాతపట్నం నియోజకవర్గనేత సిరిపురం తేజేశ్వరరావు ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నర్‌గా నిలిచిన మహసింగి ఆర్‌అండ్ఆర్ కాలనీ జట్టుకు ట్రోఫీని అందించారు. ఇరుజట్లుకు ట్రోఫీతో పాటు నగదు బహుమతిని అందించడం విశేషం. ఈ సందర్భంగా సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని చాటి చెప్పాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. అలాగే కెరీర్‌పై ఖచ్చితమైన ప్రణాళిక యువతకు ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత కొద్దిరోజులుగా జరుగుతున్న రాయల టోర్నమెంట్‌లో మండలానికి చెందిన సుమారు 40 టీంలు పాల్గొన్నట్లు నిర్వాహకులు మరో ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయల సర్పంచ్ నాగవంశం జానకి సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు,దారపు గోవిందరావు, మామిడి చిన్నబాబు, పడాల తిరుపతిరావు, మాజీ సర్పంచ్ పడాల రాజారావు, సిరిపురం మిత్ర బృంద సభ్యులు, గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నస్వామిని దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని



ఆమదాలవలస, మే 21 ప్రభాతవార్త

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు గంగానదిలో రెండు వేల సార్లు మునిగిన లేదా కాశి క్షేత్రంలో లక్షలాది సంవత్సరాలు నివశిస్తే లభించే అంత పుణ్యం శ్రీశైల క్షేత్రాన్ని దర్శిస్తే లభిస్తుందని ధార్మికుల విశ్వాసం. అదే విధంగా ఆదిశక్తి కొలువుదీరిన 18 శక్తిపీఠాలలో భ్రమరాంబ వెలసిన ప్రాంతంగా శ్రీశైల క్షేత్రానికి ప్రత్యేక స్థానం ఉంది. అలాంటి పుణ్యక్షేత్రాన్ని ఆదివారం స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా బ్రమరాంబ మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ స్పీకర్ తమ్మినేని సీతారాం స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ప్రత్యేకపూజలు చేశారు. వేద పండితులు స్పీకర్ తమ్మినేని కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, భ్రమరాంబ మల్లికార్జునస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

## నేటి నుంచి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం

కోటబొమ్మాళి, మే 21 ప్రభాతవార్త

మండలం జర్జంగి పంచాయతీ గుంజులోవ గ్రామంలో శ్రీభూసమేత వైభవ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రధాన వార్షికోత్సవం నేడు సోమవారం నుంచి బుధవారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ శాశ్వత ధర్మకర్తలు పేడాడ చిరంజీవులు, పేడాడ భారతిలు ఒక ప్రకటనలో తెలిపారు. 22 సోమవారం విశ్వేశ్వరపూజ, భగవత్‌పుణ్యావహవచనం, తదితర కార్యక్రమాలు, సాయంత్రం 4 గంటలకు గుంజులోవ, జర్జంగి, అనంతరం ఆరు గంటలకు కొత్తపేట, కోటబొమ్మాళిలో స్వామి వారి రథోత్సవం మహిళలచే కోలాటం, తదితర కార్యక్రమాలు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో స్వామి వారి దీపాలంకరణ సేకరణ కార్యక్రమం జరుగును. 23 మంగళవారం ఉదయం స్వామివారి నిత్యసేవా కార్యక్రమం తిరుమంజనోత్సవం, ఉదయం 9 గంటలకు నవకలశ స్వపనం తదితర కార్యక్రమాలు. 24 బుధవారం ఉదయం స్వామివారి నిత్యసేవా కార్యక్రమం, తిరు వారధన, ఉదయం 9.30 గంటలకు స్వామి వారికళ్యాణ మహోత్సవం, అనంతరం పూర్ణాహుతి, చక్రస్నానం, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అన్నప్రసాద వితరణ తదితరకార్యక్రమాలు నిర్వహించబడునని భక్తులు యావన్మంది పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలని వారు కోరారు.

## ఊరటనిచ్చిన వర్షం

కంచిలి, మే 21 ప్రభాతవార్త

కంచిలిలో గత కొంత కాలంగా వాతావరణ మార్పులతో ఎండ వేడిమికి తాళలేక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఆదివారం సాయంత్రం కురిసిన ఓ మోస్తరు వర్షంకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలంతా హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. ఎప్పుడు లేనటువంటి ఎండలు వేడికి ప్రజలు బయటకు రాకుండా ఇంటిలోనే గడిపారు. వాతావరణం మార్పుతో ఊపిరి పీల్చుకున్నారు.

## సొంత ఖర్చులతో కాలువ అభివృద్ధి

పలాస, మే 21 ప్రభాతవార్త



సొంత ఖర్చులతో మురుగు కాలువ పనులు చేపట్టి పరిష్కారం చూపామని కౌన్సిలర్ ఎస్.గీతారవి అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డు పొందరవీధిలో మురుగు కాలువ మరమ్మతులకు గురై అధ్వాన్నంగా తయారైందని ఆ ప్రాంత మహిళలు, వార్డు కౌన్సిలర్ గీతారవి దృష్టికి తీసుకుని రావడంతో ఆమె స్పందించి సొంత ఖర్చులతో రెండు రోజులుగా పనులు చేపట్టి పరిష్కారం చూపారన్నారు. ఇప్పటికే పొందరవీధిలో సొంత ఖర్చులతో రెండు వైపులా కల్వర్టులు ఏర్పాటు చేశామని, త్రాగునీటి పైపులైన్‌లు వేశామని తెలిపారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, మున్సిపల్ సాధారణ నిధులతో పవర్ బోరు, పెంట పోలమ్మ ఆలయం పక్కన సీసీ కాలువ, విద్యుత్ పోల్స్, మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీధి మధ్యలో రహదారి అధ్వాన్నంగా తయారైందని పరిష్కరించాలని చైర్మన్ గిరిబాబు దృష్టికి తీసుకుని వెళ్లడంతో 15వ ఆర్థికసంఘం నిధులతో పనులు చేపట్టి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ చిత్తరెడ్డి శ్రీనివాస్, పాపారావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శివారులో పొంచి ఉన్న ప్రమాదం-పట్టించుకోని అధికారులు



కొత్తూరు, మే 21 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని మాతల చెక్‌పోస్టు నుంచి వీరనారాయణపురం, మాకవరం ప్రధాన రహదారి మార్గంలో చాలా రోజులుగా రోడ్డు మార్గంలోని ఓ చోట చాలా రోజులుగా రోడ్డు పాడైపోయి ప్రయాణీకులకు ప్రమాదాన్ని తలపిస్తోంది. ఏరియాలోని చాలా గ్రామాల ప్రజలు నిత్యం తమ నిత్యావసరాలకు కోసమై కొత్తూరు, నివగాం కూడళ్లకు అలాగే ఒడిశా ప్రాంతమైన హడ్డుబంగి రావల్సిన పరిస్థితులు తప్ప వేరేమార్గం లేదనే చెప్పవచ్చు. దీంతో పాటు ఒడిశాకు చెందిన పర్లాఖిమిడి, ఆంధ్రాకు చెందిన పాతపట్నం త్వరగా ట్రాఫిక్ సమస్య లేకుండా వెళ్లడానికి దగ్గర మార్గమనే చెప్పాలి. ఇలాంటి పరిస్థితులు ఉన్న రోడ్డు మార్గం పాడై ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారని ఆయా ప్రాంత రైతులు ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఆ ఒంపు వద్ద తీవ్ర ప్రమాదం నెలకొని ఉంది. కనీసం రోడ్డు మార్గం పాడైపోయిందన్న సూచికలు కూడా పెట్టకపోవడం శోచనీయమని ప్రజలు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో అటు ప్రభుత్వ అధికారులకు, ఇటు నేతలకు కూడా ప్రజల అవస్థలు, ప్రాణాలపట్ల ఎంత శ్రద్ధ ఉందో ఇట్టే అర్థమైపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గాని లేదా రోడ్డు సంబంధిత అధికారులు గాని తక్షణమే స్పందించి పాడైపోయిన ప్రదేశంలో మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు. లేని పక్షంలో ఈ ప్రాంత ప్రజలంతా రోడ్డు బైఠాయించి రాస్తారోకో చేయడానికి వెనుకాడేది లేదని ప్రభాతవార్త వద్ద పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శించిన మాజీ మంత్రి శివాజీ

పలాస, మే 21 ప్రభాతవార్త

పలాస నియోజకవర్గం మందస మండలంలో ఆదివారం మాజీ మంత్రి, పలాస మాజీ శాసనసభ్యులు గౌతు శ్యామసుందర శివాజీ బాలిగాం గ్రామంలో సీపాన విజయ్‌కుమార్, పిడిమందస గ్రామంలో అరసవల్లి సంతోష్, సిరిపురం గ్రామంలో కొల్లాన ఢిల్లీశ్వరరావులు చనిపోయిన విషయం తెలుసుకున్న శివాజీ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. ఆ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. వారితో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ధర్మాన ప్రసాదరావుకు శుభాకాంక్షలు తెలిపిన 'కాయల'



శ్రీకాకుళం, మే 21 ప్రభాతవార్త

మంత్రి ధర్మాన ప్రసాదరావు పుట్టినరోజు సందర్భంగా కాయల సురారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్‌రే రిసార్ట్స్‌లో రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు పుట్టినరోజు సందర్భంగా కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సురారెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కెవిఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నీలమణి దుర్గమ్మ ఉత్సవాలకు రూ.5లక్షల 116లు అందజేత



పాతపట్నం, మే 21 ప్రభాతవార్త

ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం నీలమణిదుర్గమ్మ ఉత్సవాలకు గాను పెద్ద పండుగలకు ఐదు లక్షల 116 రూపాయలు హెడ్ కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీశ్రీనీలమణి దుర్గమ్మ తల్లి చల్లగా చూడాలని మంచి ఆశీస్సులు ఇవ్వాలని హెడ్ కమిటీ సభ్యులు, పాతపట్నం ప్రజలు కోరుకుంటున్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆత్మీయ కలయిక

ఆమదాలవలస, మే 21 ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీకాకుళం ప్రాంగణంలో జరిగిన కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆత్మీయ కలయికలో భాగంగా ముఖ్యఅతిథిగా జలుమూరు రవిబాబు ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్స్ అందరూ ఏకమై రెగ్యులరైజేషన్ దిశగా ప్రయత్నాలు చేయాలని, అంతే గాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పలు కార్యక్రమాల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు పర్చాలని సూచించారు. 142, 143 జీఓల్లో అపాయింట్ అయిన కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ ఎటువంటి కండిషన్స్ లేకుండా సత్వరమే వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రెగ్యులర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రౌతు గోపి, అలుగోలు సురేష్, శ్యామల, రామకృష్ణ, ముద్దుబాబు, కనకారావు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గవరయ్యకు జనసైనికులు సహకారం



మెళియాపుట్టి, మే 21 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం పరశురాంపురం పంచాయతీ హీరాపురం గ్రామానికి చెందిన జనసైనికుడు మెళియాపుట్టి గవరయ్య అనే యువకుడుకి ప్రమాదం జరిగిందని తెలిసి మెళియాపుట్టి మండల నాయకులు మరియు జనసైనికులు సహకారంతో వాళ్లకి ఆ కుటుంబంకి మేమున్నాం అనే భరోసా కల్పించి వాళ్లకి మా నుంచి పరామర్శ చేసి ఆ యువకుడుకి ధైర్యం చెప్పి పండ్లు, బ్రెడ్, నగదు జనసేన పార్టీ నుంచి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుక్కబాలరాజు, సవర రామ్మూర్తి, లక్ష్మీపురం కిరణ్, తిరునగిరి, కూర్మాన పాపారావు, రాజు, జనసైనికులు పాల్గొన్నారు.

## అద్దాల మండప ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మే 21 ప్రభాతవార్త



పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో పార్లమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ స్వర్గీయ రెడ్డి నాగభూషణం జ్ఞాపకార్ధం ఆయన సతీమణి పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి సొంత డబ్బులు 8లక్షల రూపాయల వ్యయంతో మేస్త్రి నాగరాజు ద్వారా శ్రీనీలమణి దుర్గా ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు ప్రమాణ స్వీకారం రోజున అమ్మవారి ఆలయానికి నాగభూషణం గుర్తుగా అద్దాల మండపం నిర్మించమని అడిగిన వెంటనే దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ నూలు ఈశ్వరరావు ఆలయ కమిటీ కార్యనిర్వాహణాధికారి వాసుదేవరావు, పాలకమండలి సభ్యుల పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్మించిన అద్దాల మండపం కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నారాయణమూర్తి మాట్లాడుతూ అమ్మవారిఆలయ ప్రాంగణంలో నాగభూషణం జ్ఞాపకార్ధం అద్దాల మండపాన్ని నిర్మించడం, అమ్మవారి ఆజ్ఞతో జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేరెడ్డి శాంతి తల్లి పాలవలస ఇందిరమ్మ, తమ్ముడు శాసన మండలి సభ్యులుపాలవలస విక్రాంత్, సభ్యులు, ఎంపీపీ దొర సావిత్రమ్మ, వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, మేజర్‌పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.మమత, ఈఓపిఆర్‌డి నరసింహ ప్రసాద్‌పండా, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బి.నారాయణమూర్తి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకటరమణ, జిల్లా కాపు సంఘం యువజన అధ్యక్షుడు టంకాల సుధాకర్, జగనన్న సచివాలయాల కన్వీనర్, ఏనుగుతల సూర్యం, గురాడి అప్పన్న, కోదూరు సర్పంచ్ పనుకు మోహన్, మోడల్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ పి.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జడి అమ్మవారి చల్లదనంతో ప్రారంభమైన శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలు

పాతపట్నం, మే 21 ప్రభాతవార్త



ప్రతి ఏడో ఏటా జరగాల్సిన గ్రామదేవత ఉత్సవాలను అశేష భక్తజన సందోహం నడుమ ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా ఆనవాయితీగా పాతపట్నంలో గల 72 వీధుల నుంచి ప్రజలు కాపువీధిలో ఉన్న అమ్మవారి పూజా మందిరంకు చేరుకుని అక్కడ నుంచి గ్రామ పొలిమేరలో ఉన్న ఉజ్జడి అమ్మవారి చల్లని చూపుల కోసం గ్రామస్తులంతా కలిసి ఉజ్జిడి పోలమ్మకు చల్ది అన్నము, మిరపకాయ, ఉల్లిపాయతో కూడిన కలిశాన్ని ప్రతి ఇంటి నుంచి తీసుకు వచ్చి గ్రామ శివారులో ఉన్న ఉజ్జిడి పోలమ్మ నివాసమై ఉన్న మహానింబ వృక్షము వద్దకు చేరుకుని పూజలు చేసి వరహాన్ని బలిచ్చి భక్తులు వారి వెంట తెచ్చిన చల్లదనాన్ని ప్రసాదంగా విడిచి పెట్టారు. ఇలా ఎందుకు చేస్తారంటే గ్రామాల్లో నివశిస్తున్న ప్రజలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల దుష్ట శక్తులు గ్రామం లోపలికి ప్రవేశించకుండా కాపుడు చల్లని తల్లి ఉజ్జిడి అమ్మవారు అడ్డుకుంటుందని గ్రామస్తులకు రక్షిస్తుందని పెద్దల నమ్మకం.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు



కోటబొమ్మాళి, మే 21 ప్రభాతవార్త

మండలం జాతీయరహదారిపైన గరీబులగెడ్డ సమీపంలో జరిగినరోడ్డు ప్రమాదంలో కంటైనర్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే బాలాసూర్ నుంచి విశాఖపట్నం చేపలు, రొయ్యలు లోడుతో వెళ్తున్న కంటైనర్ సమీపంలో టైరు పేలిపోవడంతో నీటితొట్టెకు ఢీకొనడంతో ఒరిస్సా రాష్ట్రం ఖుర్దాకు చెందిన డ్రైవర్ రోహిత్‌కుమార్ ప్రధానో కాలుకు గాయాలయ్యాయి. ఆయన లోపల చిక్కుకోవడంతో ప్రయాణీకులు బయటకు తీసారు. తొలుత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి శ్రీనివాస్ తెలిపారు.

## గ్రంథాలయాల్లో ఉత్సాహంగా ఆటలు పోటీలు

సంతబొమ్మాళి, మే 21 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని నౌపడ, సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

సంతబొమ్మాళి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులు మట్టి బొమ్మలు, కాగితపు బొమ్మలు తయారు చేసి వారిలో సృజనాత్మకత ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నౌపడ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిని బి.రూపావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు లెమన్‌స్పూన్ గేమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.గంగాధర్, గ్రంథాలయ సహాయకుడు ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

22-05Pg10exHMNWJQEBPR:Layout 1 5/22/23 12:26 AM Page 1



# ఓటమితో ముగిసిన సన్‌రైజర్స్ జర్నీ




## ముంబయి ప్లే ఆఫ్స్ ఆశలు సేఫ్

### 8 వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ విక్టరీ

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓటమితో సన్‌రైజర్స్ ఇక సీజన్‌నుంచి నిష్క్రమిస్తోంది. ఛేదనలో ముంబయిజట్టు 201 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల పట్టికలో చివరిలోనే సన్‌రైజర్స్ నిలిచింది. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యాన్ని కామెరూన్‌గ్రేన్ 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. రెండు వికెట్లనష్టానికి 18 ఓవర్లలోనే ముంబయి ఇండియన్స్ లక్ష్యం ఛేదించింది. దాంతో సీజన్‌లో ఎనిమిదోసారి గెలిచి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోగలిగింది. లక్ష్యఛేదనలో ముంబయికి మంచి ఆరంభం లేదు. ఓపెనర్ ఇషాన్‌కిషన్ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. మూడో నంబర్‌లో వచ్చిన కామెరూన్‌గ్రీన్ సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. గ్రీన్ దూకుడుగా ఆడటంతో మరో ఎండ్‌లోని రోహిత్‌శర్మ 56 పరుగులుచేసి ధీమాగా హిట్టింగ్‌చేసాడు. ఇద్దరు రెండో వికెట్‌కి 128 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. క్రీజులో ఉన్నంతసేపూ ముంబయి టీమ్ ఓవర్‌కి కనీసం పదినుంచి 11 పరుగులు రాబట్టింది. టీమ్ స్కోరు 148 వద్ద రోహిత్ ఔట్ కాగా అనంతరం వచ్చిన సూర్యకుమార్‌యాదవ్ 25పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆ తర్వాత కామెరూన్‌గ్రీన్ సెంచరీతో గెలుపు లాంఛనాన్ని మరో 12 బంతులు మిగిలి ఉండగానే పూర్తిచేసాడు.అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఓపెనర్లు మయాంక్ అగర్వాల్ 83 పరుగులుచేసాడు. వివ్రాంత్‌శర్మ 69 పరుగులుచేసి అర్ధసెంచరీలతో అందుకున్నాడు. దాంతో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ ఐదు వికెట్లనష్టానికి 200 పరుగులుచేసింది. ముంబయి టీమ్ బౌలర్లలో ఆకాశ్ నాలుగువికెట్లు తీస్తే క్రిస్ జోర్డాన్‌కి ఒక వికెట్ దక్కింది.



# వైఫల్యాలనుంచే అనుభవాల పాఠాలు!

## వచ్చే సీజన్‌కు సన్‌రైజర్స్‌లో భారీ మార్పులు?

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ అత్యంత దారుణంగా దెబ్బతిన్నది. 14 మ్యాచ్‌ల్లో 4 విజయాలుమాత్రమే నమోదుచేసి పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో నిలిచింది. గత ఏడాది అయితే 14 మ్యాచ్‌ల్లో ఆరు గెలిచి ఎనిమిదోస్థానంలోనిలిచిన హైదరాబాద్ ఈసారి మరీ ఘోరంగా విఫలం అయింది. గతసీజన్‌లోనే జట్టు ఆటగాళ్లనుంచి కోచ్‌వరకూ అందరినీ మార్పులు చేసింది. కెప్టెన్ కేన్ విలియమ్సన్‌పైనే వేటువేసింది. ఇపుడు భారీ ధరకు అంటే 13.25 కోట్ల ధరకు కొన్న హ్యారీబ్రూక్, వంటి వారిని కొనుగోలుచేసి చేతులు కాల్చుకుంది. కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌పిలిప్స్, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్‌లు దారుణంగా విఫలం అయ్యారు. విదేశీ ప్లేయర్లతోపాటు భారత స్టార్ ఆటగాళ్లుకూడా సన్‌రైజర్స్‌కొంపముంచారు. మూడు ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన హ్యారీబ్రూక్ ఆరు ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. ఈ క్రమంలోనే హ్యారిబ్రూక్‌ను వచ్చే సీజన్‌కు వదిలేయక తప్పదు. ఆతడితోపాటే ఫజలక్ ఫరూకీ, గ్లెన్‌ఫిలిప్స్, అకీల హోస్సేన్, మార్కోజాన్సెన్, సన్వీర్‌సింగ్, సమర్థ్‌వ్యాస్, ఉపేంద్రసింగ్ యాదవ్‌లను కూడా రిలీజ్‌చేస్తుందని అంచనా. మయాంక్ అగర్వాల్‌కు సైతం వచ్చే సీజన్‌కు వదులుకోవచ్చని ఫ్యాన్స్ చెపుతున్నారు. ప్లేయర్లతోపాటు సపోర్టింగ్ స్టాఫ్‌ను కూడా మారుస్తారు. కోచింగ్ అనాలోచిత నిర్ణయాలే ఈ సారి మ్యాచ్‌వైఫల్యానికి కారణం అయిందని అంచనావేసారు. ప్రతి మ్యాచ్‌కు జట్టును మారుస్తూ ఆటగాళ్లలో ఆందోళన పెంచారన్న అపవాదు ఉంది. దీనితో వచ్చే సీజన్‌కు భారీ మార్పులతోనే ఆరెంజ్ ఆర్మీ సిద్ధం అవుతుందని అంచనా.

# తెలుగు సినిమాల్లో విలన్‌గా నటిస్తా!

## ఢిల్లీ కెప్టెన్ డేవిడ్ వార్నర్



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా క్రికెటర్ ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు సినిమాలంటే ఎంతో ఇష్టం. వార్నర్ చేసిన స్వాప్ విడియోలు అభిమానులను ఎంతో ఆకట్టుకున్నాయి. తగ్గేదేలే అంటూ వార్నర్‌చూపించిన పుష్పమేనరిజం అందరినీ కట్టిపడేసింది. బుట్టబొమ్మపాటకు తన భార్యతో కలిసి వార్నర్ వేసిన స్టెప్పులను ఫ్యాన్స్ ఇప్పటికీ మరిచిపోరు. సన్‌రైజర్స్‌కు దూరం అయినా వార్నర్‌మాత్రం ఇప్పటికీ తెలుగుసినిమాలకు తెలుగు ప్రజలకు దూరంకాలేదు. తనకు తెలుగు సినిమాల్లో నటించాలని ఉందని వార్నర్ చెప్పాడు. తనకు విలన్‌గా నటించాలని ఉందన్నాడు. మహేశ్‌బాబు, అల్లుఅర్జున్, రష్మిక మందన్నాతో కలిసి పనిచేయాలనేది నాకల. ఆమె అల్లుఅర్జున్‌తోకలిసి పుష్పలో నటించింది అని గౌరవ్‌కపూర్‌నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్ విత్ చాంపియన్స్ కార్యక్రమంలో వార్నర్ తన మనసులోని మాటచెప్పాడు. విలన్‌పాత్రలోనే చేయాలిన ఉందని, ఎందుకంటే అది నానేచర్ అని వర్నార్ అన్నాడు. కొవిడ్ లాక్‌డౌన్‌సమయంలో టిక్‌టాక్ విడియోలుచేసానన్నాడు. బాలివుడ్‌లోమూడు పాటలకే చేసాను. బాలివుడ్‌లో షీలాకీ జవాని, టాలివుడ్‌లో బుట్టబొమ్మ పాటకు చేసిన విడియోలకు మెగా రెస్పాన్స్ వచ్చిందన్నాడు. 2014లో సన్‌రైజర్స్ జట్టులో చేరిన డేవిడ్ వార్నర్ 2021 వరకూ ఫ్రాంఛైజీతోపాటే నడిచాడు. 2016లో సన్‌రైజర్స్‌కు తొలి ఐపిఎల్ టైటిల్ అందించాడు. కానీ 2021 సీజన్ల ఫామ్‌లేకపోవడంతో ఇబ్బంది పడ్డాడు. ఆ సీజన్‌లోసన్‌రైజర్స్ యాజమాన్యం ఆతడిని కెప్టెన్సీనుంచి తప్పించడంతోపాటు తుదిజట్టునుంచి కూడా తప్పించింది. ఆ తర్వాత వేలానికి రిలీజ్‌చేస్తే 2022 సీజన్‌కుముందునిర్వహించిన వేలంలో ఢిల్లీకేపిటల్స్ వార్నర్‌ను కొనుగోలుచేసింది.

# ఐపిఎల్‌సీజన్‌లో ముగిసిన రాజస్థాన్ ప్రయాణం!



**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌నుంచి రాజస్థాన్ రాయల్స్ ఎలిమినేట్ అయ్యింది. సన్‌రైజర్స్‌పై ముంబయి ఇండియన్స్ విక్టరీతో రాజస్థాన్ అధికారికంగా లీగ్‌నుంచి నిష్క్రమించింది. జట్టునుండా స్టార్‌ప్లేయర్లు, కెరీర్‌టాప్‌ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు ఉన్నా ఏం ప్రయోజనం లేకుండాపోయింది. ఫేవరేట్ జట్లలో ఒకటిగా ఉన్నా లీగ్‌మధ్యలో ఓటమి ఎదుర్కొని తగిన మూల్యం చెల్లించింది. యశస్విజైస్వాల్, జోస్ బట్లర్, హెట్మెయిర్, కెప్టెన్ సంజూశాంసన్, ట్రెంట్ బౌల్ట్, ఆశ్విన్ చాహల్, సందీప్‌శర్మ ఇలా జట్టులో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. అయినా కొన్ని వ్యూహాత్మక తప్పిదాలతో హిట్‌కావాల్సిన జట్టు బోల్తాపడింది. రాజస్థాన్ విచారకరపరిస్థితుల్లో లీగ్‌నుంచి నిష్క్రమించడంతో ఆజట్టు ఫ్యాన్స్ తట్టుకోలేకపోతున్నారు. జైస్వాల్ 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. చాహల్ 14 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసిన రికార్డులు ఉన్నాయి. సన్‌రైజర్స్ చేతిలో ముంబయి ఓడినా, గుజరాత్‌చేతిలో ఆర్సీబీ ఓడినా రాజస్థాన్‌కు ప్లే ఆఫ్స్ ఛాన్స్ ఉండేది. ఎస్ఆర్‌హెచ్‌పై ముంబయి గెలుపుతో ఆర్సీబీ మ్యాచ్‌వరకూ ఉత్కంఠగా ఎదురుచూడకుండా రాజస్థాన్ భవిష్యత్తు తేలిపోయింది. ఆ జట్టుప్రస్తుత సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడి ఆరోస్థానంతోముగిచింది.

# చిన్నారి సెంటిమెంట్‌కు స్విగ్గీ ఫిదా

**చెన్నై:** ఐపిఎల్ జట్లు అన్నింటిలో చెన్నై సూపర్‌కింగ్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్‌ఫోలోయింగ్ ఉంటుంది. భారత్‌కు రెండుప్రపంచకప్‌లు తెచ్చిన ధోనీ సారథిగా ఉన్న కారణం ఒకటైతే ఐపిఎల్‌లో నాలుగు టైటిళ్లు గెలిచిన జట్టుకు కెప్టెన్‌గా కొనసాగడం మరోటి. ఐపిఎల్ 2023లో ధోనీ చివరిసీజన్ అని ప్రచారంజరిగినా మరోసారి టైటిల్‌పై జట్టుకన్నేసిన సిఎస్‌కె ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు చేరింది. ఈక్రమంలోనే జట్టును అభిమానించే ఓ చిన్నారి గురించి నెట్టింట వైరల్ అయింది. భావనఅనే ఓ నెటిజన్ తన చిన్నారి మేనకోడలు గురించి ట్వీట్‌చేసారు. నా మేనకోడలు సిఎస్కేకు పెద్ద ఫ్యాన్.చెన్నై టీమ్‌కు మద్దతుగాప్రతిసారి మ్యాచ్‌సమయంలో తన ఆటబొమ్మల్లో పసుపురంగులో ఉన్నవాటిని పక్కనపెట్టి టివిలో మ్యాచ్‌చూస్తుంది.

తను అలాచేయడంవల్ల సిఎస్కే గెలుస్తుందని సెంటిమెంట్‌గా పీలవుతుందని ట్వీట్‌చేసారు. చిన్నారిగురించి ఆమెచేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అయింది. అదిచైసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీకి చెందిన ఇన్‌స్టామార్ట్ సేవలసంస్థ చిన్నారికి గిఫ్ట్ పంపించింది. పసుపురంగులో ఉన్న ఆహారపదార్థాలను ఆచిన్నారికి బహుమతిగా పంపించినట్లు ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌చూసిన నెటిజన్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ మిగిలిన జట్ల జెర్సీ రంగుల్లో ఉన్న ఉత్పత్తులుకూడా తమకు గిఫ్ట్‌లుగా పంపించాలని జోకులు పేల్చారు.



# ఈరోజు గుజరాతీఫుడ్.. తెలుగు అధికారభాష!

## ఆసక్తిరేకెత్తించిన అశ్విన్ ట్వీట్

**అహ్మదాబాద్:** టీమిండియా సీనియర్‌క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్. సందర్భానుసారం ట్వీట్లతో ఫ్యాన్స్‌కు జోష్ ఇస్తాడు. తాజాగా ఆతడు చేసిన ట్వీట్ వైరల్ అయింది. నిజానికి ఈసీజన్‌లో ఒక్క ప్లేఆఫ్స్ బెర్త్‌కోసం మూడు జట్లు పోటీలో ఉన్నాయి. తొలిమూడుస్థానాల్లో గుజరాత్, చెన్నై, లక్నోలు ఉంటే నాలుగోస్థానం ఎవరిదనేది తేలాల్సి ఉంది. ఆర్సీబీ14, ముంబయి 14 పాయింట్లు, రాజస్థాన్ 14 పాయింట్లతోపోటీపడినా రాజస్థాన్ నిష్క్రమించింది. రాజస్థాన్‌తన మ్యాచ్‌ల కోటా కూడా పోర్తిచేసుకుంది. ఆర్సీబీ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారుతుండటంతో రాజస్థాన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన సహచరులకోసం చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అయింది. ఇవాళ గుజరాత్ ఆహారం మనకందరికీ ఇష్టమైన ఫుడ్. తెలుగు మన జట్టు అధికారిక భాష కావాలని జట్టు సహచరులకు చెపుతునాన అంటూ టీమ్ సభ్యులతో దిగిన ఫోటోను అశ్విన్‌షేర్‌చేసాడు. దీనితో నెటిజన్లు కామెంట్లు వెల్లువలా పోస్టు చేసారు. జోరూట్‌ఫోటోను పెడుతూ ఆతడు కన్విన్స్‌అయిపోయాడన్నారు. మా సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి తెలిసినట్లు లేదు. కలలు కంటున్నారు. ఏదిఏమైనా సన్‌రైజర్స్‌కే మా సపోర్టు. అశ్విన్ టైమింగ్ అంటే నాకు చాలా ఇష్టం. బౌలింగ్, మన్కడింగ్, ట్వీటింగ్ ఇలా ఏదైనా సరే భావోద్వేగంతో చేస్తాడు. జైరాయల్స్. రాజస్థాన్ రాయల్స్ పూర్తిగాఎస్సార్‌హెచ్,జీటీలపై ఆశలు పెట్టుకున్నట్లుంది అంటూ పోస్టులు వైరల్‌చేసారు.





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes Consumer offer, Retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on Celerio (Petrol- all variants except AGS). *Terms and conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Creative visualization. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. Black Glass Shade on the vehicle is due to the lighting effect. ##As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^Claim supported by independent research agency-JATO Dynamics Limited and is applicable in the petrol category. For more details, please contact your nearest ARENA dealership. Offer may vary from variant to variant. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.